వరుసగా నాలుగో ఏడాది..
వైఎస్సార్ చేయూత
మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత...
రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 5,060.49 కోట్ల ఆర్థిక సాయాన్ని అనకాపల్లి జిల్లా పిసినికాడలో నేడు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..

శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



వరుసగా నాలుగో ఏడాది..
వైఎస్సార్ చేయూత
మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత...

"వైఎస్సార్ చేయూత" క్రింద నేడు అందిస్తున్న రూ. 5,060.49 కోట్లతో కలిపి ఇప్పటివరకు మన ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే అందించిన మొత్తం సాయం రూ.19,189.60 కోట్లు..
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి



epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 36 పేజీలు: 16 వెల: 6.50


ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తూ, ఈ 58 నెలల్లో మన ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న అక్కచెల్లెమ్మలకు..

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 7 నుండి 14 రోజుల పాటు పండుగ వాతావరణంలో "వైఎస్సార్ చేయూత" కార్యక్రమం..

వరుసగా నాలుగో ఏడాది..

# వైఎస్సార్ చేయూత

మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత...



రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 5,060.49 కోట్ల ఆర్థిక సాయాన్ని అనకాపల్లి జిల్లా కశింకోట మండలం, పిసినికాడ లో నేడు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఒక తోడబుట్టిన అన్నలా, తమ్ముడిలా తోడుగా ఉంటూ, వారిని చేయి పట్టుకొని నడిపిస్తూ.. ఆదాయ మార్గాలను సైతం చూపిస్తూ "వైఎస్సార్ చేయూత" ద్వారా ఏటా రూ. 18,750 చొప్పున క్రమం తప్పకుండా సాయం ..

.. వరుసగా నాలుగేళ్లలో అదే అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి మొత్తం రూ. 75,000 ఆర్థిక సాయం అందించడంతో పాటు వారికి జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ అండగా నిలబడుతున్న మన ప్రభుత్వం..

రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు "వైఎస్సార్ చేయూత" క్రింద నేడు అందిస్తున్న రూ. 5,060.49 కోట్లతో కలిపి, ఇప్పటి వరకు 33,14,916 మంది పేద అక్కచెల్లెమ్మలకు తద్వారా దాదాపు కోటి మంది జనాభాకు మేలు కలిగిస్తూ.. మన ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే అందించిన మొత్తం సాయం రూ.19,189.60 కోట్లు..

1

"వైఎస్సార్ చేయూత" ద్వారా పొందే డబ్బును ఉపయోగించుకోవడంలో అక్కచెల్లెమ్మలకు పూర్తి స్వేచ్ఛ ఒకవైపు ఇస్తూ దీన్ని చిన్న, మధ్య తరహా వ్యాపారాలను నడుపుకోవడానికి, మరే ఇతర అవసరాలకు లేదా జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు వారికి వెసులుబాటు కల్పిస్తూ మరోవైపు జీవనోపాధికి సంబంధించిన మార్గాలను సైతం చూపిస్తూ తోడ్పాటును కూడా అందిస్తున్న మన ప్రభుత్వం..



2

...ఇది కాక ఆసక్తి కనబరిచిన అక్కచెల్లెమ్మలకు సాంకేతిక, బ్యాంకింగ్, మార్కెటింగ్ కంపెనీలతో టైఅప్ ద్వారా సహకారం అందించి, కిరాణా షాపులు, గేదెలు, ఆవులు, మేకలు వంటి అనేక జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ, వ్యాపార అవకాశాలు పెంచేందుకు దిగ్గజ సంస్థలు, బ్యాంకులతో టైఅప్ చేయించి చేయూతనిస్తూ వారిని నడిపిస్తున్న మన ప్రభుత్వం..

3




కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న అక్కచెల్లెమ్మలకు ITC, HUL, P&G, RELIANCE లాంటి దిగ్గజ కంపెనీలతో టైఅప్ చేయించి మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు, మార్కెటింగ్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంకుల నుండి రుణాలు పొందేలా అనుసంధానం చేసి, వారు రిస్క్ లేకుండా వ్యాపారం చేసుకునేలా ప్రోత్సహిస్తున్న మన ప్రభుత్వం.. తద్వారా అక్కచెల్లెమ్మలు నెలకు రూ.10,000లకు పైగా అదనపు ఆదాయం అందుకుంటున్నారు.. ఇప్పటి వరకు 1,69,018 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, 85,630 మంది వస్త్ర వ్యాపారం చేసుకోవడం ద్వారా లబ్ధి పొందుతున్నారు..

4



వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా అక్కచెల్లెమ్మలకు తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు అందించడంతో పాటు మార్కెటింగ్ లో శిక్షణ ఇచ్చి వారిని వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతున్న మన ప్రభుత్వం..




6

అక్కచెల్లెమ్మలకు జీవనోపాధి కల్పించడం కోసం చేయూత లబ్ధికి అదనంగా ఇప్పటికే స్త్రీనిధి, బ్యాంకుల నుండి రుణాలు పొందేలా అనుసంధానం చేసి రూ. 6,266.82 కోట్లకు పైగా రుణాలు అందించిన మన ప్రభుత్వం..

5



3,80,466 మంది అక్కచెల్లెమ్మలు ఆవులు, పాడి గేదెలు కొనుగోలు చేసుకొని లబ్ధి పొందుతున్నారు.. AMUL తో భాగస్వామ్యం ద్వారా మార్కెట్ లో పోటీ పెరిగి పాడి రైతులకు గతంలో ఇస్తున్న రేటు కన్నా లీటర్ పాలపై రూ. 10 నుండి రూ. 22 వరకు అదనపు ఆదాయం..

ఈ 58 నెలల్లో వివిధ పథకాల (DBT, Non-DBT) ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు అందించిన లబ్ధి అక్షరాల రూ. 2,77,870 కోట్లు..

"వైఎస్సార్ చేయూత" కు సంబంధించి సహాయం, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

7



ఇప్పటి వరకు 1,69,018 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, 85,630 మంది వస్త్ర వ్యాపారం, 3,80,466 మంది ఆవులు, గేదెలు, 1,34,514 మంది గొర్రెలు, మేకల పెంపకం, 1,38,621 మంది కోళ్ల పెంపకం, 88,923 మంది ఆహార ఉత్పత్తులు, 3,98,422 మంది వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, 2,59,997 మంది అక్కచెల్లెమ్మలు ఇతర జీవనోపాధులు చేపట్టి మొత్తం 16,55,591 మంది అక్కచెల్లెమ్మలు వారి కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకున్నారు..



డా॥ ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వైఎస్సార్ చేయూత" ఆర్థిక సాయాన్ని 7 మార్చి, 2024 ఉదయం 11 గంటలకు అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, పిసినికాడ లో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానల్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వెలిగొండ ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న సిఎం జగన్

## 3 జిల్లాలకు 'వెలిగొండ' జల వరం

>> ప్రభుత్వంలో దాదాపు 11 కిలోమీటర్లు టన్నెల్ పూర్తి చేసి యుద్ధప్రాతిపదికన అందించామని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమం చేపట్టినందుకు సంతోషంగా ఉందని సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఎన్నికలు ముగిశాక మళ్లీ మనమే అధికారంలోకి వచ్చి రెండు మూడు నెలల్లోనే భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పార్లమెంటు వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం ఇన్‌ఛార్జ్ అన్నా వెంకట రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైకాపా ఇన్‌ఛార్జ్ కందుల నాగార్జునరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పలువురు వైకాపా నాయకులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



బుధవారం బీహార్‌లోని బెత్తియాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోదీని సన్మానిస్తున్న దృశ్యం

# 12న వైఎస్సార్సీపీలో చేరనున్న ముద్రగడ

**కిర్లంపూడి / గండేపల్లి, మార్చి 6, ప్రభాతవార్త:** కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఈనెల 12వ తేదీన ముహూర్తం ఖరారు చేసినట్టు ఆయన అనుచర వర్గాలు తెలిపారు. ఈవిషయమై పలువురు వైఎస్సార్ పార్టీ ప్రముఖులు ఆయనతో ఫోన్లో చర్చించినట్లు సమాచారం. ప్రధానంగా రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సోదరుడు జక్కంపూడి గణేష్ ముద్రగడ పద్మనాభంను స్వయంగా కలిసి పార్టీ వ్యవహారాల ఇంచార్జి మిథున్ రెడ్డితో ఫోన్లో మాట్లాడించినట్లు తెలిసింది. దీనిపై ముద్రగడ మిథున్ రెడ్డితో సిఎం జగన్మోహనరెడ్డి సంప్రదింపుల జరుపమన్నారా లేదా మీరే మాట్లాడుతున్నారా అని మిథున్‌రెడ్డిని ప్రశ్నించినట్టు సమాచారం. జగన్ రెడ్డి ఆదేశాల మేరకే వైఎస్ఆర్ పార్టీలోనికి ఆహ్వానిస్తున్నట్టు మిథున్‌రెడ్డి చెప్పారని దీనిపై ముద్రగడ సుముఖత వ్యక్తం చేసి ఈనెల 12వ తేదీన వైఎస్ఆర్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్టు ఇందుకు ఆయన అనుచర వర్గాన్ని భారీ ఎత్తున పార్టీలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. దీంతో కాపు ఉద్యమ నేత కాపు సామాజికవర్గంలో పేరొందిన ముద్రగడకు కాపు నేతలు సహకరించాలా లేక జనసేన పార్టీ వైపు నిలవాలా అని పలువురు కాపులు సందేహంతో పాటు సందిగ్ధంలో ఆలోచనలో పడ్డారు. దీంతో పలువురు కాపు నేతల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలాగే ఉంది.

కాపు నేతలు ముద్రగడకు సహకరిస్తారా లేక జనసేన పార్టీ వైపు నిలుస్తారా వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా కాపు సామాజిక వర్గానికి ముద్రగడ వైఎస్ఆర్ పార్టీ నుండి వారి చిరకాల కోరిక రిజర్వేషన్ నెరవేర్చేందుకు మాట ఇచ్చి నెరవేరుస్తారో లేక జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉమ్మడి టిడిపి, జనసేన పార్టీల మ్యానిఫెస్టోలో కాపు సామాజిక వర్గానికి రిజర్వేషన్‌పై ప్రకటన చేసి కాపులను అండగా నిలుస్తారో లేక తమ సామాజిక వర్గానికి ఎప్పుడూ వల్లకే మోతేనని వేచి చూస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్ కాలం తగ్గింపు

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్ కాలాన్ని తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు ఆయా కారణాల వలన సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులకు గరిష్ట కాల పరిమితి రెండు సంవత్సరాలుగా ఉంది.ఈ గరిష్ట కాలపరిమితిని తగ్గించాలని,ఈ అంశాల్లో విచారణను తక్షణం పూర్తి చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ తాజా ఉద్యోగులు సస్పెన్షన్ కాలపరిమి తిని ఏడాదికి తగ్గించింది. ఏసీబీ,ఇతర విభాగాల విచారణ సస్పెన్షన్ కేసులపై నాలుగు నెలలకు ఒక్కసారి సమీక్ష చేయాలని పేర్కొంది,ప్రస్తుతం ఈ సమీక్ష ఆరునెలలకు ఒక సారి సమీక్ష చేస్తోంది.ఈ ఉత్తర్వులను ప్రభుత్వంఅన్నివిభాగాల అధికారయంత్రాంగాలకు, జిల్లాకలెక్టర్లు అమలుకుచర్యలుతీసుకోవాలని ఆదేశించింది.

# అసమ్మతి సెగలు

>> చేయలేదని తెగేసి చెప్పారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతోంది. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం వైఎస్సార్సీపీ వీడి టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో మంగళవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గుమ్మనూరు జయరామ్‌కు గుంతకల్ టిడిపి టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. జయరాం పార్టీలో చేరిన రోజే గుంతకల్లు టిడిపి కార్యాలయం వద్ద టిడిపి కార్యకర్తలు నిరసనకు దిగారు. తాజా పరిణామాల పట్ల గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, యాదవ్, జీవానందరెడ్డి తదితరులు అసంతృప్తితో ఉన్నారు. కళ్యాణదుర్గం స్థానంలో టిడిపి ఎమ్మెల్యే టికెట్‌ను అమిలినేని సురేంద్ర బాబుకు పార్టీ అధిష్టాన వర్గం కేటా యించింది. దీంతో ఆ స్థానం టికెట్ కోసం ఆశించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి అసంతృప్తికి గురయ్యారు. ఈ పరిస్థితుల్లో ఆ ఇద్దరు నాయకులు కలిసి తన విజయం కోసం పని చేయాలని సురేంద్రబాబు కోరాలని భావించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే హనుమంత రాయ చౌదరిని కలిసి మద్దతు కోరారు. ఉమామహేశ్వర నాయుడిని కలిసి వచ్చిన తర్వాత తన నిర్ణయం చెబుతానని చెప్పినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో సురేంద్రబాబు జనంలోకి వెళ్లి తన పని తాను చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. రాయదుర్గం, రాప్తాడు, తాడిపత్రి, హిందూపురం, ఉరవకొండ స్థానాల్లో మినహా మిగతా శాసనసభ స్థానాల్లో తెలుగు తమ్ముళ్లు అసంతృప్తితో ఉండటం గమనించ దగిన విషయం.

**అభ్యర్థులు ప్రకటించిన స్థానాల్లో కూడా లొల్లి..:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో తొమ్మిది శాసనసభ స్థానాలకు మొదటి జాబితాలో తెలుగు దేశం అభ్యర్థులు ప్రకటించింది. అనంతపురం అర్బన్, గుంతకల్లు, పుట్టపర్తి, కదిరి, ధర్మవరం శాసనసభస్థానాలకు, అనంతపురం, హిందూపురం లోక్‌సభ స్థానాలకు తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థులను ప్రకటించాల్సి ంది. బిజెపితో పొత్తు విషయం క్లారిటీ వస్తే రెండవ జాబితా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. రెండవ జాబితా కత్తి మీద సామూలాంటిదే. ధర్మవరం, అనంతపురం అర్బన్, గుంతకల్ స్థానాలను టిడిపినేతలతోపాటు జనసేన, బిజెపి నేతలు ఎక్కువ ఆశలు పెట్టుకోవడంతో అభ్యర్థుల ఎంపిక టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు కత్తి మీద సాము లాంటిదే అని పరిశీలకులు భావిస్తున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ మద్దతు దారులకు ఒకరిపొకరు ఘర్షణకు దిగి వాహనాలను ధ్వంసం చేసుకునే వరకు వెళ్లారంటే ధర్మవరం టికెట్ కోసం నేతల మధ్య పోటీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అనంతపురం అర్బన్‌లో కూడా టిడిపి, జనసేన మద్దతు దారుల మధ్య నివురు కప్పిన నిప్పులాగ ఉన్నాయి. ఈ స్థానంలో కూడా టికెట్ కోసం ఒకవైపు జనసేన నేతలు ప్రయత్నిస్తుండగా మరోవైపు టిడిపినేతలు గ్రూపులు వారీగా టికెట్ రేసులో పావులు కదుపుతున్నారు. వీరిని కాదని ఎన్నారైలు, ఇతర కొత్త వ్యక్తులు కూడా అనంతపురం అర్బన్ టికెట్ కోసం తెగ సన్నాహాలు చేస్తుండటంతో రాజకీయం రాష్ట్ర వ్యాప్తంగా రసవత్తరంగా మారింది.

# నీటి అడుగున మెట్రో రైలు

>> మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని ముచ్చటించారు. నదీగర్భ రైలు ప్రయాణ విశేషాలను సిబ్బంది వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని పలు మెట్రో ప్రాజెక్టులను మోదీ బుధవారం ప్రారంభించారు. దేశంలో తొలిసారి 1984లోనే మెట్రో సేవలు మొదలైంది కోల్‌కతా నగరంలోనే. తాజాగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులుతోనూ మరో సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదాపు రూ.120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ నది దిగువన నిర్మించారు. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా, 10.78 కిలోమీటర్లు భూగర్భంలో ఉంటుంది. ఇందులో హావ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లనేడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైన్‌లో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలోని ఈ దూరాన్ని 45 సెకన్లలో దాటే మెట్రోరైలు కోల్‌కతా ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది. ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్‌కు ఫిబ్రవరి 2009లో పునాది పడింది. అండర్ వాటర్ మార్గం నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. ప్రకృతి విపత్తుల్ని సైతం తట్టుకునేలా ఈ కారిడార్‌ను బ్రిటన్‌కు చెందిన పలు ప్రఖ్యాత సంస్థల సహకారంతో నిర్మించారు. ప్రస్తుతం హావ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే గరిష్టంగా 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది.

# రెడీ అవుతున్న బిజెపి జాబితా

## ఢిల్లీ వెళ్లిన పార్టీ చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,మార్చి 6,ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బిజెపి తరఫున పార్లమెంటు,అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల జాబితా సిద్ధమవుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు.జిల్లాల వారిగా పోటీ చేయాలనే ఆకాంక్షతో ఉన్న అభ్యర్థుల అభిప్రాయాలు తెలుసుకున్నామన్నారు.రాష్ట్రంలో పార్టీ పరిస్థితులు,అభ్యర్థుల జాబితాపై బిజెపి జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ ఇటీవల విజయవాడలో రెండు రోజులు బసచేసి జిల్లావారి సేకరించిన అంశాలు నివేదికగా రూపొందించారన్నారు.ఈ నివేదికను ఆయన ఇప్పటికే అధిష్టానానికి సమర్పించారన్నారు.పొత్తులతోపాటు ఎన్నికల సన్నద్ధత,అభ్యర్థుల ఖరారుపై అధిష్టానంతో చర్చలు జరిపేందుకు పురందేశ్వరి బుధవారం ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 175 అసెంబ్లీ,25 పార్లమెంటు స్థానాలకు తమ పార్టీ నుంచి అభ్యర్థిత్వం కోసం భారీ స్థాయిలో దరఖాస్తులు వచ్చాయన్నారు. వారి,వారి అభిప్రాయాలు, సమర్థతను గురించి అభ్యర్థులు దరఖాస్తుల్లో స్పష్టం చేసారన్నారు. బిజెపికి పార్టీ రాష్ట్ర శాఖ ప్రత్యేక సమీక్షను నిర్వహించడంతో పాటు,వారి గురించి నివేదికలు తెప్పించామన్నారు. రాష్ట్రంలో టిడిపి,జనసేనలతో పొత్తు అనేది అధిష్టానం నిర్ణయాన్ని అనుసరించి ఉంటుందన్నారు.ఇక తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయవాడ సమీపంలోని ఉండవల్లిలోని చంద్రబాబు నివాసగృహంలో తాజాగా భేటీ అయ్యారు.మలివిడత అభ్యర్థుల ఎంపిక సహా వివిధ అంశాలపై వారు చర్చించారు.టీడీపీ-జనసేన కూటమిలో భారతీయ జనతా పార్టీ చేరే అంశంపై గత కొంత కాలం నుంచి చర్చలు జరుగుతున్నాయి.బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితోనూ,సీఎం రమేష్‌తోనూ వారు ఫోన్లో మాట్లాడినట్లు సమాచారం. పురందేశ్వరి ఢిల్లీ వెళ్తున్నందున ఆమె అక్కడ నుంచి తిరిగి వచ్చేలోపుగా ఢిల్లీ వెళ్ళి,బిజెపి అధిష్టానానికి రాష్ట్రంలో పొత్తు అంశం, ఎన్‌డిఏలో తాము చేరే విషయంపై స్పష్టత కోసం ప్రయత్నించాలని చంద్రబాబు.పవన్ నిర్ణయించారంటున్నారు.

# పవన్ 'భేటీ'

>> అంతేకాకుండా సమన్వయం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు దాని ఫలితం అనే అంశాలను వీరిద్దరూ చర్చించినట్టు తెలిసింది.. బిజెపితో సీట్ల సర్దుబాటుపై చర్చల అనంతరం మొత్తం 'ఉమ్మడి' అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా ఇప్పటికే 'కూటమి' పేరుతో రెండు బహిరంగ సభలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే మూడవ విడతగా మరో సభను ఏ ప్రాంతంలో నిర్వహించాలనే అంశంపై చర్చించినట్టు తెలియ వచ్చింది.

అంతేకుండా ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి మేనిఫెస్టో తయారీని సిద్ధంచేసి విడుదల చేయాలనే నిర్ణయించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, టిడిపి-జనసేన కూటమిలో బిజెపి చేరే అంశం కొంతకాలంగా తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కాగా, బుధవారం రాత్రి చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారని సమాచారం. ఢిల్లీలో 'కేంద్రం' పెద్దలు, బిజెపి నేతలతో భేటీ, రాజకీయ పరిస్థితులు మున్నగు అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్టు తెలిసింది.

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:06/03/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:229 | DAY - KUIL SERIES Dr No:229 |
| 1st Prize Rs.100000/- 325908 | 1st Prize Rs.100000/- 266719 |
| 2nd Prize Rs.7000/- 92065 | 2nd Prize Rs.7000/- 05272 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00549 21548 29160 39531 43193 | 02294 24289 34705 38967 43070 |
| 43821 89311 94241 95746 95888 | 51890 52742 53022 56268 90335 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1460 4146 4792 4935 6127 6674 6833 | 1168 1850 2382 2391 5206 6546 6599 |
| 7258 7897 8742 | 7042 7722 9168 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 4157 4453 4768 4795 5729 6044 7303 | 0234 0566 0955 4533 4665 7728 7883 |
| 7832 8962 9521 | 8000 9456 9640 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0191 1301 2926 3868 5769 7152 8367 | 0015 1796 3632 4866 5893 7831 9104 |
| 0204 1465 2935 3929 5783 7358 8450 | 0153 1874 3798 4944 6076 7899 9164 |
| 0296 1497 2996 4202 5825 7470 8530 | 0180 1996 3851 5072 6132 8118 9235 |
| 0447 1676 3183 4203 5880 7498 8561 | 0183 2013 3981 5086 6326 8177 9321 |
| 0455 1718 3413 4210 5890 7533 8969 | 0197 2172 4089 5138 6382 8256 9505 |
| 0508 1761 3441 4238 5959 7645 9047 | 0350 2352 4209 5315 6545 8486 9572 |
| 0598 1976 3468 4267 6004 7801 9254 | 0520 2376 4246 5330 6741 8550 9715 |
| 0715 2112 3514 4759 6043 7917 9732 | 0555 2608 4314 5433 6792 8570 9772 |
| 0842 2196 3520 4829 6284 7928 9764 | 0603 2910 4467 5494 6985 8676 9799 |
| 0991 2289 3548 4952 6598 7967 9877 | 0707 2962 4694 5664 7208 8796 9879 |
| 1023 2333 3572 5171 6625 8016 | 0835 2980 4699 5703 7257 8925 |
| 1111 2464 3575 5306 6766 8082 | 0977 3043 4709 5710 7367 8985 |
| 1114 2482 3583 5428 6826 8131 | 1286 3224 4809 5757 7398 9052 |
| 1173 2711 3692 5495 7014 8287 | 1454 3270 4829 5758 7571 9073 |
| 1193 2739 3790 5689 7027 8340 | 1587 3571 4844 5798 7662 9078 |

| ROSA DEAR PEARL WEDNESDAY DrawDate on:06/03/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:229 | DAY - DEAR SERIES Dr No:229 |
| 1st Prize Rs.100000/- 663352 | 1st Prize Rs.100000/- 557706 |
| 2nd Prize Rs.7000/- 25182 | 2nd Prize Rs.7000/- 51006 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07747 09842 11592 13117 19826 | 11702 26377 29410 31520 34766 |
| 23169 36029 41763 86695 90873 | 48752 60009 88584 92493 93900 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1007 1685 1770 3779 3814 4458 4614 | 0676 0885 0927 1678 2031 2303 6014 |
| 5595 6658 8950 | 7198 8205 9235 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1724 2218 3020 3088 3818 4555 4562 | 0252 0299 1898 3461 3875 4527 6079 |
| 8603 9189 9755 | 6872 7712 8255 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0129 1581 2814 4552 6390 7971 9412 | 0229 2005 4000 5631 6695 7531 9213 |
| 0168 1840 2915 4612 6624 8347 9524 | 0241 2036 4057 5644 6719 7565 9226 |
| 0173 1882 2916 4744 6898 8388 9530 | 0690 2075 4164 5722 6783 7586 9253 |
| 0202 1994 2990 4925 6952 8397 9560 | 0737 2080 4266 5798 6874 7639 9428 |
| 0526 2043 3259 5199 7051 8484 9730 | 0822 2091 4350 5840 6923 7770 9434 |
| 0528 2057 3262 5211 7134 8527 9738 | 0884 2219 4498 5856 6973 7791 9506 |
| 0538 2143 3319 5256 7176 8548 9833 | 1142 2543 4517 5946 7064 7990 9685 |
| 0556 2285 3409 5321 7220 8631 9876 | 1234 2847 4744 5992 7067 8143 9764 |
| 0755 2333 3755 5362 7366 8732 9973 | 1318 2927 4758 6089 7129 8346 9777 |
| 0975 2466 3782 5408 7433 8751 9983 | 1372 3043 4956 6166 7140 8424 9825 |
| 1126 2514 3830 5428 7486 8844 | 1387 3350 4959 6181 7165 8442 |
| 1170 2547 4182 5634 7505 8940 | 1399 3460 5088 6364 7231 8766 |
| 1338 2632 4263 5697 7614 8986 | 1553 3571 5427 6428 7372 8797 |
| 1412 2689 4305 6038 7648 9005 | 1583 3821 5549 6475 7468 8828 |
| 1532 2720 4355 6121 7834 9248 | 1914 3848 5554 6533 7508 8846 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:06/03/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:229 | DAY - VAIRAM SERIES Dr No:88 |
| 1st Prize Rs.100000/- 117302 | 1st Prize Rs.50000/- 479550 |
| 2nd Prize Rs.7000/- 92929 | 2nd Prize Rs.7000/- 25622 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06731 13362 14864 39093 47731 | 12232 16371 20624 25197 27066 |
| 54851 63173 79309 82761 92344 | 37857 37879 46397 52261 75156 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2838 3915 4188 5328 6609 6720 7826 | 0216 1593 3041 4025 5119 6416 7651 |
| 8029 8447 9769 | 7797 9483 9735 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1042 1586 1930 3609 3873 4546 5526 | 1747 1918 2953 4702 4818 6396 7448 |
| 6532 6944 9976 | 8022 9132 9736 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0198 1818 3536 4810 6024 7481 9250 | 0192 1606 3905 5113 6389 7534 8433 |
| 0210 1874 3545 4923 6033 7591 9296 | 0196 1633 4153 5389 6418 7547 8434 |
| 0274 1922 3569 4954 6287 7662 9325 | 0259 1878 4265 5585 6455 7643 8476 |
| 0283 2076 3602 5107 6380 8045 9353 | 0322 1955 4319 5770 6567 7738 8587 |
| 0466 2631 3634 5184 6413 8074 9504 | 0384 1982 4333 5804 6718 7757 8608 |
| 0531 2748 3742 5274 6417 8088 9507 | 0433 2560 4462 5890 6725 7785 8809 |
| 0561 2830 3801 5350 6667 8530 9551 | 0564 2569 4550 5933 6731 7865 8962 |
| 0585 2879 3972 5523 6668 8605 9691 | 0569 2598 4552 5993 6798 8061 9394 |
| 0844 3022 4022 5615 6873 8641 9914 | 0622 2612 4573 6000 6967 8080 9580 |
| 0901 3061 4062 5670 6897 8746 9991 | 0761 2685 4641 6022 6989 8104 9589 |
| 1085 3110 4086 5731 6969 8784 | 0762 2823 4779 6034 7147 8217 |
| 1290 3168 4498 5759 7181 8846 | 0998 2920 4915 6048 7288 8253 |
| 1376 3175 4564 5795 7240 9053 | 1061 3136 4944 6233 7383 8320 |
| 1383 3235 4665 5847 7351 9134 | 1432 3773 4981 6336 7408 8397 |
| 1530 3357 4798 5991 7430 9208 | 1447 3892 4988 6366 7504 8429 |

| NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:06/03/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:229 | DAY - MANI SERIES Dr No:88 |
| 1st Prize Rs.50000/- 475814 | 1st Prize Rs.50000/- 719102 |
| 2nd Prize Rs.7000/- 93265 | 2nd Prize Rs.7000/- 71391 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02114 09329 11570 26059 32025 | 02337 14011 14771 19807 36209 |
| 40475 53883 65169 73293 92284 | 47156 52413 69500 94716 99466 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0071 0117 1605 2970 3010 3384 3653 | 2516 2528 3348 3569 4613 5057 5674 |
| 4137 6995 9598 | 5811 6785 8851 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0201 0781 1702 4096 6835 7646 7692 | 0168 0827 0834 1336 3322 4513 5803 |
| 7851 7996 9037 | 5970 6494 8054 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1868 3297 4790 5987 7512 9306 | 0192 1759 3395 4991 6914 8157 9371 |
| 0043 1930 3539 4891 6148 7600 9325 | 0269 1765 3426 5093 6946 8235 9404 |
| 0149 1993 3670 5032 6467 7634 9475 | 0277 1915 3433 5146 6979 8306 9456 |
| 0459 2111 3734 5053 6469 7757 9491 | 0344 2004 3757 5558 6998 8406 9472 |
| 0560 2127 3824 5067 6488 8227 9508 | 0373 2391 3778 5787 7011 8515 9586 |
| 1042 2128 3865 5073 6514 8353 9617 | 0420 2397 3802 5948 7017 8562 9665 |
| 1133 2181 4023 5190 6536 8381 9663 | 0854 2458 3886 6001 7280 8664 9728 |
| 1178 2522 4114 5216 6564 8409 9865 | 0872 2502 3897 6386 7298 8801 9751 |
| 1361 2537 4159 5247 6787 8497 9880 | 1002 2650 4228 6467 7373 8805 9831 |
| 1377 2762 4216 5273 6988 8509 9889 | 1046 2666 4358 6486 7500 8901 9922 |
| 1415 2886 4267 5376 7023 8648 | 1184 2854 4429 6536 7576 9010 |
| 1602 2954 4626 5543 7306 8682 | 1340 3142 4561 6690 7584 9128 |
| 1769 3075 4666 5611 7320 8691 | 1531 3219 4738 6734 7882 9184 |
| 1796 3237 4684 5667 7354 8993 | 1686 3251 4747 6836 7963 9307 |
| 1842 3266 4766 5718 7381 9143 | 1712 3265 4955 6911 8152 9309 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:06/03/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:229 | DAY - VISHNU SERIES Dr No:229 |
| 1st Prize Rs.50000/- 428951 | 1st Prize Rs.50000/- 934370 |
| 2nd Prize Rs.7000/- 56529 | 2nd Prize Rs.7000/- 64428 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05839 20505 26941 37329 50500 | 05666 14885 15630 16612 23642 |
| 60898 70029 71031 84971 98055 | 26584 38577 68105 68302 87150 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1815 1845 4343 4522 5837 6548 7354 | 0510 0565 2351 2870 3506 5538 5774 |
| 7448 7474 8597 | 7075 7431 8267 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0382 3941 4155 4277 4426 6545 7611 | 3311 3993 4494 4597 5532 6442 7178 |
| 8023 9347 9928 | 8632 9761 9855 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1602 2869 4051 5857 7518 9521 | 0000 1289 3662 4810 6215 7619 9366 |
| 0176 1604 2978 4073 5903 7531 9529 | 0097 1425 3675 5244 6383 7635 9369 |
| 0215 1618 3111 4238 5952 8070 9558 | 0173 1640 3992 5466 6475 7643 9375 |
| 0258 1699 3179 4312 5993 8237 9561 | 0327 1684 4009 5561 6518 7877 9484 |
| 0260 1874 3329 4374 6068 8270 9648 | 0338 1815 4032 5609 6588 8075 9493 |
| 0334 1963 3346 4786 6171 8569 9696 | 0443 1917 4041 5621 6593 8077 9614 |
| 0417 1983 3351 4847 6331 8730 9713 | 0479 2027 4076 5679 6666 8377 9641 |
| 0426 2034 3390 4899 6674 8857 9767 | 0595 2093 4232 5720 6904 8461 9802 |
| 0595 2141 3402 5003 6708 9071 9782 | 0604 2322 4344 5919 7020 8489 9804 |
| 0801 2162 3657 5170 6830 9083 9949 | 0770 2382 4377 5990 7156 8563 9972 |
| 1029 2204 3750 5180 6853 9276 | 1011 2484 4404 6058 7275 8851 |
| 1072 2309 3760 5321 7000 9284 | 1089 2606 4434 6086 7544 8864 |
| 1154 2344 3819 5544 7138 9316 | 1130 2736 4442 6124 7586 8977 |
| 1293 2498 4009 5600 7186 9337 | 1137 2860 4561 6131 7598 9017 |
| 1457 2561 4038 5844 7423 9407 | 1178 2869 4579 6193 7601 9132 |

| SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:06/03/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:229 | DAY - LION SERIES Dr No:88 |
| 1st Prize Rs.50000/- 971547 | 1st Prize Rs.50000/- 479246 |
| 2nd Prize Rs.7000/- 93910 | 2nd Prize Rs.7000/- 81936 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14524 25822 47216 58610 69485 | 13311 13995 24899 35578 46483 |
| 71115 71972 82589 82734 93471 | 57389 68678 79914 81491 92525 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0030 0886 2643 2848 3030 3768 7133 | 0115 0425 2307 3429 4616 4678 5309 |
| 7234 8782 9915 | 8345 9388 9483 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0633 0846 3625 3934 4453 4619 5881 | 2057 2664 3282 3617 5251 5379 7631 |
| 6417 6635 7309 | 8603 9144 9172 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1152 3265 4525 5800 6907 8940 | 0030 0950 2590 4632 5810 7249 8810 |
| 0084 1402 3286 4546 5809 7038 9077 | 0031 1065 2663 4664 6034 7362 8856 |
| 0245 1495 3431 4554 5858 7046 9128 | 0091 1198 2886 4712 6123 7558 9046 |
| 0369 1688 3462 4622 5887 7366 9299 | 0149 1223 3253 4814 6210 7640 9076 |
| 0444 1708 3468 4663 6020 7452 9334 | 0238 1268 3286 4834 6303 7725 9536 |
| 0540 1823 3512 4706 6044 7595 9396 | 0239 1343 3316 4955 6443 7877 9678 |
| 0726 1865 3643 5075 6101 7704 9420 | 0330 1493 3403 5096 6475 8044 9744 |
| 0766 2134 3698 5098 6132 7854 9447 | 0385 1649 3519 5177 6502 8057 9819 |
| 0794 2264 3735 5146 6207 7910 9662 | 0525 1696 3730 5299 6595 8114 9925 |
| 0856 2273 3833 5341 6316 8082 9879 | 0628 1912 4005 5308 6747 8273 9999 |
| 0913 2557 3914 5369 6325 8217 | 0644 1933 4023 5498 6816 8322 |
| 1030 2875 3965 5395 6338 8425 | 0685 2190 4083 5687 6840 8570 |
| 1087 2888 4044 5419 6355 8495 | 0821 2392 4225 5701 6848 8587 |
| 1126 2978 4168 5510 6434 8688 | 0907 2441 4581 5702 7065 8662 |
| 1132 3245 4446 5760 6880 8710 | 0949 2551 4617 5767 7217 8693 |

# లారీని ఢీకొన్న కారు




ప్రమాదంలో మృతిచెందిన వధూవరులు

>> కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు నవదంపతులున్నారు. సికింద్రాబాద్, ఎస్ వెంకటాపురంలోని ఒకే కుటుంబానికి చెందిన ఉదయ్‌కిరణ్, కావ్య, లక్ష్మీ, సాయి కిరణ్, శ్రీనివాసులు సిఫ్ట్‌కారులో దైవదర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానం దైవదర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద లారీని ఆపి డ్రైవర్ బహిర్భూమికి వెళ్లగా, ఆగివున్న లారీని అతివేగంతో కారు వెనుకవైపు గుద్దడంతో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు. మృతుల్లో కావ్య, ఉదయ్ కిరణ్‌లకు గత నెల ఫిబ్రవరి 29న వివాహం జరిగినట్లు సమాచారం. నవ వధువులు మృతిచెందడంతో అందరి హృదయాలను కలిచివేసింది. ఆళ్లగడ్డ రూరల్ సిఐ హనుమంతు నాయక్, సిబ్బందితో హుటాహుటిన ఘటనస్థలానికి చేరుకొని విచారణ చేపట్టామని వివరాలు వెల్లడించారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# వైఎస్సార్సీపీకి రాజీనామా

>> మాత్రమే వుండేవారమని, ఇప్పుడు ఆ ఇద్దరు బలిజ ఎమ్మెల్యేలకు సైతం టికెట్లు నిరాకరించి మొత్తం రెడ్డి అభ్యర్థులకు అవకాశం కల్పించారని ఆయన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. తనకు రాజ్యసభ స్థానం కల్పిస్తామని చెప్పినా తాను వద్దు తనకు మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరానన్నారు. రాజ్యసభ అభ్యర్థిత్వం దక్కకపోవడంతో పార్టీ అధిష్టానం సర్దుబాటు చేసి తనకు ఎపిఐఐసి ఛైర్మన్ ఇస్తామని చెప్పారని అయితే ఆ ఛైర్మన్ పదవిని సైతం ఇవ్వలేదని ఆయన ధ్వజమెత్తారు. తన కుటుంబానికి చిరంజీవి కుటుంబానికి 2002 సంవత్సరం నుండి సంబంధాలు వున్నాయని, ఈ నేపథ్యంలో తాను ఆయన సోదరుడు పవన్‌కల్యాణ్‌ను కలిశానని అయితే పార్టీ అధిష్టానం తనతో ఒక మాట సైతం మాట్లాడకుండా తనపై సస్పెన్షన్ వేటు వేసిందన్నారు. రాష్ట్రంలోని అత్యధిక వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని పరిస్థితిపై ప్రస్తుతం అంతర్మథనం చెందుతున్నారన్నారు. ఐదేళ్లుగా తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వుండటంతో తనకు జరిగిన అవమానాలను ఇప్పటి వరకు ఎవరికి చెప్పుకోలేదని, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక్క కార్పొరేటర్ అభ్యర్థిని సైతం తనకు ఎంపిక చేసే అవకాశంను పార్టీ అధిష్టానం ఇవ్వలేదన్నారు. ఇతరులు ఎంపిక చేసిన అభ్యర్థుల గెలుపు కోసం తాను శ్రమించాల్సి వచ్చేదన్నారు. చిత్తూరు అభివృద్ధి కోసం చాలా చేయాలని భావించి 2020 సంవత్సరంలో చిత్తూరులో అమ్మఒడి పథకం ప్రారంభోత్సవానికి వచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పలు నిర్మాణాలపై వినతిపత్రం ఇచ్చానన్నారు. అయితే ఇప్పటి వరకు వాటిలో ఏ ఒక్కటి ప్రభుత్వం మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా విభజనకు గురి కావడంతో చిత్తూరులో ఒక విశ్వవిద్యాలయం, ఇతర కోర్సుల కళాశాలలు, ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు తదితరాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోరానన్నారు. చిత్తూరు అభివృద్ధిపై సిఎం వైఎస్ జగన్‌కు చిన్నచూపు వుండటంతో ఇప్పటి వరకు తాను ఇచ్చిన ఏ ఒక్కటి మంజూరు చేయలేదని ఆరోపించారు. తాను గురువారం సాయంత్రం విజయవాడలోని జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 07-03-2024,గురువారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం,ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
ద్వాదశి తె 1:21 , ఉత్తరాషాఢ మ 1:02
వ,సా 04:39 -6:05,
దు:ఉ 10:28 - 11:15,2)మ 3:13-4:00
శుభసమయం - లేదు
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**మిత్రుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్త్ర లాభం పొందుతారు.

**వృషభ:**ధన, వస్తు, లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం:**విద్యార్థులకు నూతన విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**కర్కాటకం:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు చిరాకు కలిగిస్తాయి.వస్త్రలాభం పొందుతారు.

**కన్య:** ఇతరుల విషయాల్లో జోక్యం వద్దు.ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:**మిత్రులును కలిసి కష్టసుఖాలనుపంచుకుంటారు.స్నేహితుల సహకారాలు అందుతాయి.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :**క్రయవిక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆహ్వానాలు లభిస్తాయి.

**కుంభం:**కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. శుభ వార్త వింటారు.

**మీనం** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వస్త్ర లాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో॥, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
7-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 36 పేజీలు: 16 వెల: 6.50

దేశంలోనే తొలిసారి మత్స్యకారుల పార్టీ

గ్యాస్ సిలిండర్ల పేలుడు: ఐదుగురు సజీవ దహనం

5లో

మోదీ ప్రభుత్వ గ్యారంటీ
అంటే సులభతర జీవనానికి గ్యారంటీ
మన సంకల్పం వికసిత భారత్
ఉజ్వల యోజనతో 10 కోట్ల వంట గదులకు పొగ నుంచి విముక్తి
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి



# 3 జిల్లాలకు 'వెలిగొండ' జల వరం



బుధవారం వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి అంబటి తదితరులు

## రెండు టన్నెల్స్‌ను ప్రారంభించిన సిఎం జగన్

### వైఎస్సార్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభించడం నా అదృష్టం

### ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి

**పెద్దదోర్నాల, మార్చి 6 ,ప్రభాతవార్త:** శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును మహానేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసి ప్రాజెక్టు పనులు మొదలు పెడితే ఆయన కొడుకుగా నేనే మొదటి రెండు సొరంగాలు పూర్తి చేయడం, ఆయన కొడుకుగానే నేనే జాతికి అంకితం చేయడం నిజంగా ఇది దేవుడు రాసిన స్క్రిప్టు. ఇది నాకు ఎంతో గర్వకారణంగా ఉందని ప్రజల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలైన ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో తీవ్ర దుర్భిక్ష ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పథకంతో వెలిగొండ ప్రాజెక్టును చేపట్టారని తెలిపారు. గత ప్రభుత్వాలు నత్తనడకన ఈ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేస్తే మీ బిడ్డనైన నేను యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి మీకు అంకితం చేస్తున్నానని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాలో దుర్భిక్ష ప్రాంత ప్రజల దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను తరలించేందుకు వీలుగా మొదటి టన్నెల్‌ను 2021 జనవరి 13 నాటికి పూర్తి చేయించిన సిఎం జగన్, రెండవ టన్నెల్ తవ్వకం పనులను ఈ ఏడాది జనవరి 21నాటికి పూర్తి చేయించి వెలిగొండ ప్రాజెక్టును ఇవాళ మీ బిడ్డ సిఎం జగన్ జాతికి అంకితం చేస్తున్నాడని తెలిపాడు.

నాడు తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కొడుకుగా నేడు సిఎం హోదాలో మీ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. యుద్ధ ప్రాతిపదికన వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాలను పూర్తి చేయించారు. ఆసియాలోనే అత్యంత పొడవైన సొరంగాలను పూర్తి చేసిన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని సిఎం జగన్ నిలబెట్టుకున్నారు. అద్భుతమైన ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు వెలిగొండ ప్రాజెక్టు 20 ఏళ్ల కల నెరవేరినందుకు నేడు ఆనందంగా ఉందన్నారు.

**ఇది దేవుడు రాసిన స్క్రిప్టు.. నెరవేరిన 20 యేళ్ల కల: సిఎం జగన్**

మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్టును నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్రిప్టు. నాలుగు లక్షల నలభై ఏడు ఎకరాలకు సాగునీరు, 15 లక్షల 25 వేల మందికి తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుం దని సిఎం జగన్ అన్నారు. ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమంతా మంచి జరిగే ప్రాజెక్టు అవుతుందని తెలిసి కూడా ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం నత్తనడక పనులు చేసిందని సిఎం ఆరోపించారు. రెండు టన్నెల్స్ ఉన్నాయి. ఒక్కొక్కటి 18.8 కి.మీ ఉంటుందని, ఇందులో 2004-2014 వరకు 20 కిలోమీటర్లు పనులు పూర్తి చేశారని, అదే 2014-19లో కేవలం 6.4 కిలోమీటర్లు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. మీ బిడ్డ

>>2



బుధవారం కోల్‌కతాలో అండర్‌టన్నెల్ రైలును ప్రారంభించి ప్రయాణిస్తున్న ప్రధాని మోడీ

## నీటి అడుగున మెట్రో రైలు

**కోల్‌కతా, మార్చి 6:** భారత్‌లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్మించిన తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఎస్‌ప్లనేడ్ నుంచి హావ్‌డా మైదాన్ స్టేషన్‌వరకు ప్రధానివెళ్లారు. ప్రధానివెంట బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత

>>2



## 12న వైఎస్సార్సీలో చేరనున్న ముద్రగడ

2లో

## 'అనంత' టిడిపిలో అసమ్మతి సెగలు

### టిక్కెట్లు ప్రకటించిన 9 స్థానాల్లో నాలుగు చోట్ల భగ్గుమంటున్న తెలుగు తమ్ముళ్లు

### మడకశిర, గుంతకల్లులో రోడ్డు ఎక్కారు

### శింగనమల టిడిపి అభ్యర్థి శ్రావణికి అసమ్మతి సెగ

**అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురంజిల్లాలో టిడిపి టికెట్లు ప్రకటించిన పలు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీలో అసంతృప్తులు రాసుకుంటున్నారు. పార్టీ అధిష్టాన వర్గం అనంత నేతలు అసంతృప్తి నేతలను పిలిపించిపార్టీ అభ్యర్థుల విజయం కోసం పని చేయాల్సిందేనని ఆదేశించినప్పటికీ వారిలో పెద్ద మార్పు కనిపించడం లేదు. మడక శిర ఎస్సీ నియోజకవర్గంలో టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి వర్గం తెలుగు తమ్ముళ్లు ఏకంగా రోడ్డు ఎక్కి నిరసన దిగుతున్నారు.మడకశిర టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన డాక్టర్‌సునీల్ మార్చాల్సిందేనంటూ తిప్పేస్వామి వర్గీయులు ఇప్పటికీ పట్టుపడుతున్నారు. డాక్టర్ సునీల్ మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామికి, మా ఎమ్మెల్యే ఈరన్నకు పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే విధంగా గ్రూప్ తగాదాలు ఉన్నాయి. శింగనమల ఎస్సీ నియోజకవర్గంలో కూడా టిడిపి అభ్యర్థి బండారు శ్రావణికి అసమ్మతి సెగ తగులుతోంది. ఈ స్థానంలో వైఎస్సార్సీ అభ్యర్థి వీరాంజినేయులు కూడా సొంత పార్టీ నాయకుల నుంచి ఇక్కట్లు ఎదు ర్కొంటున్నాడు.

టిడిపి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించిన బండారు శ్రావణి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడైన ముంటిమడుగు కేశవరెడ్డి, ఇంటికి వెళ్లి తన విజయం కోసం సహకరించాలని అభ్యర్థించింది. టిడిపి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని, ఎవరో చెప్పింది విని నిజానిజాలు తెలుసుకోకుండా నా తమ్ముడు శ్రీనివాస్‌రెడ్డి పై నీవు స్వయంగా ఎస్సీ,ఎస్టీ కేసు ఎలా పెట్టావు..? ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించుకుని మళ్లీ నీ విజయం కోసం పని చేయాలా..? మా మనసు ఎలా ఒప్పుతుంది అని ముంటిమడుగు కేశవరెడ్డి ప్రత్యేకంగా బండారు శ్రావణిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ సంఘటన గల కారణాలు బండారు శ్రావణిశ్రీ వివరించినా కేశవరెడ్డి సంతృప్తి చెందలే దని, ఎన్నికల్లో నీ విజయం కోసం పని

>>2

## చంద్రబాబుతో పవన్ 'భేటీ'

### -ఉండవల్లి నివాసంలో గంటన్నరపాటు సుదీర్ఘ చర్చలు

**అమరావతి, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుతో జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ బుధవారం భేటీఅయ్యారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సుమారు గంటన్నర పాటు అగ్రనేతల మధ్య చర్చలు సాగాయి. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ప్రధానంగా ఎన్డీఎలో టిడిపి చేరిక, బిజెపితో సీట్ల సర్దుబాటు, ఢిల్లీ పర్యటనపై చర్చించినట్టు తెలిసింది.అంతేకాకుండా రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలో 'కూటమి'లో భాగంగా జనసేనకు ఇచ్చిన సీట్లు, ఇరు పార్టీలమధ్య సమన్వయం వంటి అంశాలపై సమాలోచనలు చేశారని తెలిసింది..

>>2



బుధవారం ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన పవన్



## నేటినుంచి 'సీమ'లో లోకేష్ 'శంఖారావం'

### మలిదఫా యాత్రకు శ్రీకారం

**అమరావతి, మార్చి6, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయటమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ చేపట్టిన శంఖారావం మలివిత యాత్ర ఈసారి రాయలసీమలో చేపట్టనున్నారు. ఈనెల 7న హిందూపురం నుంచి లోకేష్ మలిదఫా యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.. రాబోయే ఎన్నికలను ఏవిధంగా ఎదుర్కోవాలన్న అంశంపై కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.. ఈ సందర్భంగా టిడిపి, బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాల అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలతో భేటీ అవుతారు.. వారికి ప్రశంసాపత్రాలు అందజేస్తారు.. తొలివిడతలో ఉత్తరాంధ్రలోని 31 అసెంబ్లీ నియోజక వర్గాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం కేడర్‌లో నూతనో త్సాహాన్ని నింపిందని పార్టీ శ్రేణులుపేర్కొన్నారు. ఈ నేప థ్యంలో శంఖారావం మలివిడత యాత్రను హిందూపురం నుంచి ప్రారంభించనున్నారు.

తొలి రోజు 7వ తేదీ ఉదయం హిందూపరం, మధ్యాహ్నం మడకశిర, సాయంత్రం పెనుగొండ నియోజకవర్గాల్లో నిర్వహించే శంఖారావం సభలో లోకేష్ పాల్గొంటారు. 8వ తేదీ ఉదయం పుట్టపర్తి, మధ్యాహ్నం కదిరి సభల్లో పాల్గొంటారు.. మహాశివరాత్రి నేపథ్యంలో 9వ తేదీన యాత్రకు తాత్కాలిక విరామం ఉంటుందని తెలిపారు.. తిరిగి 10వ తేదీ నుంచి శంఖారావం యాత్ర యధావిధిగా కొనసాగనుంది.

## సున్నితమైన పోలింగ్‌బూత్‌లకు భారీ బందోబస్తు ఇవ్వాలి

### ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై విచారణకు ఆదేశించాలి

### ఎన్నికల ప్రచారంలో వలంటీర్ల ప్రమేయాన్ని నిషేధించాలి

### ఎన్నికల ప్రధానాధికారిని కోరుతూ అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 3,005 సున్నితమైన పోలింగ్ బూత్‌లకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రధాన ఎన్నికల అధికారిని కోరుతూ లేఖలు రాశారు. పోలింగ్ బూత్‌ల బయట, లోపల వీడియోగ్రఫీ ఏర్పాటు చేయటంతోపాటు మైక్రో అబ్జర్వర్లను నియమించాలని అచ్చెన్నాయుడు కోరారు.. శాంతి భ ద్రతలకు బాధ్యత వహించే పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎపి సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకటరమణారెడ్డిపై సిఇసికి ఫిర్యాదు చేస్తూ ఎన్నికల అధికారికి మరో లేఖ రాశారు.. సచివాలయం ఉద్యోగులతో రాజకీయ సమావేశాలు నిర్వహించి సిసిఎ నిబంధనలు అతిక్రమించారని తెలిపారు.. వైఎస్సార్సీకు మద్దతుగా సమావేశాలు నిర్వహిస్తూ ఇతర పార్టీలపై విమర్శలు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపు తున్న మీడియాపై దుర్భాషలాడి, వైకాపాకు అనుకూలంగా ఆయన చేసిన వీడియో క్లిప్పింగు లనులేఖకుజతచేసి ఎన్నికలఅధికారికి అందించారు.

**ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు:**

2021-22 స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేసి, అక్రమకేసులు పెట్టి ఎమ్మెల్సీ దువ్వా శ్రీనివాస్ అరెస్టు చేయించారని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు. ఇపుడు అదే నేర వ్యూహాన్ని పునరా వృతం చేస్తానని బహిరంగంగా ప్రకటిస్తున్నారని తెలిపారు.. దువ్వాడ శ్రీనివాస్‌పై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించి క్రిమినల్ చర్యలు నమోదు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు..

**ఎన్నికల ప్రచారంలో వలంటీర్ల ప్రమేయాన్ని నిషేధించాలి:**

రాజకీయ ప్రచారంలో సచివాలయ వలంటీర్ల ప్రమేయం ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిఇసికి మరో లేఖ రాశారు. ఎన్నికల కార్య కలాపాల్లో వలంటీర్లు పాల్గొనకుండా చూసుకో వాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించిందని, కానీ వైఎస్సార్సీ ప్రభుత్వం తరపున వలంటీర్లు డోర్‌టుడోర్ క్యాంపెయిన్ చేయాలని సిఎం బహిరంగంగా ప్రకటించారని తెలిపారు.. వలంటీర్లు తన సైన్యం అటూ సిఎం అభివర్ణించారని కూడ అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు.. పోస్టల్ బ్యాలెట్లను ఎంచుకునే సీనియర్ సిటిజన్లకు దరఖాస్తులను సులభతరం చేయమని వలంటీర్లకు మంత్రి ధర్మాన చెప్పారని ఆయనపై కూడ ఫిర్యాదుచేశారు. ఎన్నికల ప్రచారా లకు సహకరించాలని వలంటీర్లకు 15 రోజులుగా వైఎస్సార్సీ నాయకులు డబ్బు, బహుమతులు ఇస్తున్నారని పేర్కొన్నారు. వలంటీర్లకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు ఇస్తున్నందున , రాజకీయ ప్రచారం చేయటం అనైతికమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అత్యవసర అంశంగా పరిగణలోకి తీసు కుని రాజకీయ ప్రచారంలో వలంటీర్ల ప్రమేయాన్ని నిషేధించాలని అచ్చెన్నాయుడు కోరారు.



ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయిన దృశ్యం

## ఘోర ప్రమాదం ఆగిఉన్న లారీని ఢీకొన్న కారు

### వధూవరులు సహా ఐదుగురు మృతి

### నల్లగట్లవద్ద దుర్ఘటన

**ఆళ్లగడ్డ, మార్చి 6, ప్రభాతవార్త:** దైవదర్శనానికి వెళ్లి తిరిగి వెళ్తుండగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద బుధవారం తెల్లవారు జామున ఆగివున్న లారీని కారు వెనుకగుద్ద డంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.కారు నుజ్జునుజ్జు అయింది.

>>2

## చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి వైఎస్సార్సీకి రాజీనామా

### పార్టీలో రెడ్లకు ఒక న్యాయం, బలిజలకు మరో న్యాయమని విమర్శ



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న ఆరణి శ్రీనివాసులు

**చిత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త:** గ్రేటర్ రాయలసీమ జిల్లాల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్, సిఎం వైఎస్ జగన్‌కు బలిజలు చేసిన ద్రోహం ఏమిటని చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నిలదీశారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసులు రెండు రోజులక్రితం రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను హైదరాబాద్‌లో కలవడంపై ఆగ్రహిం చిన వైఎస్సార్సీ అధిష్టానం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులుపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ విషయంపై చిత్తూరులో బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించి వైఎస్సార్సీ ప్రాథ మిక సభ్యత్వానికి రాజీనామాచేసి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ఫైర్‌అయ్యారు. ఈ సమావే శంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్సార్సీ అధిష్టానంకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎవరు ఎవరిని కలిసినా ఎలాంటి తప్పు కన్పించదని, తాను రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను కలిసిన కొన్ని క్షణాల్లోనే తనపై సస్పెన్షన్ వేటు వేశారని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీలో బలిజలకు సముచిత స్థానంలేదని, గ్రేటర్ రాయలసీమ జిల్లాల్లో మొత్తం 74అసెంబ్లీ స్థానాలువుంటే అందులోఇదివరకు ఇద్దరు బలిజ ఎమ్మెల్యేలు

>>2

వార్త

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది,
మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది.

-సెసిల్

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టారు. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సి న చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికీపరిపూర్ణ ఆరోగ్య వసతులు కల్పించడం అటుంచి కనీస వైద్యం అందించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఎన్నిఆస్పత్రులు ఏర్పాటు చేసినా, ఎంత డబ్బు ఖర్చుచేసినా, ఎంత మంది డాక్టర్లను నియమించినా వ్యాధులను నియంత్రించడంలో విఫలమవుతున్నారనేది కాదనలేని వాస్తవం. తెలుగు రాష్ట్రాలతోసహా దేశ వ్యాప్తంగా కూడా వైద్యం విషయంలో లోటు స్పష్టంగా కన్పిస్తున్నది. మొన్న కరోనా విజృంభించిన సమయంలో వైద్యరంగం డొల్లతనం బయటపడింది. ప్రాణాపాయం నుండి కాపాడే మందుల సంగతి అటుంచి చివరకు ఆక్సిజన్ అందక వందల సంఖ్యలో ప్రాణాలు పోయాయంటే అర్థంచేసుకోవచ్చు. అధికారంలో ఉన్నపార్టీలు మారినప్పుడు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. మందుల లేమి, సిబ్బంది, మౌలిక వసతుల కొరతతోపాటు ఉన్నతస్థాయిలో అవగాహనాలోపం, ఆశ్రితపక్షపాతం, అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఆశించినమేరకు ఉన్న సిబ్బందితో కూడా పనిచేయించలేకపోతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో ఉన్న అనేక ఆస్పత్రుల్లో అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. ఒకవేళ వాళ్లంతా ఉన్నా మందులు ఉండవు. రోగనిర్ధారణకు సంబంధించిన పరికరాలున్నా అందులో వాడే రసాయనాలుండవు. ఉన్నా అవి కాలం చెల్లిపోయి ఉంటాయి. ప్రతిదానికి బయటకు వెళ్లి మందులు తెచ్చుకోండి,బయట పరీక్షలు చేయించుకోండి అంటూ చీటీలు రాసి పంపడం సర్వసాధారణమైపోయింది. చివరకు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాకరంగా ఉన్న గాంధీ, ఉస్మానియా లాంటి ఆస్పత్రుల్లో కూడా ఇలాంటి దురదృష్టకర పరిస్థితులు నెలకొనడం బాధాకరం. దీనికి తోడు ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా అవుతున్న మందుల్లో నాసిరకం ఉన్నాయనే ఆరోపణ ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి.అవి వాడితే రోగాలు తగ్గే అవకాశాలు లేవనే అనుమానాలు రోజురోజుకు బలపడుతున్నాయి. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన మందుల విషయంలో జరిగిన అవకతవకలను పోలీసు శాఖ అధికారులు చేసిన దాడుల్లో బయటపడ్డాయి. ఈ మందుల సరఫరా కొందరు దళారుల కనుసన్నల్లో జరుగుతున్నదనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ ఆధీనంలోని వైద్యశాలల పరిస్థితి ఇలావుంటే ఇక ప్రైవేట్ వైద్యం ఇటీవల కాలంలో సామాన్యులకు అందుకోలేనంతగా పెరిగిపోయింది. వ్యాధిని చూసి కాకుండా రోగిజేబునుచూసి చికిత్స చేసే పరిస్థితులు దాపురించాయి. ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల కల్చర్ ప్రవేశించిన తర్వాత అందులోకి అడుగుపెట్టే పరిస్థితుల్లో మామూలు ప్రజలు లేరు. సాధారణ జ్వరాలు వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగినవన్నీ పరీక్షలు రోగి ఆర్థిక పరిస్థితులను బట్టి చేయిస్తున్నారు. అవసరం ఉందో లేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదేరకమైన వ్యాపారంలో పయనిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు కొన్ని ఆస్పత్రులకు కల్పతరువుగా మారాయి. ఇది కొందరు ప్రజలకు ఉపయోగపడుతున్నమాట వాస్తవమేకావచ్చు. అంతకుమించి దోపిడీ జరుగుతున్నది. పట్టించుకునే పరిస్థితుల్లో పాలకులు లేరు. చివరకు ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం డబ్బుచెల్లించలేని పేదలను విడదీసి చూసే దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొన్నది. గత రెండుదశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లోనే ఏయే ఆస్పత్రికి ఎన్నికోట్ల రూపాయలు ఇచ్చారో లెక్కలు తీస్తే విస్తుపోవాల్సి వస్తుంది. ఈ డబ్బంతా ప్రభుత్వాస్పత్రులకు వెచ్చించి జిల్లాకు ఒకఆస్పత్రినిర్మించి, అన్నిహంగులు కల్పించి ఉంటే ప్రభుత్వరంగంలోనే ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఇక కుగ్రామాల్లో పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతున్న కొందరు మందులు ఇస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేసినవారు, స్వీపర్లుగా ఉన్నవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగాబోర్డులు పెట్టుకొని చెలామణి అవుతున్నారు. మందుల పేర్లు కూడారాయలేనివారు, చదవలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికికూడా వెనుకాడడంలేదు. అయినా వారివద్దకే గ్రామీణ ప్రజలు ఎక్కువగా పోతుండడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ప్రభుత్వ డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. కానీ ఆ డాక్టర్లు అందుబాటులో ఉంటారని రాత్రి, అర్ధరాత్రి కేకవేసినా వచ్చి చూస్తారని చెప్తున్నారు. ఇలావచ్చీరాని వైద్యంతో వారు చేస్తున్న చికిత్సలతో ఎందరో అమాయకులు ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకంమందులు ఇటీవలకాలంలో విపరీతంగా మార్కెట్లోకిచేరుకున్నట్లు గతవారం రోజులుగా తెలంగాణలో అధికారులు చేస్తున్న దాడులు స్పష్టం చేస్తున్నాయి. ఇవన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు తీసుకుపోతున్నాయి. పాలకులు ప్రజారోగ్యంపై మాటలు కాకుండా చేతల్లో చూపాలి.

# ఐక్యరాజ్యసమితి వ్యవహారశైలిపై భారత్ ఆక్షేపణ

**ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనా కల్లోలం తరువాత కూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్, అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగా అత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుదైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమేకాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది.**



యేచన్ చంద్రశేఖర్

మొదటి ప్రపంచ యుద్ధం అనంతరం ఏర్పడిన సంస్థ లీగ్ ఆఫ్ నేషన్స్‌కు కొనసాగింపుగా 1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడటానికి, ఆర్థిక, సామాజిక, మానవతా సమస్యలపై దేశాల మధ్య సహకారాన్ని సాధించే ప్రయత్నంలో భాగంగా ఐక్యరాజ్యసమితి స్థాపించబడింది. ఐక్యరాజ్యసమితి చార్టర్ కింద జనవరి 17, 1946న స్థాపించబడిన ఆరు ప్రధాన విభాగాలలో ఒకటైన 'భద్రతా మండలి'లో ఐదు శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, చైనా, ఫ్రాన్స్‌లు 'వీటో' అధికారం కలిగి ఉండగా రొటేషన్ పద్ధతిలో రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎంపిక కాబడే మరో 10దేశాలు అశాశ్వత సభ్య దేశాలుగా ఉంటాయి. లండన్‌లోని చర్చ్‌హౌస్, వెస్ట్ మినిస్టర్‌లో తొలి సమావేశం తరువాత అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి శాశ్వత కార్యాలయం ఏర్పాటయింది. ఆరు విభాగాలలోనే మరొకటైన 'జనరల్ అసెంబ్లీ' అనేది ఐక్యరాజ్యసమితి ప్రధాన విధాన రూపకల్పన సంస్థ. సమితిలోని మొత్తం 193సభ్యదేశాలు జనరల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రతిసంవత్సరం సెప్టెంబరులో న్యూయార్క్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశాలకు అనేకమంది దేశాధినేతలు హాజరై ప్రసంగిస్తారు. శాంతిభద్రతలు, కొత్తసభ్యుల ప్రవేశం, బడ్జెట్ విషయాల వంటి ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలకు సాధారణ అసెంబ్లీలో మూడింట రెండువంతుల మెజారిటీ అవసరం. ఇతర అంశాలపై సాధారణ మెజారిటీతో నిర్ణయాలు తీసుకోబడతాయి. జనరల్ అసెంబ్లీ వార్షికసమావేశంలో ఒకసంవత్సరం పాటు కాలపరిమితి గల అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎన్నుకుంటారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు 'పి5'గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. భద్రతా మండలిలో ఇతర సభ్యులకు లేని వీటో విశేష అధికారం శాశ్వతసభ్యులకు సంక్రమింపబడింది. ఐక్యరాజ్యసమితి ఓపెన్ హ్యామ్ అంతర్జాతీయ న్యాయసూత్రం ప్రకారం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు పి5గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. 1945 నాటి పరిస్థితుల ఆధారంగా 'శాశ్వత సభ్యత్వం' కట్టబెట్టిన ఐదు దేశాలతోనే భద్రతా మండలి వ్యవహారాలను కొనసాగిస్తూ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా, నూటనలభై కోట్లపై చిలుకు జనాభాతో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతున్న భారతదేశానికి ఇంకాప్రాతినిధ్యం కల్పించకపోవడం అత్యంత ఆక్షేపణీయం. 1950లో అమెరికా, 1955లో భారత్‌కు ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వజూపగా అప్పటి ప్రధాని నెహ్రూ అందుకు నిరాకరించి భారత్‌కు పక్కలో బల్లెంలా నిరంతరం కాలు దువ్వే చైనాకు శాశ్వత సభ్యత్వం కట్టబెట్టేలా సహకరించారన్న అంశం అప్పుడప్పుడు చర్చకు రావడం మనకు తెలుసు. 1986 రాజీవ్ గాంధీ, భారతదేశాన్ని అణ్వాయుధ దేశంగా మార్చిన తర్వాత వాజ్‌పేయిలు ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీసమావేశాల్లో లేవనెత్తినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. యుఎన్ చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతి భద్రతలను పరిరక్షించాల్సి న బాధ్యత ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి భుజస్కంధాలపై ఉంది. మండలిలోని ప్రతిసభ్య దేశానికి ఒక ఓటు ఉంటుంది. చార్టర్ ప్రకారం అన్ని సభ్య దేశాలు కౌన్సిల్ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. అంతర్జాతీయంగా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు వాటి ఉనికిని గుర్తించడంలో భద్రతామండలి ఎల్లప్పుడూ ముందుం




టుంది. ఇరుపక్షాలను గుర్తించి శాంతియుత మార్గాల ద్వారా సమస్య పరిష్కరించుకునేందుకు సిఫార్సులను అందిస్తుంది. పరిస్థితులు విషమించిన సందర్భాలలో శాంతి పునరుద్ధరణకు భద్రతామండలి ఆంక్షలు విధించడంతోపాటు అవసరమైతే తన నేతృత్వంలో పనిచేసే శాంతి భద్రతా బలగాలను వినియోగించి విధ్వంసాన్ని అరికట్టవచ్చు. అయితే అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే ప్రాథమిక బాధ్యతతో ఏర్పాటైన భద్రతా మండలి సమర్థతపై సంవత్సరంపైగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పాలస్తీనా స్వయం ప్రతిపత్తి కోసం ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గాజాలో జరుగుతున్న యుద్ధం, లెబనాన్ స్థావరంగా ఇజ్రాయిల్‌పై జరుగుతున్న హెజ్బుల్లా తీవ్రవాద దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు, యెమెన్‌లోని హౌతి తీవ్రవాదులు సూయెజ్ కాలువగుండా ప్రయాణించే సరుకు రవాణానౌకలపై చేస్తున్న దాడులను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి వైఫల్యం చెందడం, నానాటికీ తీవ్రమవుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చేపట్టాల్సి న కార్యాచరణపై ప్రపంచ దేశాలను ఏకతాటిపై తీసుకురావడంలో చొరవ చూపకపోవడం నేపథ్యంలో సందేహాలు పెల్లుబుకుతున్నాయి. ఏప్రిల్ 2023 నాటికి 120సభ్యదేశాల నుండి 97వేల కంటే ఎక్కువమందిసిబ్బంది ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలకు సేవలందిస్తుండగా గత 70 సంవత్సరాలలో భారతదేశం రెండులక్షల సైనిక, పోలీసు సిబ్బందిని అందించింది. నవంబర్ 30, 2023 నాటికి 6,247మంది సిబ్బందితో నేపాల్, 6,197 మంది సైనికులతో బంగ్లాదేశ్ తరువాత 6,073 మంది సిబ్బందితో ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక ప్రయత్నాలకు అత్యధిక దళాల సహకారాన్ని అందించిన మూడవ దేశంగా భారత్ నిలిచింది. 1948 నుండి ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 71 శాంతి పరిరక్షక కార్యకలాపాలకుగాను49లో భారత దళాలు పాల్గొనడం భారత చిత్తశుద్ధికి నిదర్శనం. ఇదిలావుండే 2019లో చైనాలో ఉనికిలోకి వచ్చిన కరోనా వైరస్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేయడంతోపాటు లక్షలాది మందిని పొట్టనబెట్టుకుని ప్రపంచాన్నేవల్లకాడుగా మార్చిన సందర్భంలో సైతం నిర్లిప్త ధోరణి ప్రదర్శించడం, వివిధ దేశాలలో కొనసాగుతున్న విధ్వంసాలను అరికట్టడంలో విఫలం చెందడంపై ఐక్యరాజ్యసమితికి ప్రతి సంవత్సరం తాను చెల్లించే సొమ్ములో యాభైశాతం కోత విధించడంతోపాటు తన బలగాలలో సైతం యాభైశాతం కోత విధించింది. జపాన్ కొత్త విదేశాంగ మంత్రిగా నియమించబడిన యోకో కమికావాతో సహా జి4 (భారతదేశం, జర్మనీ, జపాన్, బ్రెజిల్) విదేశాంగ మంత్రుల సమావేశం న్యూయార్క్‌లో సెప్టెంబర్ 21, 2023న న్యూయార్క్‌లో జరిగింది. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వంకోసం పరస్పరం సహకరించుకుంటున్న ఈదేశాలు సమావేశం తరువాత చేసిన సంయుక్త ప్రకటనలో సమకాలీన భౌగోళిక రాజకీయవాస్తవాలను మెరుగ్గా ప్రతిబింబించేలా భద్రతామండలి శాశ్వత, అశాశ్వత సభ్యుల సంఖ్యను పెంచడంతోపాటు సమగ్రసంస్కరణలను చేపట్టాల్సి న తక్షణ తరుణం ఆసన్నమైందని ప్రకటించాయి. నిర్ణీత కాల వ్యవధిలో కచ్చితమైన ఫలితాలను సాధించేలక్ష్యంతో రాబోయే జనరల్ అసెంబ్లీలో సమస్యను లేవనెత్తడమేకాక దాని పరిష్కారానికి కూడా కట్టుబడి ఉన్నామని ప్రకటించడం గమనార్హం. 2025లో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాలను వేదికగా చేసుకుని సంస్కరణల ఆచరణ కోసం నిర్దిష్ట చర్యలు రూపొందించేలా జి4 దేశాలు అంతర్ప్రభుత్వ చర్యలను వినియోగించుకోవాలని కమికావా అన్నారు. భద్రతా మండలి శాశ్వత సభ్యుల సంఖ్య 1965 నుండి నేటివరకు విస్తరించబడకపోగా మనదేశ ప్రయత్నాలకు చైనా ఎప్పటికప్పుడు మోకాలడ్డుతోంది. అణుశక్తిగా విస్తరిస్తున్న భారత్‌కు శాశ్వత సభ్యత్వంద్వారా ఉపఖండంలో భౌగోళిక రాజకీయాలలో లబ్ధిచేకూరుతుందని చైనా, దాని మిత్రదేశమైన పాకిస్థాన్‌లు భావించడం, ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనాకల్లోలం తరువాతకూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్, అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగాఅత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుదైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమే కాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది. •

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.


షేక్‌స్పియర్

మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.


జేన్‌పోర్టర్

# ప్రజావాక్కు



### త్వరగా పరిష్కరించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే వారంలోఒక్కరోజు మాత్రమే అవకాశం ఉండడంతో రైతులు, ప్రజలు వారికున్న వినతులను అధికారులకు తెలియచేయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. వీరు ఇచ్చిన దరఖాస్తులను తీసుకుని సంబంధిత అధికారులు త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. కావునా అధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను స్వీకరించి త్వరగా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారందరికీ అధికారులు మంచినీటి సౌకర్యాలు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలి.

-వై.శ్రీలేఖరెడ్డి, హైదరాబాద్

### అగ్రదేశం మానవత్వం

**గాజాలో** పౌరుల ఆకలి ఆక్రందనలు, పసిపిల్లల ఆకలిఏడుపుల మధ్య అగ్రదేశం అమెరికా మానత్వం చూపింది. సి-130సైనిక రవాణా విమానంద్వారా ఆహార పొట్లాలు జారవిడిచింది. ఈపొట్లాల కోసం జనంఎగబడటం చూస్తే గుండె తరుక్కుపోతుంది. అందరికీ ఆహారం అందివ్వటమే లక్ష్యంగా అమెరికా నిర్ణయించింది. అందుకే మారుమూల ప్రాంతాలకు సైతంచాలా సులువుగాపోయేసి-130 విమానాలు ఉపయోగిస్తోంది. ఎవరూ ఆకలితో చనిపోకూడదు అనే విధంగా అమెరికా భారీ స్థాయిలో ఆహార పొట్లాలు జారవిడుస్తోంది. ఇది కొంచెంఉపశమనం కలిగించే చర్య అని భావించవచ్చు. మొత్తానికి ఇజ్రాయెల్ కాల్పులు జరుపకుంటే మేలు.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### ప్రత్యామ్నాయం చూపాలి

**ప్లాస్టిక్** మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేలకాలుష్యం జరిగి భూగర్భ జలాలు విషపూరితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వలన జరిగే హానిని ప్రభుత్వం, అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యా మ్నాయాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

-ఎన్.అభిజిత్, హైదరాబాద్

### ఓటుకి నోటు నేరమే

**సుప్రీంకోర్టు** చట్ట సభల్లో సభ్యుల ప్రవర్తనపై కీలక తీర్పు వెలువరించింది. చట్టసభల్లో లంచం తీసుకొని ప్రశ్నలు వేయడం, ఓటు వేయడం లాంటి పనులు నేరం కిందకు వస్తాయని, ఈ విషయంలో ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు చట్టం నుండి ఎలాంటి మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పింది. సభ్యులకు పార్లమెంట్ కల్పిస్తున్న ప్రత్యేక రక్షణలు వారిని అవినీతి సంబంధిత కేసుల నుండి రక్షించడానికి ఉద్దేశించినవి కావంటూ తెలిపింది. చట్టసభల్లో భయమూ, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగ సభ్యులకు ప్రత్యేక రక్షణ కల్పించడం జరిగింది. ఆహక్కుని అన్వయించి కొన్ని అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన ఉదంతాలు అప్పుడప్పుడూ వెలుగు చూస్తున్నాయి. అందులో ముఖ్యమైనది లంచం తీసుకొని ప్రశ్నలు అడగడం. లేదా ముడుపులుతీసుకొని ఓటువేయడం. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా ఈ ధోరణి పెరగడానికి ఒక కారణం.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### రక్షణ ఏదీ?

**నేడు** ఇటు రాష్ట్రంలోనూ అటు దేశంలోనూ మహిళలకు రక్షణ లేకుండాపోయింది. దేశం నలుమూలలా ప్రతినిత్యం మహిళలు ముఖ్యంగా యువతులు బాలికలు కామాంధుల చేతుల్లో బలైపోతున్నారు. వరకట్న వేధింపులకు గురిచేసి ఎంతోమంది మహిళల చావులను, ఆత్మహత్యలుగా మార్చేస్తున్నారు. చట్టాలు ఎన్నివస్తే మాత్రం ఏమిలాభం? రాజకీయనాయకులు కొమ్ము కాయడం వల్ల నిందితులకు సరైన శిక్షపడకుండా తప్పించుకు తిరుగుతూ మరెన్నో దారుణలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు, న్యాయస్థానాలు మహిళలకు రక్షణ కల్పించే దిశగా అడుగులు ముందుకు వేయాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### గురుకులాల్లో పోస్టులు భర్తీ చేయాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలో ట్రైనీడ్ గ్రాడ్యుయేట్ టీచర్స్, పోస్టుగ్రాడ్యుయేట్‌టీచర్స్, లాంటి అన్నిపోస్టులకు అభ్యర్థులను ఎస్సీ, ఎస్టీ బిసిమైనారిటీ మహిళలు అన్ని కేటగిరిలుగా విభజించడం జరిగింది. కానీ కేవలం వికలాంగులపై వివక్షతతో అన్ని సబ్జెక్టుల వికలాంగుల పోస్టుల ఫలితాలను మాత్రం ఇంతవరకు ఇవ్వకపోవడం బాధాకరం. అన్ని రకాలైన బోధన ఉద్యోగాలను భర్తీ చేయ డం జరిగింది. కానీ వికలాంగుల సెలక్షన్ లిస్టు విడుదల కాలేదు.

-రాపాక రవీందర్, జనగామ

# ఒకటవ తరగతికి ఆరేళ్ల నిబంధన అమలయ్యేనా?

గడప రఘుపతిరావు

ఆరేళ్లు నిండిన వారికే ఒకటో తరగతిలో అడ్మిషన్స్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, కేంద్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 2024-25 విద్యాసంవత్సరం నుండి గ్రేడ్-1 లేదా ఒకటవ తరగతిలో అడ్మిషన్స్ పొందాలంటే చిన్నారులు తప్పని సరిగా ఆరుసంవత్సరాలు నిండిఉండాలని, అలాంటి వారికే అడ్మిషన్ ఇవ్వాలని పేర్కొంది. నూతన విద్యావిధానం, విద్యాహక్కు చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో ప్రీస్కూల్ విద్యార్థులకు తగిన విధంగా బోధించే టీచర్లను తయారు చేయడానికి వీలుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా కోర్సును రూపొందించాలి. ఈ కోర్సును ఎస్‌సీఈఆర్‌టీ, డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌ల (డైట్) ద్వారా అమల్లోకి తీసుకురావాలని కేంద్రం సూచించింది. ఇప్పుడున్న 10+2 (10వ తరగతి+ ఇంటర్ విద్య) విధానం నుంచి జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం 5+3+3+4కు మారాలని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలకు కేంద్రంసూచిస్తోంది. మూడు నుంచి 8 సంవత్సరాల వయసు వరకు మొదటి స్టేజ్ ఉండాలని, దీనిలో మూడేళ్ల ప్రీ- స్కూల్, 1వ, 2వ తరగతులు ఉండాలని, 8 నుంచి 11 సంవ త్సరాల వయసు వరకు రెండవ స్టేజ్ 3 మూడు నుంచి 5వ తరగతి ఉండాలని సూచించింది. 11 నుంచి 14 సంవత్సరాల వయసు వరకు మూడవ స్టేజ్ 6 నుంచి 8వ తరగతులు, 14 నుంచి 18 సంవత్సరాల వయసు వరకు నాల్గవ స్టేజ్ 9నుంచి12వ తరగతి వరకు ఉండాలని నూతన విద్యావిధానం సూచిస్తుంది. ఒకటవ తరగతిలో ప్రవేశం పొందగోరు పిల్లలకు ప్రారంభ దశలో



విద్యాభ్యాసాన్ని మెరుగుపరచడం జాతీయ విద్యావిధానం 2020లో కీలకమైన విషయంగా ఉంది. కొత్త విద్యా విధానం ప్రకారం పిల్లలు అభ్యసించే ప్రీ-సూల్ విద్యా భ్యాసం కూడా అధికారిక లెక్కల్లోకి వస్తుంది. పిల్లలందరూ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ పొందాలన్న లక్ష్యంతోనే 1వ తరగతికి ఆరేళ్లు నిండాలన్న నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఎన్‌జీవోలు నిర్వహించే ప్రీ స్కూళ్లలో వేటిలోనైనా మూడేళ్లపాటు పిల్లలు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను కచ్చితంగా పొందాలని కేంద్రం భావిస్తోంది. దీంతో పునాది బలంగా ఉంటుందని చెబుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, రాజస్థాన్, ఒడిశా, తమిళనాడు లాంటి కొన్ని రాష్ట్రాల్లో 1వ తరగతి అడ్మిషన్‌కు కనీసం పిల్లలకు ఐదుసంవత్సరాలు ఉండాలని, కర్ణాటక, గోవాలో ఐదు సంవత్సరాల 10నెలలుగా ఉండాలనే నిబంధనలు పాటిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ ఆరేళ్ల నిబంధన ఉంది. కేంద్రప్రభుత్వ సూచనల ప్రకారం ఈ రాష్ట్రాలు ఒకటో తరగతి అడ్మిషన్లకు కనీస వయసును ఆరు సంవత్సరాలకు పెంచాల్సి ఉంది. మరి ఈ రాష్ట్రాల్లో ఎప్పుడు అమల్లోకి తెస్తాయో చూడాలి. భారత జాతీయ విద్యావిధానం 2020ను భారత కేంద్ర మంత్రివర్గం 29 జులై 2020న ఆమోదించింది. ఈ విధానం ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అలాగే గ్రామీణ, పట్టణ భారతదేశంలోని వృత్తిపరమైన శిక్షణకు సంబంధించిన సమగ్ర నివేదిక. ఈ విధానం 2030 నాటికి భారతదేశ విద్యావ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని అమలుపై రాష్ట్రాలు, సంస్థలు, పాఠశాలలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. భారతదేశంలో విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉంది కాబట్టి దీని అమలుపై రాష్ట్రాలు కూడా బాధ్యత వహిస్తాయి. భారత దేశం అంతటా ఒకే వయస్సును కలిగి ఉండటానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లకు మార్చాలని కేంద్రం తెలంగాణ, ఇతర 14 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ 2024-25 విద్యాసంవత్సరంలో ఈ నిబంధన అమలు అవుతుందో లేదో చూడాలి. •

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేమా?

ఎం.చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్రప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ విడుదల చేసిన నివేదిక ఇదేవిషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24 శాతం పెరిగినట్టు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018నుండి 2020 వరకు 9,140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60 శాతం పెరిగాయి. 2014 నుంచి 2017వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ 2020లో ఈ సంఖ్య ఆకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్య. 2014 నుంచి నిరుద్యోగ సమస్య రికార్డుస్థాయిలో పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చినా ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ



పార్టీకి ఓట్లు వేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44 శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్లపాటు ఇదేవిధంగా నత్తనడకన కొనసాగింది. 2019 కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థగా తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్ సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02 శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం192దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నేపాల్ 143 ర్యాంక్, పాకిస్థాన్ 161వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వస్థానంలోను, బంగ్లాదేశ్ 129వస్థానాల్లో ఉండి మనకంటే ఎంతో బెటర్‌గా ఉన్నాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక 2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. నిరుద్యోగుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో రోజుకుపదిమంది నిరుద్యోగులు బలవన్మరణం చెందుతున్నారు. దేశంలో ప్రతిరోజు సంఘటన పదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కేంద్రం లోక్‌సభలో వెల్లడించింది. 2020 మార్చి 1 నాటికి ప్రభుత్వం శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి1నాటికి 6,83, 823ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10, 153 ఖాళీలున్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌ల ఆధ్వర్యంలో 2018-19 నుంచి 2020-21 వరకు 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దాని కోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి బతకడానికి బలంగా తయారు కావాలి. నిరాశ, నిస్పృహలో ఉన్న యువత ఎన్నిఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

7-3pg5exHNWMJQE.qxd:7-3pg5exHNWMJQE.qxd 1/1/02 6:07 AM Page 1



# దేశంలోనే తొలిసారి మత్స్యకారుల రాజకీయ పార్టీ

## తమిళనాడులో ఎన్ఎంకె పేరుతో ప్రారంభం

### తడ జాలర్ల నేతకు స్థానం



తమిళనాడులో ప్రారంభమైన మత్స్యకారుల పార్టీ ఎన్ఎంకె

**తడ, మార్చి 6 ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే మత్స్యకారుల ఆధ్వర్యంలో ఒక రాజకీయ పార్టీ బుధవారం ప్రారంభించారు. తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లలో జాలర్ల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపిన నాయకులు కలిసి నైదల్ మక్కల్ కచ్చి (ఎన్ఎంకె) పేరుతో ఆ రాజ కీయ పార్టీ ప్రారంభమైంది. చెన్నైలోని కాశీమేడు ఫిషింగ్ హార్బర్ వద్ద పార్టీ పేరును ప్రకటిం చారు. దీనికి అధ్యక్షులుగా తమిళనాడులో 40 ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న కు.భారతిని ఎన్ను కున్నారు. 32 మంది ముఖ్య కమిటీలో తిరుపతి జిల్లా తడ మండలం పూడికుప్పానికి చెందిన ఆర్.శివాజీ కూడా ఉన్నారు. సుమారు 400 మంది ఈ పార్టీ ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమిళ నాడులో 12 శాతం, ఏపీలో 13 శాతం ఉన్న మత్స్యకారులకు వారి జనాభా ప్రాతిపదికన ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా చట్టసభలలో ఎన్నికలకు సీట్లు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు పేర్కొ న్నారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని, 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోందని చెప్పారు. ఇప్పటికే ఫిష్‌కాన్ సంప్రదాయ మత్స్యకార సంఘం, సముద్రతీర మత్స్యకారుల సంఘం, పులికాట్ జాలర్ల సంఘం వంటి పేర్లతో మత్స్య కారులు తమ సమస్యల కోసం ఆందోళనలు జరుపుతున్నారు. అయితే ఒక రాజకీయ పార్టీని తొలిసారిగా వారు స్థాపించుకున్నారు. సముద్ర తీరాలు, పులి కాట్ వంటి సరస్సు తీరాలతో పాటు వివిధ డ్యామ్‌లవద్ద నివాసాలు ఉండి మత్స్య సంప దను వేటాడి జీవించే వారు మత్స్యకా రులుగా ఉన్నారు. వీరిని తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామాల్లో పట్టపు వారుగాను, కృష్ణా, గుంటూరు వంటి జిల్లాలలో పల్లెకాపులుగాను, విజయ నగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంతీరప్రాంతాల్లో ఉన్న వారిని జాలరిగాను, విజయవాడ, శ్రీశైలం తదితర డ్యామ్‌ల పక్కన ఉన్నవారిని గంగ పుత్రులుగాను, రాయలసీమ జిల్లాలలో బెస్త లుగా పేర్కొంటున్నారు. అదేవిధంగా తమిళ నాడు, పాండిచ్చేరి తదితర సముద్ర తీర గ్రామాల మత్స్యకారులు సైతం కొన్ని వేల మంది ఉన్నారు. వీరంతా సంఘటితమై తమ హక్కులు కాపాడుకునే దిశలో పటిష్టంగా రాజకీయ పార్టీ వ్యవహరిస్తుందని ఎన్ఎంకె పార్టీ అధ్యక్షుడు కు.భారతి స్పష్టం చేశారు.



## సిలిండర్లు పేలి ఐదుగురు సజీవదహనం

**లక్నో, మార్చి 6:** హతా హర్షురత్ సాహెబ్ వార్డులోని ఇంట్లో రెండు సిలిండర్లు పేలడంతో ఐదుగురు వ్యక్తులు సజీవ దహనం కాగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాకోరి పట్టణంలోని హాజరత్ సాహెబ్ వార్డులో ఈ ప్రమాదంజరిగింది. ఎసిపి షకీల్ అహ్మద్ మాట్లా డుతూ ఇంట్లో వివాహ వార్షికోత్స వం జరుగుతు న్నదని, ఆదే సమయంలో ఈప్రమాదం జరిగిం దన్నారు. ముషీర్, ఆతనిభార్య హసన్‌భానో, బావమరిది అంజద్, ఇద్దరు కుమార్తెలు ఉమా, హినా, మేనకోడలు రైయా, కుమార్తె బబ్లు మరికొందరు ఆసమయంలో ఇంట్లోనే ఉన్నారన్నారు. విద్యుదా ఘాతం వల్లనే పక్కనే ఉంచిన సిలిండర్లుపేలినట్లు గుర్తించామన్నారు. ఇంటిపైకప్పు సైతం కూలిపో యిందని, మరో నలుగురు తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక వాహనాలు ఆప్రాంతానికి రప్పించామని, మంటలను ఆర్పివేసినా ఐదుగురు మంటల్లో ఆహుతి అయ్యారని పోలీసులు తెలిపారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-03-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2GOL5985243, 6286117, 6355034, 6394044, 6403740, 6414314, 6415024, 6424724. అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL6282534. అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL6351171, 6448063, 6470770, 6471490, 6490208, 6498097. భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL6273623, 6367860, 6489650. చీరాల - సంత బజార్; P6R9SGL6334320, 6403817, 6403514, 6479258. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL6092815, 6275156, 6285941, 6290760, 6309281, 6309438, 6343935, 6416531, 6446040, 6446487, 6507889. విజయవాడ - భవానీపురం; PMB1SGL5742757; 5826254, 5825980, 5830306, 5830255, 6006244, 6127275, 6240047, 6392514, 6444531, 6443174, 6473204, 6512141. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL6286599, 6286432, 6286394, 6295521, 6323253, 6346818, 6368121, 6373606, 6401531, 6404238, 6412519, 6415132, 6423619, 6437367. (16-03-24) గాజువాక; P5N7GOL5498224, 5746950, 6414301. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL6411931. గుంటూర్ - కొత్తపేట; P73FSGL6435584, 6435730, 6435461, 6491129. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL6305668, 6316081, 6332557, 6353443, 6352908, 6358720, 6390565, 6402289, 6411671, 6423308, 6425887, 6423122, 6435874, 6433540, 6437553, 6451893, 6498947, 6508853. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL6374276, 6444664, 6489251, 6513221. (18-03-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL6351505, 6366541, 6412412, 6498066, 6507868. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL6323105, 6323058, 6361525, 6360362, 6375939, 6375634, 6445573, 6445781. నెల్లూరు; P468SGL6446882. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19IGOL6334145, 6407330, 6433139, 6436316, 6453052, 6453014, 6453259, 6490971. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL6333083, 6332912, 6414721, 6480029, 6498871, 6510429, 6510202, 6510617. వైజాగ్; P408GOL6013875, 6085192, 6139091, 6351753, 6351779, 6351997, 6352098, 6361489, 6360513, 6385814, 6382627, 6393580, 6393061, 6393681, 6393584, 6393705, 6405163, 6427788, 6442644, 6445043, 6470248, 6471233, 6501276, 6501564. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL6188342, 6277150, 6351714, 6378821, 6433833, 6436690. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL6413415. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL6278799, 6336296, 6351259, 6393834, 6428509. (19-03-24) విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL6480297, 6480226. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL5875942, 6402382, 6414380, 6415064, 6492899. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL6368552, 6453452. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL5967298, 6354296, 6359376, 6479830, 6511505. వైజాగ్ - గోపాలపట్నం; PB91GOL5780592, 5782967, 5782609, 5887527, 6094881, 6216149, 6216103, 6282473, 6319123, 6323349, 6323561, 6328120, 6374028, 6373972, 6374098, 6414373, 6435359, 6498851. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58GOL5896193, 6359224, 6425416. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL6318028, 6392402, 6393322, 6416328, 6438894, 6435362, 6442980. (20-03-24) రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL6297894, 6305209, 6326554, 6375264, 6383599. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL6383328, 6422645, 6436451. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525GOL6059510, 6354356, 6443193. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL6385585, 6392679, 6499157, 6509443. శృంగవరపు - కోట; P25WSGL6197322, 6332829, 6366911, 6500093, 6499250. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL6336348, 6346330, 6386379, 6404259, 6437267, 6445246, 6491789, 6491628, 6512119. (21-03-24) తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5GOL6314084, 6432675. తణుకు; P6I4SGL6282814, 6325647, 6490585. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL6384781, 6498742. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL6191359, 6375164, 6386214, 6446318, 6446027. తిరుపతి - ఆర్సీ రోడ్; PNB2SGL6158994, 6373906. తిరుపతి - తిలక్ రోడ్; PMB9GOL5515849. (22-03-24) విజయవాడ - మోఘల్‌రాజ్‌పురం; P409GOL5342171, 5556374, 5637523, 5955527, 6052791, 6247314, 6377922, 6451779, 6470384. విజయవాడ - రామవరపాడు; PMB5SGL5896544, 6444465. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL5860471. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL6276935, 6297094, 6317200, 6325324, 6335896, 6358488, 6391719, 6393739, 6394005, 6394151, 6394050, 6404329, 6404230, 6412346, 6426819, 6436931, 6432812, 6452173, 6511322. వైజాగ్ - మధురవాడ; PI93SGL6268268, 6324061, 6448529. వెజాగ్ - మర్రిపాలెం; PI94SGL6358852, 6442659, 6442968, 6480378. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL6296498, 6299689, 6308361, 6385009, 6414408, 6424967, 6424212, 6424748, 6437099. (23-03-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL6305985, 6306236, 6382648. ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; P566SGL6299522, 6306815, 6390699, 6509020. గుడివాడ; P563SGL6282590, 6377653, 6374453, 6392074, 6437222, 6499495, 6499359. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9GOL6413567. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL6470168, 6492493, 6502481. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8GOL6106320, 6316007, 6326879, 6473121. (25-03-24) తిరుపతి; P442GOL5790638, 6502187. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL5600906, 5954349, 6062026, 6068018, 6247374, 6351544, 6366055, 6365751, 6365689, 6369821, 6435121, 6504431, 6504660, 6504350, 6504568, 6504732. వైజాగ్ - పాత గాజువాక; PB47GOL5253960, 5262573, 6337785, 6337962, 6366383, 6366014, 6368422, 6437883, 6443384, 6498506. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL6121300, 6305391, 6366750, 6376386, 6437510, 6438602, 6489195. వైజాగ్ - పెందుర్తి; PI92GOL5429679, 5447592, 5477039, 5599926, 5789608, 5845294, 5957773, 5964481, 5985812, 6017615, 6028028, 6177739, 6206364, 6237241, 6238001, 6237426, 6284442, 6291402, 6323945, 6335651, 6365627, 6365811, 6374921, 6393137, 6414421, 6418168, 6428206, 6427258, 6422819, 6433260, 6433323, 6443822, 6481587, 6498862, 6510993, 6512128, 6507834. వెజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL6147773; 6177842, 6327551, 6360908, 6393432, 6422861, 6436736, 6470678, 6470853, 6470777, 6490980, 6510698. (26-03-24) ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL6156948, 6295225, 6325909, 6386636, 6445790. పీలేరు - కడప రోడ్; P6U9SGL6472051. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04GOL5954210, 6322953, 6368768, 6384261, 6412181, 6470909, 6480773. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470GOL5683405, 5754598, 5754711, 5831169, 6023099, 6106770, 6242280, 6251307, 6251120, 6274904, 6295497, 6323814, 6325461, 6386607, 6390954, 6402992, 6403131, 6427076, 6446157, 6448267, 6446344, 6472192, 6472332, 6473426, 6490741.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్




## అమేథీ నుంచే లోక్‌సభ బరిలో రాహుల్ గాంధీ!

**ఉత్తరప్రదేశ్, మార్చి 6:** రాబోయే లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజ కీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే బీజేపీ బిజెపి 195 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయగా. ఇండియా కూటమి సీట్ల విషయంలో చర్చలు జరుపు తోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ అమేథీ లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీ చేయడం దాదాపు ఖరా రైంది. అయితే గత కొన్ని రోజులు ఉంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అమేథీ నుంచి పోటీ చేస్తే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కూడా ఆమెథీ నుంచి పోటీ చేస్తుంది. కాగా, ఆమేథీ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట.1967లో ఆస్థానం ఏర్పడినప్పటి నుంచి 2019దాకా కాంగ్రెస్ అభ్యర్థులే అక్కడ విజయం సాధిస్తూ వచ్చారు. సంజయ్ గాంధీ రెండు సార్లు, రాజీవ్ గాంధీ మూడు సార్లు, సోనియా గాంధీ ఒకసారి పోటీ చేస్తూ గెలిచారు. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అయితే 2014 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ ఓటమి పాలయ్యారు ఇప్పుడు 2024లో రాహుల్ ఇక్కడి నుంచి బరిలోకి దిగితే పోటీ రసవత్తరంగా ఉండబోతోంది.

## యూరప్ దేశాలను వణికిస్తున్న పారెట్ ఫీవర్



**డెన్మార్క్, మార్చి 6:** యూరప్ దేశాల్లో నివసించే వారిపై పారెట్ ఫీవర్ తీవ్ర ప్రభావం చూపు తోంది. 2023 ప్రారంభంలో విధ్వంసం సృష్టిం చిన ఈ వ్యాధి, ఇప్పుడు 2024 ప్రారంభంలో ఐదుగురి ప్రాణాలను బలిగొంది. గత యేడాది ఆస్ట్రియాలో 14 పారెట్ ఫీవర్ కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో నాలుగు కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి 27 నాటికి డెన్మార్క్‌లో ఈ అంటువ్యాధికి సంబంధించిన 23 కేసులో నిర్ధారింతమయ్యా యని ప్రపంచ ఆరోగ్య సంస్థవెల్లడించింది. డెన్మార్క్‌లో ఒక వ్యక్తిలో ఈ వ్యాధి కనిపించింది. ఈ యేడాది ఇప్పటికే జర్మనీలో ఐదు కేసులు నమోద య్యాయి. యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం పెంపుడు జంతువులు లేదా అడవి పక్షు లతో అనుబంధం కలిగిన వారే అధికంగా ఈ వ్యాధి బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

## ల్యాండింగ్‌లో కూలిపోయిన ట్రైనర్ విమానం

### ట్రైనీ పైలట్‌కు తీవ్ర గాయాలు

**గుణ(ఎంపి), మార్చి 6:** మధ్యప్రదేశ్‌లోని గుణ ప్రాంతంలో ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజన్ లోపంతో కుప్పకూలిపోయింది. దీనితో శిక్షణ పొందుతున్న పైలట్ తీవ్ర గాయాలపాలయింది. నీముచ్‌నుంచి బయలుదేరిన ఈ విమానం గుణప్రాంతంలో కూలిపోయింది. చైమ్స్ ఏవియేషన్ అకాడమి విద్యార్థిని అయిన పైలట్ గుణ ఏరోడ్రోమ్‌లో అత్యవసర ల్యాండింగ్‌కోసం ప్రయత్నించింది.
అయితే ఇంజన్‌లోపం ఉందని తక్షణమే దిగిపోవాల్సిన అవసరం వచ్చిందని కూడా పైలట్ సంకేతలాచ్చింది. ల్యాండింగ్ అవుతున్న సందర్భంలోనే విమానం కూలిపోయిందని అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన పైలట్‌ను గుణలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు.

# నిందితుడి ఆచూకీ చెప్తే రూ. 10 లక్షల రివార్డు: ఎన్ఐఎ

### రామేశ్వరం కెఫే పేలుడు కేసు







**బెంగళూరు, మార్చి 6:** బెంగళూరు కేఫ్ బాంబు పేలుడు కేసులో ఎన్ఐఎ దర్యాప్తు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా బుధవారం కీలక ప్రకటన చేసింది. నిందితుడి ఫొటోను విడుదల చేసిన అధికా రులు.. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్‌చేసింది. సమాచారం చెప్పినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.మార్చి 1న బెంగళూరులోని రామేశ్వరం కేఫేలో పేలుడు ఘటన యావత్ దేశాన్ని కలవర పెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ -ఎన్ఐఎకు అప్ప గిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు.
నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు, బాంబు అమర్చిన తరువాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సిసిటివి దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు.
కెఫేలో అనుమాన స్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడ పెట్టి హడావుడిగా వెళ్లిన నిందితుడి సిసి కెమెరా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ఇందు కోసం ఐదు కిలోమీటర్ల పరిధిలోని 300 సిసి కెమెరాల చిత్రాలను విశ్లేషించారు. తెల్లటోపీ ధరించిన వ్యక్తి సంచి ఉంచే వేళ చేతికి గ్లవ్స్ ధరించి ఉన్నట్లుగా గుర్తించారు. వైట్‌ఫీల్ -కుందేనహళ్లి మధ్య బిఎంటిసి బస్సులో ప్రయాణించిన సిఎంఆర్‌టి బస్టాప్‌లో దిగి కేఫేకు వచ్చాడని తేలింది.

# ఢిల్లీ సరిహద్దుల్లోకి తరలివస్తున్న రైతులు

## డిమాండ్ల సాధనకోసం మళ్లీ నిరవధిక ఆందోళన

### భద్రత కట్టుదిట్టం-పారామిలిటరీ దళాల మోహరింపు



**న్యూఢిల్లీ, మార్చి 6:** ఢిల్లీసరిహద్దుల్లో రైతులు తమ ఆందోళనను తీవ్రతరంచేసారు. గిట్టుబాటుధరకు చట్టభద్ధత కల్పించడంలోను, ఆందోళనల్లో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవడంలోకానీ, రైతులపై నమోదుచేసిన కేసులను ఎత్తివేయాలన్న డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడం, దీక్షలుచేపట్టిన మలివిడత ఆందోళ నల్లో కూడా ఇద్దరు రైతులు చనిపోవడం, ప్రభుత్వంనుంచి కనీస స్పందన రాకపోవడం వంటి అంశాలపై రైతులు నిరవధిక ఆందోళ నకు పూనుకున్నారు. హర్యానా సరిహద్దుల్లోని సింఘు వద్దకు రైతులు పెద్దసంఖ్యలో చేరుకుంటున్నారు. టిక్రి, సింఘు, ఘాజీపూర్ సరిహద్దుల్లో భద్రతను పెంచుతున్న పోలీసులకు రైతుల ఆందోళన సవాల్‌గా మారింది. ప్రయాణీకులకోసం వాహనాలకోసం తాత్కా లికంగా బారికేడ్లను తొలగించామని, అయితే మళ్లీ అక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉత్పన్నం అవుతున్నదని పేర్కొన్నారు. రైతుల ఆందోళనల దృష్ట్యా సరిహద్దులన్నింటివద్ద కూడా పారామిలిటరీ సిబ్బందిని రప్పించారు. రైళ్లు, బస్సుల్లో కూడా రైతులు అక్కడకు చేరుకుంటుండటంతో పోలీసులకు భద్రత సవాల్‌గా మారింది. ఇప్పటికే ఢిల్లీసరిహద్దుల్లో సెక్షన్ 144ను అమలుచేస్తున్నారు. ఐఎస్‌బిటి, కాశ్మీరీగేట్, ఆనంద్‌విహార్, సారాయ్‌కాలే ఖాన్ గేట్లవద్ద మరింతగా బందోబస్తు ఏర్పాటుచేసారు.
కిసాన్ మజ్దూర్‌సభ, సంయుక్త కిసాన్‌మోర్చా రెండు సంఘాలు కూడా దేశవ్యాప్తంగా కిసాన్ ర్యాలీకి పిలుపునిచ్చాయి. అంతేకాకుండా దేశం లోని రైతులు రైతు సంఘాల నాయకులు ఢిల్లీకి రావాలనికోరారు. రైతునాయకులు సర్వాన్‌సింగ్ పంధేర్; జగ్‌జీత్‌షింగ్ ధల్లేవాల్‌లు ప్రస్తుతం ఈ ఆందోళనను పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 10వ తేదీ రెండు గంటలపాటు రైల్‌రోకో ఉద్యమాన్ని కూడా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సెక్యూరిటీ సిబ్బందికి, రైతులకు మధ్య జరిగిన ఘర్షణలో 21 ఏళ్ల యువరైతు మరణించాడు. దీనిపై కోపో ద్రిక్తులైన రైతులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని కన్నౌరి సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. ఇపుడు ఛలోఢిల్లీ మార్చ్‌తో రైతులందరూ ఢిల్లీ సరిహద్దుల్లోకి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

# అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తల వేతనాలు పెంపు

### ఎన్నికలముందు మమత కానుక

**కోల్‌కత్తా, మార్చి 6:** రాష్ట్రంలోపనిచేస్తున్న అంగన్‌వాడి, గుర్తింపుపొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త ఆశా వర్కర్లకు జీతాలను పెంచుతున్నట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ప్రస్తుతం ఆరువేల రూపాయలు వేతనం పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మరో 500 రూపాయలు అదనంగా పొందుతారని ప్రకటిం చారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు మమతా బెనర్జీ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమంపై ఫోకస్ పెంచారన డానికి ఈ వేతనాల పెంపు కూడా ఒకటి అని చెప్పాలి.
అలాగే ఆశా అంగన్‌వాడి సామాజిక ఆరోగ్యకార్యకర్తల వేతనాలుకూడా ఏప్రిల్‌నుంచి 750 రూపాయలు పెరుగుతాయనిప్రకటించారు. సమాజంలో ఎంతో విశిష్ట సేవలందిస్తున్న వారి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ప్రభు త్వానికి వారు ఎంతో మద్దతిస్తున్నారని మమతా బెనర్జీ వెల్లడించారు.

# 'సూపర్ ట్యూజ్‌డే' ప్రైమరీల్లో బైడెన్, ట్రంప్ హవా





**వాషింగ్టన్, మార్చి 6:** అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఈ మేరకు తాజాగా జరిగిన ఆయా పార్టీల ప్రైమరీల్లో ఇరువురు భారీ గెలుపును నమోదు చేశారు. 'సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల' పేరిట మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెరిటరీలో ప్రైమరీ లేదా కాకస్ ఎన్నికలు జరిగాయి. రిపబ్లికన్ పార్టీలో డొనాల్డ్ ట్రంప్ ఒక్క వెర్మొంట్ మినహా అన్ని రాష్ట్రాల్లో గెలుపొందారు. వెర్మొంట్‌లో ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీ విజయం సాధించారు. తాజా ఫలితాల నేపథ్యంలో ఆమె పోటీ నుంచి వైదొలగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు డెమొక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం జరిగిన దాదాపు అన్ని ప్రైమరీల్లో గెలుపొందినట్లు వెల్లడైంది. ఒక్క సమోవా టెరిటరీలో మాత్రం జేసన్ పామర్ చేతిలో ఆయన ఓడిపోయారు. అయితే లాంఛనంగా పార్టీ తరపున నామినేషన్ పొందడానికి ట్రంప్ ఈ నెల 12 వరకు, బైడెన్ 19 వరకు నిరీక్షించాల్సి ఉంది. రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి ఎంపిక కావడానికి 1,215 మంది ప్రతినిధుల మద్దతు కావాల్సి ఉంటుంది.
సూపర్ ట్యూస్‌డేకు ముందు హేలీ ఖాతాలో 43 మంది, ట్రంప్ ఖాతాలో 244 మంది ఉన్నారు. తాజా ఫలితాల తర్వాత తన మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ సరిహద్దులు భద్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. పరోక్షంగా అక్రమ వలసలపై విరుచుకుపడ్డారు. తాను మళ్లీ గెలిస్తే ఇంధన రంగంలో దేశాన్ని స్వయంసమృద్ధిగా మారుస్తానని హామీ ఇచ్చారు.
మరోవైపు బైడెన్ తన హయాంలో జరిగిన అభివృద్ధిని మద్దతుదారులకు వివరించారు. ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణం, మాదక ద్రవ్యాల నియంత్రణ, తుపాకీ విష సంస్కృతిని అరికట్టడం వంటి అంశాల్లో గణనీయ పురోగతి సాధించామని చెప్పారు. ట్రంప్ అధికారంలోకి వస్తే దేశ తిరిగి చీకటి రోజుల్లోకి జారుకుంటుందని పేర్కొన్నారు. ఆయన వల్ల అమెరికా ఉనికికి ముప్పు వాటిల్లినందునే నాలుగేళ్ల క్రితం తాను పోటీకి దిగాల్సి వచ్చిందని తెలిపారు.

7-3pg6exHMNWJQE.qxdo/p:7-3pg6exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1





రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు సభ్యులతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# మాజీ సైనికుల పిల్లలకు స్కాలర్‌షిప్ మొత్తాలు పెంపు

## మాజీ సైనికులకు ప్రయోజనాలు, వారి పిల్లల సంక్షేమంపై అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంది : గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ సైనికులకు ప్రయోజనాలు,వారి పిల్లల సంక్షేమంపై అత్యంత బాధ్యతయుతంగా వ్యవహరించాల్సి ఉందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు.విజయవాడలో రాజ్‌భవన్‌లో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ సైనికుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు, అంగవైకల్యం గల మాజీ సైనికులకు చెల్లించే గ్రాంట్‌ను నూటికి నూరుశాతం చొప్పు పెంచే ప్రతిపాదనకు ఆమోదముద్ర లభించింది.ఈ పెంపు ప్రతిపాదనల వివరాలను సైనిక సంక్షేమ సంచాలకులు బ్రిగేడియర్ వి.వెంకటరెడ్డి బోర్డు సమావేశంలో వివరించారు.స్కాలర్‌షిప్పులను ఇంటర్‌కు రూ.2250లనుంచి రూ.8వేల వరకు,ప్రొఫిషియల్ కోర్సులకు,డిగ్రీకి రూ.3వేల నుంచి రూ.8వేల వరకు,పీజీ, బిటెక్/ ఎంబీబీఎస్ కోర్సులకు రూ.4వేల నుంచి రూ.ఆరు వేలకు, ఉన్నత చదువుల నిమిత్తం వసతి గృహాల్లో ఉన్న వారికి రూ.5వేల నుంచి రూ.10వేలకు,మాజీ సైనికు కుమార్తెల వివాహాల కోసం ఇచ్చే గ్రాంట్‌ను రూ.4వేల నుంచి రూ.25వేలకు, కులాంతర వివాహం చెసుకుంటే ఇచ్చే సాయాన్ని రూ.10వేల నుంచి రూ.25వేలకు,మాజీ సైనికుని దహన సంస్కారానికి ఇచ్చే గ్రాంట్‌ను రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచారు.ఇవే కాకుండా కొన్ని కొత్త పథకాలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, పాలకమండలి ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ రాకేశ్ మనోచ, ప్రత్యేక ఆహ్వానితులుగా పుణె సదరన్ కమాండ్ బ్రిగేడియర్ రోహిత్ మెహతా, కేంద్రీయ సైనిక్‌బోర్డు సంయుక్త సంచాలకుడు ఏకెధర్, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కుంభ ఆదినారాయణ తదితరలు సభ్యుల హోదాలో ఈ సమావేశంలో పాల్గొన్నారు.,ఏపీ నుంచి తెలంగాణా వేరుపడిన తరువాత జరిగిన బోర్డు తొలిసమావేశ:లో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అబ్దుల్ నజీర్ క్లుప్తంగా మాట్లాడుతూ భారత సైనికుల స్ఫూర్తిదాయక సేవలు మరువలేనివన్నారు.వారి సంక్షేమం కీలకమైన అంశం అన్నారు.రాష్ట్ర సైనిక సంక్షేమ బోర్డు ఈ విషయంలో పలు మార్పులు తీసుకుని రావడం సంతోషదాయకమన్నారు.

# సీమ రైల్వే సెక్షన్‌లో గంటకు130 కి.మీ. వేగంతో రైళ్లు

## - రైల్వే భద్రత కమిషనర్ గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, మార్చి 6 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, ధర్మవరం-గుత్తి సెక్షన్‌లో తిరిగే రైళ్లను, ఇకపై గంటలకు 130 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు రైల్వే భద్రతా కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రైల్వే శాఖ, బెంగుళూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో, ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం-గుత్తి సెక్షన్‌లోని 90.6 కిలోమీటర్ల ఎగువ, దిగువ రైలు మార్గాలను పూర్తి చేయడంతోంపాటు, విద్యుదీకరణను సైతం పూర్తి చేసింది. దీంతో రైల్వే భద్రతా కమిషనర్ ఈ మార్గాన్ని తనిఖీలు నిర్వహించి గంటకు 110 కిలోమీటర్ల మేర రైళ్లను నడిపేందుకు ప్రారంభంలో అనుమతించగా, ఇటీవల ఈ మార్గంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన లక్నోలోని రైల్వే పరిశోధన సంస్థ (ఆర్‌డిఎస్‌ఓ) ధర్మవరం-గుత్తిల మధ్య గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లు నడిపేందుకు రైలు మార్గం అనుకూలంగా ఉన్నందున ఈ మార్గంలో తిరిగే రైళ్ల వేగాన్ని గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడపాలని సూచించడంతో, భద్రతా కమిషనర్ ఈమేరకు అనుమతించారు. దీంతో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఇప్పటికే రేణిగుంట-గుంతకల్లు-వాడి సెక్షన్‌తో పాటు తాజాగా ధర్మవరం-గుత్తి సెక్షన్‌లలో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - మిజోరం గవర్నర్ హరిబాబు



**తిరుమల, మార్చి 6ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో తెలుగు ప్రజలుతో బాటు మిజోరం రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలిపారు. బుధవారం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయం వద్దకు చేరు కున్నారు. మహద్వారం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతో బాటు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్న బాలీవుడ్ నటి జాన్వీకపూర్



**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్ నటి జాన్వీకపూర్, ఆమె పిన్ని మహేశ్వరితో కలసి అచ్చతెలుగు ఆడపడచులా సంప్రదాయ దుస్తులు ధరించి బుధవారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటి మహేశ్వరి, బాలీవుడ్ నటి జాన్వీకపూర్ ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు.

మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు.

ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. జాన్వీకపూర్‌ను చూడటానికి, సెల్ఫీలకు అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు. అందరికీ చేయిచూపుతూ ముందుకు నడిచారు.

# అయోధ్య బాలరాముడి దర్శనానికి తిరుపతి నుండి ఆస్తా స్పెషల్ రైలు



**తిరుపతి,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో మరోపుణ్యక్షేత్రం అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడి దర్శనానికి వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే ఆస్తా స్పెషల్‌రైలు ప్రారంభించింది. బుధవారం మధ్యాహ్నం ఈ రైలు తిరుపతి రైల్వేస్టేషన్ నుండి బయలుదేరింది. 2,440 రూపాయలు ప్యాకేజీ ధరతో రవాణా, భోజన సదుపాయాలను రైల్వేశాఖ కల్పిస్తోంది. బుధవారం మధ్యాహ్నం తిరుపతి నుండి ఈ ప్రత్యేక రైలు 500మంది భక్తులు అయోధ్యకు బయలుదేరారు. ఈ రైలును తిరుపతిలో బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, చంద్రప్ప, భానుప్రకాష్‌రెడ్డి, మునిసుబ్రమణ్యం, పెనుబాల చంద్రశేఖర్, వేదవతిరాయల్, ప్రశాంతి, రాజు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, వీరపనేని పద్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిరుపతిపై ప్రధాని మోదీకి ప్రత్యేక అభిమానం ఉందని, అందులో భాగంగానే తిరుపతి నుండి అయోధ్యకు ఈ రైలు నడుపుతున్నారన్నారు. ప్రయాణీకులకు బిజెపి నేతలు బిస్కెట్లు, పండ్లు, ఫలహారాలను అందజేశారు.

# మానవహక్కులకు విఘాతం కలిగితే ఆ చర్యలను నియంత్రించవచ్చు

## జాతీయ మానవహక్కుల కమిటీ చైర్మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా



జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ జస్టిస్ అరుణ్‌మిశ్రాలకు జ్ఞాపికను అందిస్తున్న ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**విజయవాడ.మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** మానవ హక్కులకు భంగం వాటిల్లే ఏ పరిస్థితులైన గమనిస్తే ఎవ్వరైనా సరే నిర్భయంగా, నిష్పక్షపాతంగా వాటిని నియంత్రించవచ్చునని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్ పర్సన్ జస్టిస్ అరుణ్ మిశ్రా స్పష్టం చేసారు.అది చట్టపరిధిలో జరగాలన్నారు.మానసిక స్దితి సరిగ్గా లేని వారికి మానవహక్కులుంటాన్నారు. విజయవాడ బుధవారం హ్యూమన్‌రైట్ అంశాలకు సంబంధించి క్యాంప్‌సిట్టింగ్,ఒపెన్ హియరింగ్ కార్యక్రమంలో భాగంగా జస్టిస్ అరుణ్‌మిశ్రా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డిలతో కీలకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయనను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి సముచిత రీతిన సత్కరించారు.ప్రభుత్వం పక్షాన వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు.క్యాంప్ సిట్టింగ్ జస్టిస్ అరుణ్ మిశ్రా మానసిక ఆరోగ్యం సరిగ్గాలేని పరిస్థితి కలవారి హక్కు,.వెట్టి చాకిరీ నిర్మూలన,ఆహార భద్రత హక్కు జ్యుడిషియల్-పోలీసు కస్టడీలో ఆత్మహత్యల నివారణ తదితరంశాలపై అధికారులను నివేదికలు సమర్పించాలని కోరారు.వినికిడి లోపం ఉన్నవారు. మానసికంగా ఎదుగుదలలేని వారికి విద్యా అవకాశాలు అందించడంతో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి నియంత్రించాలన్నారు. బాలలను గృహాలో హింసించడం,బాలికల అక్రమ రవాణా,మానవహక్కుల ఉల్లంఘన అంశాలపై అధికారులు స్పందించాలన్నారు.అనంతరం క్యాంప్ సిట్టింగ్‌లో జస్టిస్ అరుణ్ మిశ్రా30 కేసులను విచారించారు.పిర్యాదుదారుల సమక్షంలో కేసులను విచారించి,న్యాయం చేసారు. వైద్య విద్యార్ధుల హాస్టల్ సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసారు . ఫించను దారుల ప్రయోజనాల ఆలస్యం చెల్లింపుపై జరిగి నప్పుడు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. సర్పంచిని పోలీసులు అక్రమంగా కస్టడీలో ఉంచిన కేసులో రూ.25వేల నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు.17 కేసుల్లో తుది ఉత్తర్వులు జారీ చేసారు. వీటిలో అయిదు అంశాలకు సంబంధించి పరిహారాల చెల్లింపుకు సిఫార్సు చేసారు.లైంగిక నేరాల కేసుల్లో బాలబాలికలకు నష్ట పరిహారం విషయంలో పోస్కో కోర్టు ఉందు ప్రతిపాదనలు ఉంచాలని సూచించారు.ఎస్ఎపిఎస్ఎ రైపొందించిన మార్గదర్శకాలు నిర్ధారించేకోవాలని సూచించారు.

అనంతరం ఆయన మానవ హక్కులు, పౌరసమాజ సంస్దలతోను బేటీ అయ్యారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా జస్టిస్ అరుణ్ మిశ్రా క్యాంప్ సిట్టింగ్‌లోని అంశాలను మీడియా సమావేశంలో విచారించారు.

# ఆరోగ్యానికి నైతిక విలువలే ప్రధానం

## రోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలి

## ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలి:

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** ఆరోగ్య సంరక్షణా సౌధానికి బలమైన నైతిక విలువలే ప్రధానమని దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. బుధవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలోని వైద్య కళాశాల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు వైద్య విద్యార్థులకు ఆయన పట్టాలను ప్రధానం చేశారు. సమాజంలో వైద్యుడిగా సేవలు అందించడం అంటే ఒక వృత్తి మాత్రమే కాదని, కరుణ, నైపుణ్యం, శ్రేయస్సు, నిబద్ధతల సంగమంతో విధులను నిర్వర్తించాలన్నాడు. సమాజంలో ప్రతి అడుగులో వైద్యుల ప్రభావం ఎంతగానో కనిపిస్తుందని, ఈ తరుణంలో వారు నైతిక ప్రమాణాలు సమాజపు భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నాడు. వైద్య వృత్తిలో ఆదాయాన్ని ఆశించి, సంపాదన కావాలనే ఒత్తిడితో వైద్యరంగానికి ఏ మాత్రం మంచిది కాదని ఆయన తెలిపాడు. మానవీయ విలువలను కోల్పోకుండా వైద్యులు సేవలు అందించాలని ఆయన సూచించారు. సమాజం పట్ల గౌరవం, మానవీయ విలువలే వైద్యవృత్తిలో ఉన్న వారి విలువను మరింత పెంచుతాయని నాయుడు గుర్తుచేశారు. నెల్లూరీయునిగా ఐదు దశాబ్దాల ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్థానాన్ని తాను స్వయం గమనించానని, 67.5ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ సంస్థ వైద్య విద్య, నాణ్యమైన ఆరోగ్య సేవలకు గుర్తుగా మారిందని ఆయన వివరించాడు. నెల్లూరు ప్రజలకు మాత్రమే కాకుండా, పొరుగు జిల్లాల ప్రజలకు కూడా ప్రత్యేక వైద్య సేవలు అందించడంలో సంస్థ ప్రాముఖ్యతను చాటుకుందన్నారు. వైద్య విద్యార్థుల జీవితంలో గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించిన ఆయన, వైద్య వృత్తితో పోల్చదగినది ఏదీ లేదన్నాడు. భారతీయ సంస్కృతి సైతం వైద్యులను సాక్షాత్తు భగవంతుని స్వరూపాలుగా భావించి గౌరవించిందని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. ఈ విషయాన్ని వైద్యులు గుర్తుంచుకుని తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

# విశాఖను పరిపాలనా రాజధానిగా మూడేళ్లుగా ఎందుకు చేయలేపోయావు

## - సిఎం జగన్‌ను ప్రశ్నించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల



**విజయవాడ,మార్చి 6,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా రాజధానిలో ఇన్నాళ్ళుగా పాలన మొదలు పెట్టడానికి సీఏం జగన్‌కు ఏం అడ్డొచ్చిందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు.విశాఖ విజన్ పేరిట సీఎం జగన్ చేసిన ప్రకటనపై ఆమె ఎక్స్(ట్వీటరు)వేదికగా స్పందించారు.ఎన్నికల ముందు పదేళ్ళ వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు కాదా ? అంటూ సీఎం జగన్‌పై విరుచుకుని పడ్డారు. పరిపాలనా రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్ళగా మోసం చేయడం మీ చేతగాని కమిట్‌మెంట్ అన్నారు.ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్ళిపోతున్నా, చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాప్,ఆంధ్రుల తలమానికం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజన్ అని ఏద్దేవా చేసారు. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్,గుట్టల్ని కొట్టడం,పోర్టులను అమ్మడం,భూములను మింగడం,ఇదే విశాఖ పై వైకాంగ్రెస్ విజన్ అని షర్మిల వ్యంగ్యంగా పేర్కొన్నారు.పీసీసీ ద్వారా విడుదల చేసిన ప్రకటనలో షర్మిల అధికార పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేయడానికి అధికారం చేపట్టడానికి ప్రయత్నం చేసిందన్నారు.విశాఖ ప్రజలను మోసం చేయడం ద్వారా సీఎం జగన్ అధికారంలోనికి రారన్నారు.

# బిసిల ద్రోహి చంద్రబాబు

## ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

**సచివాలయం. మార్చి 6. ప్రభాతవార్త.** బీసీలకు వెన్నుముక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అయితే... వెన్నుపోటు చంద్రబాబు నాయుడని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. బుధవారం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యా లయంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రవేటు బిల్లు పెట్టించిన నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఉద్యోగాలు, పదవులు, పథకాల్లో బీసీలకు అధిక ప్రాధానా ్యత కల్పిస్తున్న నాయకుడు సీఎం జగన్ అన్నారు. స్పీకర్‌గా బీసీకి అవకాశం కల్పించడంతో పాటు క్యాబినెట్‌లో 11 మంది బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించిన ఘనత కూడా సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఐదేళ్ల జగన్ పరిపాలనలో డీబీటీ ద్వారా రూ.2.55 లక్షల కోట్లు పేదల ఖాతాలకు జమ అయ్యాయని, అందులో దాదాపు రూ.1.22 లక్షల కోట్లు కేవలం బీసీలకే అందాయన్నారు. బీసీల ద్రోహి చంద్రబాబు అని విమర్శించారు. గత చంద్రబాబు పాలనలో కనీసం పది శాతం హామీలను కూడా నెరవేర్చలేదన్నారు.

నలుగురు బీసీలను రాజ్యసభకు పంపిన ఘనత సీఎం జగన్‌ది అన్నారు. ఒక్క బీసీ నేతకు కూడా రాజ్యసభకు పంపే అవకాశాన్ని చంద్రబాబు కల్పి ంచలేదన్నారు.

# మిమ్మల్ని చూసినా చెత్తే.. మీ పార్టీని చూసినా చెత్తే!

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు



**విజయనగరం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి** వైసీపీ ఐదేళ్ళ పాలనలో అన్నీ విధ్వంసాలు, అన్నీ అప్పులు, అన్నీ తాకట్లు, విపరీతమైన పన్నులు తప్పించి సాధించిందీ, శోధించిందీ ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు విమర్శించారు. బుధవారం తన బంగ్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పైనా, సీఎం జగన్ పైనా, మంత్రులు, ఎమ్మెల్యేల పైనా విమర్శనాస్త్రాలు, ఆరోపణలు గుప్పించారు. వైసీపీ నాయకుల్ని చూసినా చెత్తేనని, ఆ పార్టీని చూసినా చెత్తేనని..ఎప్పుడైనా చెత్త చెత్తేనని ఆయన ఘాటుగా విమర్శించారు. వైసీపీ పాలనలో విధ్వంసాలు, విన్యాసాలను తప్పించి మరొకటి చూడలేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఎక్కడ, ఎలా మాయమయ్యాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో నిరక్షరాస్యతను పెంచింది ఒక్క ఏపీ తప్ప మరొక రాష్ట్రం లేదని దెప్పి పొడిచారు. వైసీపీ ప్రభుత్వం చెప్పేదొకటి..చేసేదొకటని ఆయనన్నారు. ఏపీ కంటే చిన్న రాష్ట్రమైన తెలంగాణాలో ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టకుండా తొమ్మిది మెడికల్ కాలేజీలు పెడితే..ఇక్కడ కేవలం ఐదింటిని ఏర్పాటు చేసి సిగ్గు లేకుండా మళ్ళీ తగుదునమ్మా అంటూ ఇదే అభివృద్ధి అంటూ వైసీపీ ప్రజా ప్రతినిధులు బీరాలు పలుకుతున్నారని అశోక్ గజపతి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులన్నీ పోయినా ఇంకా సిగ్గు రాలేదని వ్యాఖ్యానిస్తూ దేశంలో తెలుగువాడి స్థానం దొంగది అనే విధంగా మార్చేశారని ఆరోపించారు. ప్రతిపక్ష నేత, మంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబుని ఏసీ లేకుండా జైల్లో 52 రోజులు ఉంచారని విమర్శిస్తూ ఏసీ లేకుండా ఒక్క మంత్రయినా ఉండగలుగుతున్నాడా అన్నారు.

# టిడిపి చుట్టూ ధనవంతుల కోటరీ

## రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి** తెలుగుదేశం-జనసేన నిర్వహించిన జయహో బీసీ సభలో మోసం, మాయ ఉందని రా ష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. బుధవారం ఆయన శ్రీకాకుళం టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జయహో బీసీ సభలో చంద్రబాబు అండ్ కో చేసిన హామీలు, చెప్పిన మాటలు కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు, అధికారం దక్కించుకునేందుకే తప్పించి మరొకటి కాదని విమర్శించారు. అసలు టీడీపీకి-వైసీపీకి పొంతనే లేదని వ్యాఖ్యానించారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రపంచ స్థాయిలో పెంచే దిశగా జగన్ పాలన ఉంటుందన్నారు. కానీ అలాంటి ఆలోచన తెలుగుదేశం పార్టీ భావజాలంలోనే లేదని విమర్శించారు. టీడీపీ చుట్టూ ధనవంతుల కోటరీ ఉంటుందని, బీసీలకు ఒక కత్తి, డొక్కు సైకిల్ తప్ప ఇంకేమీ ఉండదని ఆక్షేపించారు. ఉత్తరాంధ్రాలో రాజధాని ఏర్పాటు చేస్తామంటే ఎందుకు అంగీకరించలేకపోతున్నారని ఆయన ఈ సందర్భంగా టీడీపీని ప్రశ్నించారు. బీసీలకు టీడీపీ పాలనలో ఏం జరిగిందో...వైసీపీ పాలనలో ఏం జరిగిందో అనేదానిపై చర్చించేందుకైనా-వాదించేందుకైనా తాను సిద్ధమని ఆయన చంద్రబాబును సవాల్ చేశారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వకుండా జయహో బీసీ ఎలా అవుతుందని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.

# హంస-యాళీ వాహనంపై అమ్మవార్ల దర్శనం

**శ్రీకాళహస్తి, మార్చి 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవరోజు బుధవారం ఉదయం స్వామి, అమ్మవార్లు హంస, యాళీ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు నిరీక్షించారు. సాధారణంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఆనవాయితీ. ఉదయం స్వామి అమ్మవార్లను ఆలయంలోని అలంకార మండపంలో అలంకార గురుకుల్ స్వామి, అమ్మవార్లతోపాటు పంచమూర్తులను చక్కగా అలంకరించి ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించారు. ఆలయంలోని ఉత్తర గోపురం నుంచి సన్నిధి వీధిగుండా స్వామి,అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేరా ్చరు. అక్కడ సోమస్కందమూర్తి అయిన స్వామి వారిని బంగారు హంస వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు యాళీ వాహనంపై ప్రతిష్టించి ఊరేగించారు.



హంస, యాళీ వాహనాలపై స్వామి,అమ్మవారి దివ్యతేజం

ముందు వినాయకుడు మూషిక వాహనంపై తరువాత సు బ్రమణ్యంస్వామి నెమలి వాహనంపై వెళ్తుండగా స్వామి, అమ్మవార్ల హారతులను భక్తులు అందుకున్నారు. ఊరేగింపులో సాంస్కృతిక బృందాల నాట్యాలు, జానపద కళాబృందాల వినా ్యసాలు ఎంతో ఆకర్షణీయంగా సాగాయి. ఊరేగింపు పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరి వీధి, బజారువీధిల గుండా బిక్షాల గోపురం నుంచి జ్ఞానప్రసూనాంబిక గోపురం గుండా లోనికి సాగింది. ఈ ఉత్సవాలను తిలకించడానికి భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఉత్సవంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించగా ఉభయదాతలు హాజరయ్యారు. ట్రాఫిక్‌ను రియాజ్‌భాషా వారి సిబ్బంది పర్యవేక్షించారు.

# అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలి

## - ఇంటర్‌స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల గూగుల్ మీట్‌లో కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 6 ప్రభాతవార్త** సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఇంటర్‌స్టేట్ అధికారుల మధ్య సమన్వయం వుండాలని అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా ఇంటర్ స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల సమావేశం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ నుండి ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం, బళ్లారి, తదితర అంధ్ర, కర్ణాటక సరిహద్దు జిల్లాల మధ్య ఇంటర్‌స్టేట్ కనెక్టివిటీ అత్యంత ముఖ్యమైందన్నారు. ఎన్నికల దృష్ట్యా అక్రమ నగదు, మద్యం, డ్రగ్స్, ఆయుధాలు, వస్తువులు, లోహాలు, తదితర వాటి అంతర్‌రాష్ట్ర తరలింపుపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అంతర్‌రాష్ట్ర సరిహద్దులో స్టాటిక్ చెక్‌పోస్టులు, డైనమిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఫైనల్స్‌కు ముఖ్యఅతిథిగా కాయల



8లో

## అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

15వ వార్డు మద్దిలపాలెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : ఎంపీ ఎంవివి సత్యనారాయణ


8లో

# ఓటమి ఎరుగని నాయకుడిని నేను



ఐదేళ్లలో సీఎం జగన్ చేసిందేమీ లేదు -విశాఖ విజన్ చూసిన వారు నవ్వుతున్నారు : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖసిటీ, మార్చి 6 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఏమి లేదని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి గంటాశ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఎంవీపీ కాలనీలో గంటా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం సీఎం నగరానికి వచ్చి చెప్పిన విశాఖ విజన్ చూసి రాష్ట్ర ప్రజలు నవ్వకుంటున్నారని ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత చేయాల్సిన పనుల గురించి ఎన్నికలు త్వరలో ఉండ నగా విజన్ విశాఖ అని చెప్పాడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విశాఖ ప్రజలకు ఏపార్టీ కావాలో తెలుసునని అందుకనే జగన్ తల్లి విజయమ్మ పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారని గుర్తు చేశారు. 2019లో మిగతా 8లో

## సీఎం సభకు సర్వం సిద్ధం

మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు -ఎన్నికల ముందు జరుగుతున్న ఈ సభపై భారీ అంచనాలు


8లో

## మధురవాడలో ఘనంగా నగరాల సమ్మేళనం




8లో

## అనకాపల్లి జోన్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్


8లో

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొడే వెంకటపట్టాభిరామ్ ఆధ్వర్యంలో

## ఎన్నికల ప్రచారం ప్రారంభం


8లో

## నూకాంబికా వెల్ఫేర్ అసోసియేషన్ వ్యాయామశాల, సామాజిక భవనం ప్రారంభం




8లో

ఘనంగా ప్రారంభించిన విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్ పిల్ల రమాకుమారి

గిరిజన ప్రాంత

## సర్వతోముఖాభివృద్ధికి కృషి


10లో

## అధికారులు, సిబ్బంది పరిచయ సమావేశంలో విఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ సనపల


8లో

## భూ సమస్య స్పందనకు విశేష స్పందన

అన్నీ పోలీస్ స్టేషన్లకు కలిపి 191 ఫిర్యాదులు -భూ కబ్జాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు : సీపీ రవిశంకర్


8లో

## సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు గదులు నిర్మాణానికి శంకుస్థాపన

యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు


8లో

## ఏపీ సెట్ దరఖాస్తుకు గడువు పెంపు

14 వరకు దరఖాస్తుల స్వీకరణ 9లో



## సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు గదులు నిర్మాణానికి శంకుస్థాపన

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

టయోటోస్సూరేర్ ఎర్ర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో దిమిలి గ్రామం ప్రభుత్వ ఆసుపత్రిలో 25లక్షల రూపాయలతో అదనపు గదులు నిర్మాణానికి శంకుస్థాపన, ట్రాక్టర్‌ను కంపెనీ యాజమాన్యం ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డీసీసీబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు ట్రాక్టర్‌ను ఎమ్మెల్యేకు అందజేయడం జరిగింది. రాంబిల్లి మండలం వంచర్ల సచివాలయం నుంచి మురకాడ సచివాలయం పరిధిలో, హరిపురం సచివాలయంనుంచి కొత్తపట్నం సచివాలయం పరిధిలో ఉన్న జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఎమ్మెల్యే, తేజ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో రాంబిల్లి మండలం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఫైనల్స్‌కు ముఖ్యఅతిథిగా కాయల

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలు 70వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ కబడ్డీ ఛాంపి యన్ షిప్ పోటీలు అన్ని రాష్ట్రంలో అన్ని జిల్లాలు జరిగినవి ఈకబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయలవెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కబడ్డీ అనేది భారతీయ ఆట, దాని ఆటకు శక్తి, నైపుణ్యం రెండూ అవసరం వివిధ ప్రాం తాల్లో రకరకాల పేర్లతో పిలిచేవారు ఉదాహరణకు భారతదేశంలోని దక్షిణ ప్రాంతాలలో చెడుగుడు లేదా హు-తు-తు,తూర్పు భారతదేశంలో హుడుడు(పురుషులు) మరికిత్-కిత్ (మహిళలు), ఉత్తర భారత దేశంలో కబడ్డీ అని సరళమైన, సమకాలీన గేమ్, పెద్ద ప్లేయింగ్ ఏరియా లేదా ఏదైనా పరికరాలు అవసరం లేదు. దేశవ్యాప్తంగా రెగ్యులర్ కబడ్డీ టోర్నమెంట్లు జరుగుతాయి. యువత చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలని క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొంది యువత కోసం బాగుండాలి అని ఉద్దేశంతో పిల్లలకు హాని కలగకుండా కబడ్డీ పోటీలు వారికి అందించడం జరిగింది అని వెంకటరెడ్డి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీ నిర్వహించు కమిటి ఈసభ్యులు పూమాలలతో శాలువాతో సత్కరించి షీల్డ్ బహూకరించి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎంవిపి కాలనీలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పట్టాభి రామ్ బుధవారం ప్రచారం ఘనంగా నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుని ఎంపీ అభ్యర్థిగా మతుకుమిల్లి శ్రీభరత్‌ని గెలిపించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన గెలుపు ఖాయమని, ఇక్కడ వెలగపూడి రామకృష్ణబాబు, గీతం యూనివర్సిటీ అధ్యక్షుడు మతుకుమిల్లి శ్రీ భరత్‌కు గెలుపు ఖాయమని చెప్పారు. ఈకార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు, పీసీటీ రావు, పూసపాటి రాజా, బైరెడ్డి పోతన్న, నరేంద్ర, వాసు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా వెల్ఫేర్ అసోసియేషన్ వ్యాయామశాల, సామాజిక భవనం ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

నూకాంబిక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40వ వార్డు ఏకేసి కాలనీలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సామాజిక భవనం 38.65లక్షల రూపాయలతో అదేవిధంగా 16.50లక్షల రూపాయలతో సామాజిక భవనాన్ని పిల్ల రామకుమారి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పదవులు ఆశించకుండా పనిచేసే వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు, ఇన్చార్జులు, మండలపార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడలో ఘనంగా నగరాల సమ్మేళనం

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక ముఖ్య అతిథిగా 6వ వార్డు బక్కన్నపాలెంలో నగర కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీను ఆధ్వర్యంలో నగరాల సామాజిక వర్గ సంఘం ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. సమావేశానికి విచ్చేసిన ముత్తంశెట్టి నాయకులు నగర సామాజిక ప్రజలు ముత్తంశెట్టి శ్రీనివాసరావును గజ మాలతో ఘనంగా సన్మానించి సాదర స్వాగతం పలకడం జరిగింది. సమావేశంలో భాగంగా స్థానికులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గత పాలకులు కంటే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి అన్ని వర్గాలతో పాటు నగరాలకు అన్నింటిలో అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పెద్దపీట వేశారని రాష్ట్రంలో వైసీపీ ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ఆయనని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ముక్త కంఠంతో అన్నారు. అనంతరం ముత్తంశెట్టి మాట్లాడుతూ నగరాల సామాజిక వర్గానికి చారిత్రాత్మక నేపథ్యం ఉందని ఆంధ్రరాష్ట్రం ప్రారంభంలో శాసనసభ్యులుగా చేసిన ఘనత కూడా నగరాలదే అని గత ప్రభుత్వం పాలకులు నగరాలను కేవలం ఓటు బ్యాంకు గానే చూసాయని వైసీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం గెలిచాక అన్ని వర్గాలతో పాటు నగరాలకు సంక్షేమ పరంగా అయితే నేమి ఉన్నత పదవుల్లో అలాగే నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేశారని రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉన్నా నగరాల కార్పొరేషన్ చైర్మన్ పదవి వైసీపీ ప్రభుత్వం ఇచ్చిందని మొదటి కాలపరిమితి ముగియగానే చైర్మన్ పదవి మన నియోజకవర్గానికి చెందిన పోతిన శ్రీనుకే ఇవ్వడం జరిగింది. అనిఇది చాలా నగరాలు సామాజిక వర్గంపై జగనన్నకు ఉన్న అభిమానం చిత్తశుద్ధి అంతేకాక నగరాల సామాజిక వర్గంలో అధిక సంఖ్యలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నందున శుభకార్యాలు తోపాటు పలు సమావేశాలు నిర్వహించుకోవడానికి నగరాలు సామాజిక భవనం నిర్మాణం కై అర ఎకరం స్థలం కూడా ఈ విషయం పై సానుకూలంగా స్పందించడం జరిగింది. అని త్వరలో అది నిర్మాణం కార్యరూపం దాల్చడం జరుగుతుందని అని రాష్ట్రంలో అన్ని వర్గాలతో పాటు నగరాల సామాజిక వర్గ ప్రజలు కూడా వైసీపీ ప్రభుత్వ పాలన జగనన్న వైపే ఉన్నారని రాబోయేది వైసీపీ ప్రభుత్వం అందులో ఎలాంటి సందేహం లేదని మీరంతా ఒకే తాటిపై నిలిచి గతంలోలాగే మద్దతు ఇచ్చి భీమిలిలో గెలిపించాలని. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం నగరాల సామాజిక భవనం కోసం బీసీ డి నుంచి బీసీ ఎ కి మార్చాలని సామాజిక భవన నిర్మాణం చేట్టుకోవడానికి అనువైన స్థలం మంజూరు చేయాలని ఆయనకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో జోనల్ మేయర్ కాయల భాగ్యలక్ష్మి, నరేంద్ర విశాఖ జీవీఎంసీ విప్ విప్ ప్రియాంక, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీను, ఏపీ రాష్ట్ర అన్ని జిల్లాల నగర సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం 15వ వార్డు వెంకోజీ పాలెం దుర్గానగర్‌లో బుధవారం పురాతన, మరమ్మత్తులకు గురైన భూగర్భ మురుగునీటి పైప్‌లైన్లు మార్పు నిమిత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం లక్షల 58.10రూపాయలు జీవీఎంసీ నిధులతో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారితో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ 15వ వార్డు కార్పొరేటర్ అక్రాని శ్రీవిద్య గిరిబాబులతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ ఎంపీ ఎంవివి సత్యనారాయణ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ భూగర్భ డ్రైనేజి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏఈ రోణంకీజీవీఎంసీ సిబ్బంది గ్రామపెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బందితో వీఎంఆర్‌డీఏ చైర్పర్సన్ సనపల

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

వీఎంఆర్‌డీఏ నూతన చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన సనపల చంద్రమౌళి అధికారులు సిబ్బందితో కలిసి నిర్వహించిన పరిచయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సంస్థ పైన తనకు పూర్తి అవగాహన ఉన్నదని, సంస్థ అభివృద్ధి కోసం శాయశక్తుల పనిచేస్తానని సిఎం సహకారంతో నూతన సిబ్బంది నియామకమునకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా సిబ్బంది పక్షాన సమయపాలన అంకిత భావంతో పనిచేస్తే సహాయ సహకారాలు అందిస్తే సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే విధంగా ఆహ్లాదకర కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రవీంద్ర, కార్యదర్శి కీర్తి, ప్రధాన ఇంజనీర్‌వినయ్ శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి సంజయ్ రత్న కుమార్, డిఎఫ్ఓ శాంతి స్వరూప్ ఎస్టేట్ ఆఫీసర్ బలరామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని నాయకుడిని నేను

ఒక్క చాన్స్ అంటే ప్రజలు నమ్మారని ఈ మధ్యకాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎటువంటి తీర్పు విద్యావంతులు ఇచ్చారో అందరూ చూశారని ఆయన తెలిపారు. బస్సు షెల్టర్, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు కూడా సరిగా చేయలేకపోయారని విమర్శించారు. ఒక ఇన్స్టిట్యూట్ కూడా ఏర్పాటు చేశారన్నారు. మద్యపాన నిషేధం, రైల్వే జోన్, ప్రత్యేక హోదా వంటి పై ప్రశ్నలు నిలదీస్తారనే భయంతోనే హెలికాప్టర్‌లో వస్తున్నారు కొటకున్నారన్నారు. వచ్చే ఎన్నికల తరువాత విశాఖలో ఉంటానని జగన్మోహన్‌రెడ్డి కలలు కంటున్నారని గంటా ఎద్దేవాచేశారు. తమ హయాంలో 24 కంపెనీలను బలోపేతం చేసి వారికి 208 ఎకరాలు కేటాయించామని ఇప్పుడు వాళ్ళను రాష్ట్ర రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితి ఏర్పడటంతో వారు అయోమయంలో పడిపోయి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందు బయపడుతున్నారని ఆయన తెలిపారు.

**ఓటమి ఎరుగని నాయకుడిని నేను...**

మంత్రి బొత్స వ్యాఖ్యలపై స్పందించిన గంటా మాట్లాడుతూ తాను ఎక్కడ నుండి పోటీ చేసిన ఓటమి ఎరుగని నాయకుడినని బొత్సకు ఓటమి అనుభవం ఉందని ఆయన ఎద్దేవాచేశారు. పార్టీ ఎక్కడ నుండి పోటీ చేయ్యామంటే అక్కడ నుండి పోటీచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## అనకాపల్లి జోన్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

అనకాపల్లి జోన్‌లోని అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను అదేశించారు బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అనకాపల్లి జోన్ లోని 82వ వార్డు కార్పొరేటరు మండపాటి సునీతతో కలిసి శాంతిపార్కును గుండాల జంక్షన్ వద్ద అభివృద్ధి చేస్తున్న జీవీఎంసీ మీటింగ్ హాలును జివిఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే అభివృద్ధి పరిచిన శారదా బ్రిడ్జి వద్ద ఉన్న శాంతి పార్కును నిరంతరం పారిశుద్ధ్యం లైటింగ్, గ్రీనరీ పార్కు నిర్వహణతో పాటు సెక్యూరిటీ గార్డులను నియమించి పార్కునను పర్యవేక్షించాలని ఆధికారులను ఆదేశించారు. ప్రజలు ఆహ్లాదం కొరకే పార్కులను జివిఎంసీ అభివృద్ధి పరుస్తున్నందన్నారు. పార్కు నిర్వహణ బాధ్యత స్థానిక కార్పొరేటర్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని కార్పొరేటరు మండపాటి సునీతకు కమిషనర్ సూచించారు. అనంతరం గుండాల జంక్షన్ లో పునరాభివృద్ధిలో భాగంగా అభివృద్ధి చేస్తున్న మీటింగ్ హాలును పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసి పనులను వేగవంతం చేసి అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ రామమోహనరావును కమిషనర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిడిహెచ్ ఎం దామోదరావు జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు పర్యవేక్షక ఇంజనీర్లు రామ్మోహనరావు గణపతి రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాయల్ బాబు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి : హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సిలో బుధవారం వైద్యాధికారిణి డా.కె.ఉషశ్రీ అధ్యక్షతన వైద్యసిబ్బంది సమావేశం జరిగింది. ఈసందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా పెరుగుతున్న రీత్యా గ్రామాల్లో వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై వైద్యసిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఉపాధిహామీ పనులు వద్ద వేతనదారులకు వడదెబ్బ జాగ్రత్తలను వివరించాలన్నారు. సికెల్‌సెల్ ఎనీమియా, గర్భవతులు, బాలింతలు, బాలికా సంరక్షణ వంటి అంశాలుపై సుధాకర్ వెల్లడించారు. సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలు లక్ష్యం పూర్తి కావడానికి గ్రామాల్లో ఇంటింటా అవగాహన కల్పిం చాలన్నారు. డా.కె.ఉషశ్రీ, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, ఎఎన్‌ఎమ్‌లు మంగరాజు, వెంకటలక్ష్మి, లక్ష్మమ్మ, యం.యల్.హెచ్.పి బాగ్యలక్ష్మి, పార్మసిస్ట్ దీపిక, ఎల్‌టి విశ్వారెడ్డి, హెచ్‌వి చిన్నయ్యమ్మ, పాల్గొన్నారు.

## పీస్‌ఫుల్‌గా బాలికలాశ్రమోన్నతపాఠశాల 'ఫేర్‌వెల్'

కొయ్యూరు, మార్చి6, ప్రభాతవార్త



మండలంలోని రాజేంద్రపాలెం జిటిడబ్ల్యుఎ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల లోని పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన ఫేర్‌వెల్ పీస్‌ఫుల్‌గా సాగింది. ఈ సంధర్భంగా పలువురు వక్తలు, అతిధులు మాట్లాడుతూ విద్యార్ధినులు పదో తరగతి పరీక్షలు చక్కగా రాసి, ఉత్తమఫళితాలు సాధించాలని, తద్వారా జీవితంలో మరిన్ని ఉన్నతశిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అతిధులకు చక్కని విందు ఏర్పాటుతోపాటు, విద్యార్ధినులు చేసిన నృత్యాలతో కనువిందు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాల్, డిప్యూటివార్డెన్ సుజ్ఞానరత్నం, ఉపాధ్యాయులు సీదరిసన్యాసిరావు, జ్యోతి,పద్మ, తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## మండల నాయకులతో మంత్రి అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి సమీక్ష

కశింకోట,మార్చి 6, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 4వ విడత చేయూత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి గురువారం అనకాపల్లి మండలం పిసినికాడ వద్ద సభా ఏర్పాట్లు గురించి కశింకోట మండల వైసిపీ నాయుకులతో మంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఎంపీ బివి.సత్యవతి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.అలాగే ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి పిసినికాడ వెళ్ళే ముందు కశింకోటలో నాయుకులతో కొంతసేపు మాట్లాడతారు అనే విషయమై మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి నాయుకులతో మాటా ్లడారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు,జడ్పీటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, దంతులూరి దిలీప్‌కుమార్,అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ కరక సోమునాయుడు, సర్పంచ్‌లు,ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాక

కశింకోట,మార్చి 6, ప్రభాతవార్త



4వ విడత చేయూత కార్యక్రమం ప్రారంభించెందుకు గురువారం వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హెలికప్టర్‌కు కశింకోటలో హెలిప్యాడ్ ఏర్పాటు చేసారు.ఈ సంధర్భంగా బుధవారం సాయంత్రం హెలికాప్టర్ ట్రయల్ రన్ వేసారు.హెలికాప్టర్ హెలిప్యాడ్ వద్ద దిగి తనిఖీ చేసారు.

## పురాణ చరిత్రగల కుంతీదేవి ఆలయం

### మహాశివరాత్రి ఉత్సవాలకు జాగ్రత్తలను పాటించండి : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీ బలిజిపాడు గ్రామ సమీపంలో పురాణ చరిత్ర గల కుంతీదేవి ఆలయాన్నిమహాశివరాత్రి ఉత్సవాలకు కమిటీ సిద్ధం చేస్తున్నారు. రాజవొమ్మంగి మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు ఈఆలయాన్ని బుధవారం ఉదయం సందర్శించారు. సర్పంచ్ కూంద్రు కాంతం ఆద్వర్యంలో కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు, గొడవలు జరుగకుండా చూసుకోవాలని సిఐ సూచించారు. ఆలయం వరకూ రహదారి వెంబడి విద్యుత్ వెలుగులు ఉండేలా చూడాలని కమిటీకి సిఐ తెలిపారు. కమిటీ కూంద్రు అర్జున్, మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజు, చవల జయబాబు, కోసూరి ధర్మరాజు, కోసూరి సోమరాజు, కొర్రాబు సత్యనారాయణ, మిరియం పెదనల్లబ్బాయి, మిరియం రాంబాబు, మంపా నరసింహ, కాకర శంకురమయ్య, కొచ్చా భద్రరావు, జనుమూరి రాజబాబు, యువకులు, హెడ్‌కానిస్టేబుల్ గోవిందరాజులు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఆలయచరిత్ర ..**

ఈఆలయ ప్రాంతంలో పాండవులు నివాసం ఉండేవారని, కుంతీదేవి ఇక్కడ ఉన్న వాగు వద్ద స్నానం చేసే ప్రయత్నంలో ప్రక్క నుండి పాము వెళ్ళడంతో భీముడు తన గదతో పాము కొట్టాడని పూర్వీకులు చెబుతున్న ఆలయ చరిత్రగా వెల్లడిస్తున్నారు. పామును గదతో కొట్టిన కొండ ప్రాంతంలో పెద్ద బండకు రంధ్రం పడినట్లుగా గుర్తులు ఉన్నాయి. ఈఆలయానికి తలుపులు, తాళాలు గుర్తులు ఉన్నాయిన అంటున్నారు. కుంతీదేవి స్నానానికి కూర్చొన్న రాయిని మీనాగా పిలుస్తారు. ఇక్కడ పాండవులు బోజనం చేసినట్లు రాయిపై ఆకులు గుర్తులు ఉన్నాయని పెద్ధలు తెలిపారు. బోజనం చేసేటప్పుడు అన్నంలో పడ్డ రాయి విసిరివేయడంతో అది నెద్ధరాయిగా తయారైందని అంటున్నారు. భీముడు గదకు దెబ్బతిన పాము గుర్తులు సమ్మచింత (తాండవ) ప్రాంతంలో ఉన్నట్లు పూర్వీకులు తెలిపారు. ఆలయం వద్ద 50 యేళ్ళ క్రితం అన్ని గిరిజన తెగలు నుండి ఒక్కో పెద్ద వంతున కమిటీగా ఏర్పడి ప్రతీ మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మొదటగా ఉత్సవాలను సందక ఆదినారాయణ, కూంద్రు బాబూరావు, మిరియం చితుకులయ్య, కోసూరి చిన వీర్రాజు నిర్వహించేవారిని కూంద్రు మాణిక్యం తెలిపారు. తదుపరి కూంద్రు మాణిక్యం, బిత్తరి చిన్ని, వూర వీరభద్రరావు ఉత్సవాలను నిర్వహించినట్లు మాణిక్యం అన్నారు. ప్రస్తుతం వంచంగి పంచాయతీ సర్పంచ్‌లతో కమిటీ ఏర్పడి ఉత్సవాలను చేస్తున్నారు. ఈఏడాది చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయతీల్లో గల గ్రామాలకు చెందినవారు ఐక్యంగా ఉత్సవాలను చేస్తున్నారు.

## వేలిముద్ర వేస్తేనే రేషన్ బియ్యం : వృద్ధులు ఇబ్బందులు

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఆన్‌లైన్ అందుబాటులో ఉండే ఐదు డిపోలు పరిధిలో రేషన్‌కార్డుదారులు బియ్యం తీసుకోవాలంటే బయోమెట్రిక్ (వేలిముద్ర) వేస్తేనే బియ్యం తీసుకునే అవకాశం ఈనెల నుండి ప్రారంభమైంది. బయోమెట్రిక్ వేసి బిల్లు వచ్చిన తరువాత బియ్యంతీసుకోవాల్సి వస్తోంది. రాజవొమ్మంగి..2 డిపో, రాజవొమ్మంగి.14, జెడ్డంగి, తంటికొండ, లాగరాయి ఈఐదు డిపోలు పరిధిలో 5వేల మంది రేషన్‌కార్డుదారులు బయోమెట్రిక్ వేయాల్సిందే. ఈడిపోలు పరిధిలో గల వృద్ధులు వేలిముద్ర పడక ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయంపై రాజవొమ్మంగి మండల తహాశీల్దారు డి.వి.సత్యనారాయణను ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా బయోమెట్రిక్ పడని వృద్ధులు కోసం వచ్చే నెల నుండి వలంటీరునామినిగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## సీఎం సభకు సర్వం సిద్ధం

### మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు -ఎన్నికల ముందు జరుగుతున్న ఈ సభపై భారీ అంచనాలు -భారీగా తరలివస్తున్న పార్టీ శ్రేణులు

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త

ఎన్నికలకు ఎంతో సమయం లేదు. అని రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం గడిచిన 5 ఏళ్లలో తాను అందించిన సుపరిపాలనను, ప్రజలను నమ్ముకుని ఓట్లు అడిగేందుకు జనం మధ్యకి వెళ్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సిద్ధం సభలకు ప్రజల నుంచి భారీగా మద్దతు లభిస్తోంది. జనం లక్షలాదిగా తరలివచ్చి సభలను విజయవంతం చేస్తున్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో గురువారం పిసినికాడలో జరగనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభ పై భారీ అంచనాలే ఉన్నాయి. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగమైన చేయూత లబ్ధిదారులకు నాలుగో విడత లబ్ధిని అందించే కార్యక్రమాన్ని ఈ సభ నుంచే నిర్వహించనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ సభ ఎన్నికల శంఖారావానికి నాంది పలుకుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పటికే ప్రకటించారు. దీంతో వైసీపీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ఈ సభను విజయవంతం చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ సభలో జగన్మోహన్ రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారని పార్టీ నాయకులు విశ్లేషిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఈ సభే నాంది ప్రస్తావన కాబోతుందని చెప్పక తప్పదు. కసింకోట మండలం పిసిడికాడ గ్రామంలో ఏడో తేదీన జరగనున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభ ఉమ్మడి విశాఖ జిల్లాలోని పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్టు అవుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు. అంతేకాకుండా పార్టీ విజయానికి కూడా ఎంతో దోహదపడుతుందని నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ వైయస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా పిసినికాడలో ఏర్పాటు చేసిన సభ నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 25 లక్షల మందికి చేయూత లబ్ధిని అందించనున్నారని చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ఐదు సంవత్సరాలలో సుమారు రూ.70 వేల లబ్ధిని అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. అయిన తర్వాత అదేవిధంగా అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఆయన ఈ నియోజకవర్గానికి వస్తున్నారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ముఖ్యమంత్రికి మహిళలు ఘనంగా స్వాగతం పలకాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అలాగే పిసినికాడ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొనబోయే సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభా వేదికను సర్వంగ సుందరంగా అలంకరించారు. వేలాదిమంది సబికులు కూర్చునేందుకు వీలుగా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకున్నారు. బస్సులు ఆటోలు తదితర వాహనాలపై వచ్చేవారికి వేదిక సమీపంలోనే పార్కింగ్ స్థలాన్ని సిద్ధం చేశారు. కసింకోట ఎండిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ పరిశీలించడానికి హెలికాప్టర్లో ట్రైల్ రన్ నిర్వహించారు. అలాగే ముఖ్యమంత్రి వాహనశ్రేణికి సంబంధించిన ట్రైల్ రన్ కూడా పూర్తయింది. హెలిపాడ్ ను మంత్రి అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ తదితరులు పరిశీలించారు. కాగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గురువారం ప్రత్యేక విమానంలో గన్నవరం నుంచి విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడినుంచి హెలికాప్టర్లో కసింకోట ఎండిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు రానున్నారు. ఇక్కడి నుంచి ప్రత్యేక బస్సులు రోడ్డు షో నిర్వహిస్తూ సభా వేదిక వద్దకు చేరుకోనున్నారు.

## రావణాపల్లిలో శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

గొలుగొండ, మార్చి 6, ప్రభాతవార్త



గౌరీ పరమేశ్వరుల ఉత్సవ ఊరేగింపు కార్యక్రమం రావణాపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపుగా భజనలతో కోలాటలతో బెండుతో డాన్స్ లు చేస్తూ అమ్మవారికి ఘనంగా చీరె సారెతో ఊరేగించారు. గ్రామస్తులంతా ఎంతో సాంప్రదాయంగా గౌరీ పరమేశ్వరులను రావణాపల్లి రిజర్వాయిర్ లోఅనుపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్యాక్స్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఎఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, కొల్లు చిన తాతలు, కొల్లు బైరాగి, మడగల పైడియ్య, కొల్లు గంగునాయుడు, కొల్లు లోవరాజు, కొల్లు నర్సింగరావు, కొల్లు అప్పల నాయుడు, కొల్లు రాము,పట్నాల ఎరకయ్య, చుక్కల దేముడు కొల్లు రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూసమస్యల స్పందననకు విశేష స్పందన

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్లలో బుధవారం పోలీస్ ఉన్నతాధికారులు నిర్వహించిన భూసమస్యల స్పందననకు విశేష స్పందన వచ్చింది. భూ కబ్జాలు, ఇతర భూ తగాదాల సమస్యలపై ఉదయం 10:30 గంటల నుండి 1 గంట వరకూ ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఒక పోలీసు ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచి భూసమస్యల స్పందనా కార్యక్రమంను నిర్వహించారు. ప్రత్యేకంగా భూకబ్జాదారులు, నకిలీ పత్రాలు సృష్టించి మోసం చేసే వారు, ప్రభుత్వ భూములు ఆక్రమణ చేయుటకు ప్రయత్నిస్తున్న వారిపై ఫిర్యాదులు తీసుకున్నారు. బహుళ విక్రయాలు, సరిహద్దు వివాదాలు, తప్పుడు ఒప్పందాలు, కోర్టు ఉత్తర్వులు, నాన్ రెన్యువల్ ఆఫ్ లీజ్ లాండ్/ఫ్లాట్, రికార్డ్ ఆఫ్ రైట్స్, అడ్వాన్స్ పేమెంట్స్, ఇంజెక్షన్ ఆర్డర్స్, ప్రభుత్వ లేదా ప్రైవేటు భూమి ఆక్రమణ,ప్రభుత్వ లేదా ప్రైవేటు భూ సేకరణలు, ఇనాం భూములు, టీనాన్సీభూములు, మ్యుటేషన్ లేకుండా సేల్ డీడ్, స్థితి యొక్క క్యూ కోర్టు ఉత్తర్వులు, నకిలీ లేదా అనుకరించిన డాక్యుమెంట్లు, విక్రయ పత్రాలు, తనఖా డాక్యుమెంట్లు వంటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదులను అందజేశారు.మొత్తం అన్నీ పోలీస్ స్టేషన్లో కలిపి 191 ఫిర్యాదులు రాగా సదరు ఫిర్యాదులపై ఉన్నతాధికారులు త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అలాగే భుకబ్జాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ అన్నారు. భూ తగాదాల సమస్యలకు సత్వర పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి, దోషులకు చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకొని, అవసరం బట్టి పి.డి యాక్ట్ నమోదు చేయడం, నగర బహిష్కరణ కు సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధముగా సదరు భూకబ్జాలకు పాల్పడే వారికి సహకరించే ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులు, ఇతర రిటైర్డ్ ఉద్యోగులపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## వాలంటీర్లకు ఉన్నత కొలువులు

### -50రోజుల్లో జగన్ జైలుకు : అయ్యన్న

మాకవరపాలెం మార్చి 6 ప్రభాతవార్త



గామవాలంటీర్లు అధైర్యపడవద్దని వారికి పదోన్నది కల్పించి ఉన్నతమైన జీతం తెలుగుదేశంపార్టీ అందజేస్తుందని టిడిపి పోలెట్ బ్యూరోసభ్యులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని లచ్చన్నపాలెంలో టిడిపి ఎన్నికల ప్రచారం ప్రారంభంలో భాగంగా లచ ్చన్నపాలెంలో అయ్యన్నపాత్రుడు పర్యటించారు. అయ్యన్నపాత్రుడు తన తనయుడు చింతకాయల విజయ్‌తో లచ్చన్నపాలెం చేరుకోవడంతో టిడిపి సీనియర్ నాయకులు పోతలఅప్పలనాయుడు లచ్చన్నపాలెం గ్రామాభివృద్ధి కమటి చైర్మన్ పోతల రాంబాబు అధ్వర్యంలో గ్రామ పొలిమేరలోనే అధిక సంఖ్యలో మహిళలు టిడిపి కార్యకర్తలు అయ్యన్నకు ఎదురేగి స్వాగ సుభాకాంక్షలు తెలియజేసారు. లచ్చన్నపాలెంల అయ్యన్న పర్యటనలో గ్రామంలోని మహిళలు అగుగడుగునా హారతులు తెలుసుతూ ప్రజలు నీరాజనం చేసారు. ఈసందర్భంగా జరిగిన బహిరంగ సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదివిన యువకుల జీవితాలతో ముఖ్యమంత్రి జగన్ అడుతుకుంటున్నారని అయన ఎద్దేవా చేసారు.తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టిన వెంటనే వాలంటీర్లుకు చదువుకు తగిన భద్రతతో కూడిన కొలువు నియమించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి 5సంవత్సరాల్లో 30లక్షలలు ఇళ్లునిర్మించినట్లు రుజువుచేస్తే నేను ఉరివేసుకుంటానని సవాల్ విసిరారు.అవినీతి ముఖ్యమంత్రి మరో మరో 50రోజుల్లో జైలుకు వెళ్లడం ఖాయమని టిడిపి జనసేన ప్రభుత్వం అధికారం చేపట్టి దుబారా తగ్గించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుబ తుందన్నారు. నర్సీపట్న -తాళ్లపాలెం రోడ్డుగోతులు పడిపోతే ప్రభుత్వం స్పందించలేదని,అన్‌రాక్ కంపెనీ చెందిన సూరపురాజుతో మాట్లాడితే తాళ్లపాలెం రోడ్డు తాత్కాలిక మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు.నర్సీపట్నం నియోజవర్గంలో ఎన్నికల సమయంలో ముందుగా లచ్చన్నపాలెంతోనే ప్రచారం ప్రారంభించడం అనవాయితీగా వస్తుందన్నారు. గతంలో ఇదే గ్రామం అత్యధిక మెజార్టీతో ఇచ్చి టిడిపిని గెలిపించేదన్నారు. ఈరోజు పోతల రాంబాబు ఇతర నాయకులు నాకు చూపించన అధరణ చూస్తే గత వైభవం మరలా వస్తుందని నమ్మకం కలిగిందన్నారు. అంతక ముందు లచ్చన్నపాలెం టిడిపి సీనియర్ నాయకులు పోతల రాంబాబు మాట్లాడుతూ గ్రామాన్ని తన స్వంత గ్రామంగా భావించి అయ్యన్నపాత్రుడు చేసిన అభివృద్ధి అచ్చున్నపాలెం ప్రజలు మరువలేరన్నారు. సభలో టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడుతోనే నర్సీపట్నం నియోజవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన గణత అయనకే చెల్లిందన్నారు. కార్యక్రమంలో అంతక ముందు మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు మండల జనసేనపార్టీ అధ్యక్షులు సేనాపతి శేషు వైసిపి ప్రభుత్వ వైఫల్యంపై మాట్లాడారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్‌నాయకులు అల్లు రామునాయుడు రుత్తల శేసుకుమార్ వబ్బులరెడ్డి గోవింద తమనారఅప్పలనాయుడు బుచ్చిరాంప్రసాద్ లాలం రాము సుర్ల గౌరీశంకర్‌రావు అల్లంపల్లి వెంకటరమణ బొడ్డుదేముడు అధిక సంఖ్యలో మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గోన్నారు.

## బిఎన్ఎల్ లెజెండ్స్ ఆధ్వర్యంలో విమెన్ ఇంట్రెప్రినేటర్స్ సమావేశం నిర్వహణ

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



విశాఖపట్నం, డాబాగార్డెన్స్ హోటల్ నార్త్‌వేలో బుధవారం విఎన్ఎల్ లెజెండ్స్ ఆధ్వర్యంలో విమెన్ ఎంట్రెప్రినేటర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ షర్మిల, వైస్ ప్రెసెడెంట్ సునీత, లావణ్య సెక్రటరీ మల్లికా, లీడ్ డాక్టర్ సౌజన్య, షర్మిల, రమనాగదేవ, యామిని, సునీత, పద్మజ, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు ప్రధాని మోడీ ఆసరా

### రాజ్యసభ సభ్యులు జీవీఎల్ వయోశ్రీలకు బాసట -గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాంపర్తి

విశాఖపట్నం, మార్చి 6. ప్రభాతవార్త



జాతీయ వయోశ్రీ యోజన పథకం కింద వయో వృద్ధులకు ప్రధాని నరేంద్రమోడీ ఆసరాగా, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు వయోశ్రీ లకు బాసటగా నిలిచారు. మంగళవారం శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణంలో వయోశ్రీ ఉపకారణంల గుర్తింపు శిబిరంకు ముఖ్య అతిధి గా విచ్చేసిన గౌరవంగా దర్శనదాస్ డీన్ భక్తి వేదాంత విద్యాపీట్, ముంబై విచ్చేసారు. వారు ప్రసంగిస్తు ప్రధాని మోడీ దివ్యంగులకు వయోశ్రీల సంక్షేమం కోసం అనేక పథకాలును రూపొందించారు. అని వీరికి విద్యా ఉపాధి అవకాశాలులో రిజర్వేషన్ పెంచారు. అని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవే అని ఆత్మ సాక్షాత్కారం పొందిన వారు ధన్యజీవులు అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వయో వృద్ధులు దివ్యంగులు సంక్షేమ శాఖ అధికారి గేదల జగదీష్ బాబు కొత్తవలస ఎంపిడిఓ, రాపర్తి జగదీష్‌కుమార్ ,గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఇస్కాన్ ప్రతినిధి సుబ్బారావు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో అలింకో ప్రతినిధిలు సోమనాథ్, అంకిత్, సోనాలి, గౌరీరెడ్డి, సీతం సుభాకర్, సుజాత, సుకన్య కోటేశ్వరరావు, అధిక సంఖ్యలో పాల్గొన్న వయోశ్రీలకు సేవలు అందించారు అని కార్యక్రమం కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ తెలియజేశారు.

## ముత్తంశెట్టి చేతులు మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



జీవీఎంసీ 6వ వార్డు లక్ష్మీవానిపాలెం లో ఉప్పాడ ప్రవీణ్‌కుమార్ తండ్రి ఉప్పాడ గురుమూర్తి (15సం) వూద్య ఖర్చులు నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని మాజీ మంత్రి భిమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బాదితునికి అందజేశారు. ప్రవీణ్‌కుమార్ కొద్ది సంవత్సరాలుగా రెండు కిడ్నీలు పాడైపోయాయి డయాలసిస్ సమస్యతో బాదపడుతూ హాస్పిటల్ చుట్టూ తిరుగతండటంతో వైద్యం కోసం అప్పులు చేసి చాలా ఖర్చు పెట్టారు. వైద్యం చేయించడం భారంగా మారవడంతో సాయం కోసం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ని ఆశ్రయించారు. ఈమేరకు ఆయన ఈ విషయాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా సీంఎం సహాయ నిధి నుంచి రూ. 1 లక్షల రూపాయల్ని అందజేశారు. ఈ మేరకు వైజాగ్ లో ఉన్న ఆయన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెక్కును ఉప్పాడ ప్రవీణ్‌కుమార్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసీపీ నాయకులు శ్రావణ్‌కుమార్ ,6వ వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం రాష్ట్ర ప్రజలకు ఉచితంగా అందించడమే ఆంధ్రరాష్ట్ర సమితి పార్టీ ధ్యేయం

### రాష్ట్రంలో అన్ని ఎమ్మెల్యే స్థానాలకు, ఎంపీ స్థానాలకు ఆంధ్రరాష్ట్ర సమితి అభ్యర్థులు పోటీ -ఆంధ్రరాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు వెల్లడి

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత వైద్యం ఉచిత విద్య అందించడమే ఆంధ్ర రాష్ట్ర సమితి ధ్యేయమని ఆంధ్రరాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జం జనం కోటేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఎదుగుదల యాత్రలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన ఆయన బుధవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే ద్వాక్రా మహిళలకు వేయి గజాల స్థలం ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. రేషన్ కార్డు ఉన్నవారికి సొంత భూమిని ఇచ్చి ఆ భూములు ఎర్రచందనం పండించుకునే విధంగా పది సంవత్సరాలుకు పది కోట్లు ఆస్తిపరులు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు విడదల వారిగా ముఖ్యమంత్రి గా చేస్తామని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడి ఉందని గత 40సంవత్సరాల కాలంగా తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణాల పదవులు పొంది రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా మిత్రులకు నెలకు పదివేల గౌరవ వేతనం అందిస్తామని, వృద్ధుల్య పింఛను ఉన్నంతవరకు ఇంటి వద్దకే వాలంటర్ వ్యవస్థ పర్మినెంట్ చేస్తామని అన్నారు. గ్రేటర్ అమరావతి చేస్తామని , ఉచితంగా ఇసుకను అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర సమితి ఉపాధ్యక్షురాలు జంజనం పద్మ, ఆంధ్రరాష్ట్ర సమితి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ భాషా ఎస్సీ సెల్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షులు చిల్లపల్లి గోపి, మహిళా విభాగం అధ్యక్షురాలు చిల్లపల్లి మల్లేశ్వరి పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే ఇదికదా...!

### ఎంపీ నిధులతో అంబేద్కర్ నగర్‌లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు -16వ వార్డులో ఎంపీ ఎంవివి సత్యనారాయణ

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



సంఘటనలతో మార్పులతో నూతన విధాన విధానం ద్వారా విద్యార్థికి మంచి భవిష్యత్తు అందివ్వడమే కదా నిజమైన అభివృద్ధి అంటే అని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు బుధవారం అంబేద్కర్ నగర్ ఇసుకతోట లో వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మీ అప్పారావుతో కలిసి ఎంపీ నిధులు 38లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు సిసిడ్రైన్లు నిర్మాణం కొరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎంవివి మాట్లాడుతూ విశాఖ పరిపాలనా రాజధాని కానున్న నేపథ్యంలో మరింత అభివృద్ధి చెందే విధంగా ఎన్నో కోట్ల రూపాయల వ్యయంతో నియోజకవర్గం పరంగా వార్డులు అభివృద్ధి చేశామని అన్నారు. ప్రపంచం తోపోటీపడే విద్యను ప్రభుత్వ పాఠశాలలో పేదలకు అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ఐడియాలజీకి రేపటి తరానికి ఆదర్శం అని పేదవాడికి ఆర్థికంగా ఎదగాలంటే పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను ఉచితంగా అందివ్వడం వలన ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. అటువంటి భావితరాల భవిష్యత్తుకు రూట్ మ్యాప్‌ను మన జగనన్న పేదలకు అందిస్తున్నారని గుర్తు చేశారు. విద్య వైద్యం పేదలకు ఉచితంగా అందించినప్పుడే అభివృద్ధి జరుగుతుందని నమ్మి, అందించే ఒకే ఒక్క నేత జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. ఇటువంటి దార్శనిక కలిగినటువంటి జగన్మోహన్‌రెడ్డి మరో మారు మళ్ళీ ముఖ్యమంత్రిగా కానున్నారు. ప్రజలకు ఏమి కావాలో పాదయాత్ర ద్వారా తెలుసుకుని అంతకుమించి హామీల అమలు చేసిన ఘనత కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి కే దక్కుతుందన్నారు. నిజమైన అభివృద్ధి జరుగుతుందో గ్రామస్తులు అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది గ్రామపెద్దలు సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు లు మహిళలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కన్వీనర్లు పాల్గొన్నారు.

## అలరించిన హిందీ, తెలుగు సినీ గీతాలు

జగదాంబ, మార్చి 6,ప్రభాతవార్త



కారాదా స్వర సంగమం సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో సంస్థ 21వ కార్యక్రమంలో భాగంగా కరోకే సినీ గీతాల సంగీత విభావరి ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో బుధవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సంఘ సేవకురాలు చెక్కా రమాదేవి, సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి, కళాసంఘాల ప్రతినిధులు భయ్యాశ్రీనివాస్,రమణమూర్తి తదితరులుజ్యోతి వెలిగించి ప్రారంభించారు. గాయకుడు లోకేష్ నిర్వహణలో జరిగిన ఈ సంగీత విభావరిలో నగరానికిచెందినగాయని, గాయకులు భయ్యాశ్రీనివాస్,మాధవ్, సురేష్‌కన్న, వెంకటేష్‌నాయుడు, వడ్డాది రాంబాబు, నీలు,లావణ్య, రంజిత, పావని,పద్మిని తదితరులు పాల్గొని తెలుగు, హిందీ సినీ గీతాలు ఆలపించారు.

## కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో...

### వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం -ముఖ్యఅతిథిగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ, మార్చి 6, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం 23వ వార్షికోత్సవం మరియు మహాశివరాత్రి మహూత్సవాలు పురస్కరించుకొని బుధవారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని మహాశివున్ని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాఅన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరై భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాదం అందజేశారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, బొట్ట కనకరాజు, ఆలయ అధ్యక్షులు కోల బంగారయ్య, కార్యదర్శి చల్లా రాజు, కోశాధికారి హేమసుందర్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెలగపూడి చేతుల మీదుగా ప్రసాదం వితరణ

ఆరిలోవ, మార్చి 6, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం 23వ వార్షికోత్సవం మరియు మహాశివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని బుధవారం ఆలయం ప్రాంగణంలో మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై భక్తులకు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్, జనసేన నాయకులు దూళి రఘు, ఆలయ అధ్యక్షులు కోల బంగారయ్య, కార్యదర్శి చల్లా రాజు, కోశాధికారి హేమసుందర్ మరియు కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

## విమ్స్‌లో అందుబాటులో నాణ్యమైన వైద్యసేవలు

### గత రెండేళ్లగా పెరిగిన ఓపి ఐపి రోగుల సంఖ్య -గ్యాస్ట్రోఎంటరాలజీ, బర్న్స్ వార్డుతో మరిన్ని సేవలు అందుబాటులోకి -రెండు కోట్ల రూపాయలతో అత్యాధునిక పరికరాలతో గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంగ ప్రారంభం-జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున




ఆరిలోవ, మార్చి 6, ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు బుధవారం రెండు కోట్ల రూపాయలతో అత్యాధునిక పరికరాలతో కూడిన గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాన్ని, బర్న్స్ వార్డును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లగా విమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు.ఇప్పటికే అవసరమైన వైద్యులు, పారామెడికల్, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో ప్రభుత్వం నియమించిందన్నారు. తద్వారా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్స్‌లో అందుబాటులోకి వచ్చాయన్నారు. గడిన రెండేళ్లగా ఓపి, ఐపి మూడంతులు పెరిగిందన్నారు. రూ. 2కోట్లతో గ్యాస్ట్రోఎంటరా లజీ విభాగం.. అత్యాధునిక వైద్య పరికరాలతో కూడినటువంటి గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం విమ్స్ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిందని, ఇందుకోసం రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేయగా అందులో ప్రభుత్వం రూ. 1.44 కోట్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ. 53 లక్షల రూపాయల విలువైన పరికరాలను అందజేయడం జరిగిందన్నారు.




వీటి ద్వారా గ్యాస్ట్రోఎంట్రాలజీకి సంబంధించినటువంటి సర్జరీలను, వైద్య పరీక్షలను సులభంగా రోగులకు అందించ వచ్చునన్నారు. ఈ విభాగానికి సంబంధించి ఇద్దరు గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు, ఒక సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. 18 బెడ్స్‌తో బర్న్స్ వార్డు... అగ్ని ప్రమాదంలో కాలిపోయిన రోగులు కోసం విమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా 18 బెడ్స్‌తో అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొని రావటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వార్డు నందు 40 శాతం కంటే తక్కువ కాలిన వారికి చికిత్స చేయడం జరుగుతుందన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యసేవలు... విమ్స్ ఆసుపత్రిలో అన్ని రకాల సర్జరీలు ఇతర వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా అభివృద్ధి చేసిన విమ్స్ ఆసుపత్రి ఉత్తరాంధ్ర ప్రజలకు ఒక వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డా॥ కె. రాంబాబు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## జగన్ పాలనలో విశాఖ అశాంతి నగరంగా మారింది

### రాష్ట్రానికి వైసీపీ పాలనలో జరిగింది ఏమిలేదు -టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖసిటీ, మార్చి 6 ప్రభాతవార్త



జగన్‌పాలనలో విశాఖ అశాంతి నగరంగా మారిపోయిందని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ లక్ష కోట్లు పెట్టి విశాఖను అభివృద్ధి చేస్తామని సీఎం జగన్ కల్లబొల్లి మాటలు చెప్పారు. రానున్న ఎన్నికలలో నేనే ముఖ్యమంత్రి అవుతాను విశాఖ లో ప్రమాణస్వీకారం చేస్తానాని జగన్ పగటి కళలు కంటున్నారని ప్రశాంత నగరంగా పేరు గాంచిన విశాఖ నగరం జగన్ పాలనలో అశాంతి నగరంగా మారిపోయిందని ఆయన ఆరోపించారు. కడప సంస్కృతిని విశాఖ జగన్ తెస్తారని ప్రజలు భయాందోళన చెందుతున్నారని చెప్పారు, విశాఖలో తీరప్రాంతం మొత్తం వైసీపీ నాయకులు కబ్జా చేసేవారు అని ఆరోపించారు.మైదాన ప్రాంతాన్ని వైసీపీ నాయకులు దోచుకోవడానికి సిద్ధమవుతున్నారని ఆయన తెలిపారు. విశాఖ నుంచి పరిపాలన చేస్తామని ఇప్పటికే అనేక తేదీలలో మార్చారని కేవలం ఓట్లు కోసమే జగన్ విశాఖ అభివృద్ధి చేస్తామని అంటున్నారని జగన్ మాయమాటలు చెప్పి ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ఎంతవరకు వచ్చిందో జగన్ చెప్పాలి అని డిమాండ్ చేశారు. వివేకాహత్య తరువాత రాయలసీమ ప్రజలు భూములు దోచుకొని ఏముఖంతో జగన్ రాజధాని కడతానని అంటున్నాట్లు తెలిపారు. విశాఖలో ఎన్ని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి ఎంత అప్పులు తెచ్చారో జగన్ చెప్పాలి అని ప్రశ్నించారు. విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలను జగన్‌మోహన్‌రెడ్డి తరిమేసి విశాఖ ను ఒకవైపు దోపిడి చేస్తూ మరో వైపు అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మరు అని అన్నారు. విశాఖలో ప్రజలకు రక్షణ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారని ఇప్పటివరకు ఎన్ని కోట్లతో విశాఖను అభివృద్ధి చేశారో చెప్పాలని వైసీపీకి అంతిమ యత్ర చేయడానికి ఉత్తరాంధ్ర ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమాజంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాలిశెట్టి అప్పన్న ఎర్నాగుల జగదీష్ పాల్గొన్నారు.

## ఏపీ సెట్ దరఖాస్తు గడపుపెంపు 14 వరకు దరఖాస్తుల స్వీకరణ

విశాఖసిటీ, మార్చి 6 ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష (ఏపీ సెట్ 2024) దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు ఏపీసెట మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జెరాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల నుంచి ఇచ్చిన అభ్యర్థులను పరిశీలించి దరఖాస్తు గడువును ఈనెల 14వ తేదీ వరకు పొడిగించామన్నారు. విద్యార్థులు ఎటువంటి అపరాదా రుసుము లేకుండా ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రూ.2వేల అపరాద రుసుముతో మార్చి 25 వరకు రూ.5 వేల అపరాద రుసుముతో ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఏపీసెట్ ప్రవేశ పరీక్షను 30 సబ్జెక్టులలో ఏప్రిల్ 28వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 8 రీజినల్ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తామని తెలిపారు.

## వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం




విశాఖసిటీ, మార్చి 6 ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా ఉద్యగుల కృషిని మరింత గుర్తించాలని వారి విజయాలను గుర్తించడం సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడం వంటి వివిధ కార్యకలాపాలు ఏర్పాటు చేయ్యాబడ్డాయి. బుధవారం డీఆర్ఎం కార్యాయలంలో రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఆంధ్రాయూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రొఫెసర్ కె.సీతామణిక్యం జెండర్ సెన్సిటైజేషన్‌పై ప్రసంగించారు. అవగాహన యొక్క ప్రాముఖ్యతను మహిళలు పని ప్రదేశాన్ని శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మహిళా అవార్డు గ్రహీతల కార్యక్రమాలు విశాఖపట్నం, కోరాపుట్, విజయనగరం, డీజల్‌లోకోషెడ్, ఎలక్ట్రకల్ లోకో షేడ్ తోపాటు మల్టీ డిసిప్లేనరీ జోనల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌తో సహా పలు ప్రదేశాలలో నిర్వహించబడుతున్నాయి.





మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని జీవీఎంసీ పరిధి లోని 35వార్డులోని మహిళలకు సీతంరాజు సుధాకర్ చీరలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వార్డు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఇప్పటి వరకు రూ.100.40 రైతులకు ఇన్‌పుట్ సబ్బిడి విడుదల

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున

విశాఖసిటీ, మార్చి 6 ప్రభాతవార్త




జిల్లాలో గతేడాది డిసెంబర్ మాసంలో సంభవించిన మిచాంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో నేడు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. 2023 సంవత్సరంలో కరువు, మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వలన నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన వన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బుధవారం బటన్‌నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయం మీడియా సమావేశ మందిరంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున డీసీసీబి చైర్మన్ కోలా గురువులు జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామితో కలిసి పాల్గొన్నారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని 4 మండలాలల్లో గల 218.43 హెకార్లలో 826 మంది రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. వారందరికీ రూ37.13 లక్షల ఇన్ ఫుట్ సబ్సిడీని నేడు రైతుల ఖాతాల్లో రాష్ట్రముఖ్యమంత్రి జమ చేసినట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం నమూనా చెక్కును రైతులకు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019సంత్సరంలో ఖరీఫ్ నుండి 2023 మిచాంగ్ తుఫాన్ వరకు మొత్తం 693.03 హెక్టర్లలో 3,369 మంది రైతులకు రూ100.40 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించినట్లు చెప్పారు. విపత్తుల కారణంగా 33శాతం ఎక్కువ పంటలు నష్టపోయిన రైతులకు రాబోయే సీజనులో పంటలు తీసుకోవడానికి లేదా దిగుబడి తగ్గింపును భర్తీ చేయడానికి అవసరమైన విత్తనం,ఎరువులు, ఇతర ఇన్‌పుట్‌లను కొనుగోలు చేయడానికి సహాయం చేయడం కోసం ఇన్ ఫుట్ సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు.

## ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో బాధితులకు పెన్షన్లు అందజేత

### యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమాకుమారి

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రతినెల ఇస్తున్న పెన్సన్లు ను బుధవారం వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాలు మేరకు ఆయన సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్,విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్ పిల్ల రమాకుమారి బాధితులకు పింఛన్లను అందజేశారు. ఈమేరకు 61వ వార్డులో 6మందికి, 63వ వార్డులో 5మందికి, 40వ వార్డు 2 మందికి, 62వ వార్డు లో 18మందికి ఆమె అందజేయడం జరిగింది.



ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వ పరంగా పెన్షన్లు అందే విధంగా మీ ఆనంద్‌కుమార్ చర్యలు తీసికోవడం జరుగుతుందని ఈ విషయమే కలెక్టర్‌తో కూడా మాట్లాడటం జరిగిందని ఆమె బాధితులకు తెలియజేశారు. ప్రభుత్వ పరంగా పెన్షన్లు వచ్చేంతవరకు ఎదవిధిగా ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో మీకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఆమె పెన్షన్ దారులతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయా వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు మండలపార్టీ అధ్యక్షులు సచివాలయం కన్వీనర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపీ అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిన్న విడుదల చేసిన డిక్లరేషన్ హాస్యాస్పదం

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం మండల జెసిఎస్ ఇన్‌చార్జి,కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నిన్న విడుదల చేసిన బిసి డిక్లరేషన్ హాస్యాస్పదంగా ఉందన్నారు.కేవలం ఎన్నికల ముందే బిసిలు గుర్తుకు వచ్చే టిడిపికి ఇప్పుడు కొత్తగా బిసిలుఉద్ధరిస్తాననడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక నామినేటెడ్‌పదవుల్లో, చట్టసభల్లో సుమారు 50శాతంకు పైగా బిసిలకు రిజర్వేన్‌కల్పిస్తున్న తరుణంలో టిడిపి అధికారంలోకి వస్తే 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం అనడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. బిసిలకు తోలు తీస్తాం-తోకలు కత్తిరిస్తాం అంటూ న్యాయమూర్తులుగా బిసిలు పనికిరారు అని చంద్రబాబు న్న మాటలు ప్రజలు ముఖ్యంగా బిసిలు ఎప్పటికి మర్చిపోరన్నారు.సిఎంవైఎస్ జగన్ గత ఐదేళ్ళలోబిసిలకి వివిధ పథకాల రూపంలో ఏకంగా రూ.1.78 లక్షల కోట్లువెచ్చింంచిన సంగతినిగుర్తు చేసారు. అంతేకాకుండా 6 లోక్‌సభ ఎంపిలు, 4రాజ్యసభ ఎంపిలు, 9 మంత్రి పదవులు,2 డిప్యూటీ సిఎంలు, 31 మంది ఎమ్మెల్యేలు, 22 మందికి ఎమ్మెల్సీలు, 90 వేల మందికి వివిధ నామినేటెడ్ పదవులు ఈ విధంగా కేవలం 5ఏళ్ళ పాలనలో బిసిలకు చేసిన మేలు బిసిలుఎన్నటికి మర్చిపోరన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పి.ఎమ్.పాలెం బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 9372528381

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 26.03.2024 మంగళవారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పి.ఎమ్.పాలెం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైనసూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
| --- | --- | --- |
| 283816540000646 | రాజేంద్ర నక్కా, తండ్రి: నక్కా దానయ్య, డి.నెం.1-76, కొమ్మాది గ్రామం, విశాఖపట్నం | 34.50 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 26.03.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "పి.ఎమ్. పాలెం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 07.03.2024 సం/- బ్రాంచ్ మేనేజర్

## గిరిజన ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కృషి

### జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత -రూ.2.82 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు -రూ.4.45 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపనలు -మొత్తం రూ.7.50 కోట్లతో పనులు : జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, పీఓలు




పాడేరు, మార్చి6, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత స్పష్టం చేశారు. బుధవారం ఐటిడిఏ కార్యాలయం అవరణలో జరిగిన పలు అభి వృద్ధి పనులు శంఖుస్థాపన కార్య క్రమాలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్‌తో కలిసి అరకు నియోజక వర్గం, పాడేరు నియోజకవర్గంలో చేపట్టి పలు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయసునీత మాట్లాడుతూ ఐటిడిఏ పిఓ చొరవతో ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అరకు, పాడేరు నియోజక వర్గంలో రూ.రూ.55 లక్షలతో నిర్మించిన 11 హాత్ బజార్లు, రూ.144లక్షల వ్యయంతో నిర్మించిన 9 వ్యవసాయదారుల ఉత్పత్తి కేంద్రాలు, రూ.50 లక్షలతో నిర్మించిన భీమవరంలో నిర్మించిన పబ్లిక్ హెల్త్ సెంటర్ యూనిట్, రూ.32.45 లక్షలతో నిర్మించిన ఐదు షేడ్ నెట్ వ్యవసాయ యూనిట్లకు ప్రారంభోత్సవాలు స్థానిక ఎమ్మెల్యే, పీఓలతో కలిసి చేయడం జరిగిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ. 210 లక్షల వ్యయంతో పాడేరు మండలం కించూరు నుండి వల్లాయి గ్రామం వరకు తారురోడ్డు, కించూరు నుండి బొంజంగి వరకు రూ.75 లక్షలతో తారు రోడ్డు, బడిమెలనుండి వల్లాయి గ్రామం వరకు రూ.160 లక్షల వ్యయంతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసామన్నారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ రూ.4.45 కోట్లతో రహదారులకు శంకుస్థాపనలు చేశామన్నారు. 2018లో మంజూరై హాత్ బజార్లు, గత ఏడాది మంజూ రైన షెడ్నెట్స్ పనులను అతి తక్కువ కాలంలో పూర్తి చేసారని ఇంజనీరింగ్ అధికారులను పీఓ అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రూ.50 లక్షల వ్యయంతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. అనంతగిరి మండలం భీమవరం, దుంబ్రిగుడ, లోతుగెడ్డ, లంబసింగి, జి.మాడుగుల మండలాలకు మంజూరయ్యా యని చెప్పారు. భీమవరం పబ్లిక్ సెంటర్ నిర్మాణాం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలకు పోరాటాలు చేస్తున్నామన్నారు. రోడ్లు మంజూరు చేసి పూర్వపు కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. బడిమెల, వల్లాయి రోడ్లు నిర్మించడం శుభ పరిణామమన్నారు. ఆ గ్రామాలకు ద్విచక్రవాహనంపై వెళ్లడం జరిగిందన్నారు. రోడ్లు, షేడ్నెట్లు, హాత్ బజార్లును ప్రారంభించామన్నారు. రూ.7.50 కోట్లతో పనులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఇఇలు డి.వి.ఆర్. ఎం.రాజు, కె.వేణు గోపాల్, డి.ఇ అనుదీప్, పాడేరు ఎంపిపి ఎస్.రత్నకుమారి, డి.ఆర్.డి.ఏ పిడి వి.మురళి పాల్గొన్నారు.

## 2,868 మంది రైతులకు రూ.1.53 కోట్లు ఇన్ ఫుట్ సబ్సిడీ పంపిణీ

### 1294.58 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని వర్చువల్‌గా విడుదల చేసిన ముఖ్యమంత్రి -జిల్లా నుంచి పాల్గొన్న కలెక్టర్, అధికారులు రైతులు

పాడేరు, మార్చి6,ప్రభాతవార్త



ఖరీఫ్ వర్షాభావం వల్ల, మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సీజన్ ముగిసేలోగా రైతన్న లకు తోడుగా, అండగా ప్రభుత్వం ఉంటుందనే భరోసాను కల్పిస్తూ అడుగులు ముందుకేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ముఖ్యమంత్రి తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో సమావేశమై రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీని బటన్ నొక్కి రైతుల ఖాతాలకు జమ చేసారు. జిల్లా నుండి ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పాల్గొని వీక్షించారు. అనంతరం జిల్లాలోని ఖరీఫ్ వర్షాభావ పరిస్థితులు, మిచాంగ్ తుఫాను ప్రభావంతో పంట నష్ట పోయిన 2,868 మంది రైతులకు రూ.1,52,73,797లు ఇన్ ఫుట్ సబ్సిడీ నమూనా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మిచాంగ్ తుఫాన్ వల్ల సుమారు 1093 హెక్టార్లలో వివిధ పంటలు నష్టపోయిన 2686 మంది రైతులను గుర్తిం చడం జరిగిందన్నారు. ఏ సీజన్‌లో జరిగిన నష్టాన్ని అదే సీజన్‌లో నష్ట పరిహారం అందించటం గొప్ప విషయమని, రైతులందరూ ఈ ప్రభుత్వానికి కృతజ్ఞులుగా ఉండాలని సూచించారు. పంట వేసిన వెంటనే ఇ-క్రాప్ నమోదు, పంట నష్ట బీమా కల్పించి నష్టపోయిన వెంటనే పరిహారం చెల్లించడంవల్ల రైతులు ఆనందంలో భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు సరస్వతి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఎస్‌బిఎస్ నంద్, పి.రమేష్ కుమార్‌రావు, ఇతర వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సీతంలో పారిశ్రామిక అగ్ని భద్రతపై అవగాహన కార్యక్రమం

మాధవధార, మార్చి 6, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజ నీరింగ్ కళాశాలలో జాతీయ భద్రతా వారో త్సవాల సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పారిశ్రా మిక అగ్ని భద్రతపై అవగాహన కల్పించేం దుకు లమన్ అకాడమీ ఫర్ ఫైర్ సేఫ్టీ సంస్థ ప్రిన్సిపాల్ ఉస్మాన్ ఖాన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఉస్మాన్ ఖాన్ పారిశ్రామిక రంగ కార్మికులకు సమగ్ర భద్రతా శిక్షణ, ప్రమాదాల గుర్తింపు, అత్యవసర ప్రతిస్పందన ప్రోటోకాల్‌లు వంటి కీలకమైన అంశాలను, వ్యక్తిగత రక్షణ పరికరాల, ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే ఆర్పడానికి అనేక రకాల మంటలను ఆర్పే పరికరాలను ఎలా ఉపయోగించాలో తెలిపారు. అదేవిధంగా అగ్నిమాపక, పారిశ్రా మిక భద్రతలో మెకానికల్ ఇంజనీర్ల ముఖ్యమైన పాత్రను వివరించారు. ఈ రంగంలో ఉపాధిని మెరుగు పరచడానికి ఇంజనీరింగ్ తరువాత డిప్లొమా ఇన్ ఫైర్ సేఫ్టీ కోర్సులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సత్య విద్యాసంస్థలు డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూజాతీయ భద్రతా వారోత్సవాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ పారిశ్రామిక ఫైర్, భద్రతలో, సేఫ్టీ ఇంజనీర్ ప్రాముఖ్యతను వివరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సీ.హెచ్.వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి అవగాహన కార్యక్రమం నిర్వహించడం చాలా అవసరమని, అలాగే పూర్వ మెకానికల్ విద్యార్థులు ఫైర్ సేఫ్టీ ఇంజనీర్లుగా ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగం పొందారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

### మారుమూల ప్రాంత ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి -ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టండి : జెసి భావన వశిస్ట్

గూడెంకొత్తవీధి, మార్చి 6 ప్రభాతవార్త



ఎన్నికల నిర్వహణను పటిష్టంగా అమలు చేయాలని ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేసే భద్రత కల్పించాలని జాయింట్ కలెక్టర్ భావన వసిస్ట్ అన్నారు. బుధవారం జీకేవీది మండలం లో పర్యటించిన ఆమె రింతాడ, ఏబులం, లక్కవరపుపేట, పెదవలస, నిమ్మలపాలెం, సంకాడ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. మారుమూల ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరిగేలా స్థానిక అధికారులు చర్యలు చేపట్టాలని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అవగాహనాలేమితో మారుమూల ప్రాంత ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోలేక పోతున్నారని ఓటర్లను చైతన్య పరిచి ప్రతి గ్రామంలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలైన విద్యుత్తు త్రాగునీరు వికలాంగులకు అణువుగా ర్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో జీకేవీధి తహశీల్దార్ రత్న కుమార్, ఉపతహశీల్దార్ కుమారస్వామి, సెక్టర్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, బిఎల్వోలు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహదేవ్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు టిడిపి మేనిఫెస్టో పంపిణీ- విస్తృత ప్రచారం

నక్కపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



నక్కపల్లి గ్రామంలో శంఖారావం పేరుతో రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారధ్యంలో నక్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అద్దూరి లోవరాజు నాయకత్వంలో బుధవారం నాడు రెండవ దఫా ప్రచారంలో భాగంగా నక్కపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేశారు. నక్కపల్లిలో ఉన్న ఉపాధి హామీ పథకం కూలీలతో మహిళలకు మేనిఫెస్టోలో ఉన్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మీసాల ఉమామహేశ్వరరావు, పెద్దిరెడ్డి రమేష్, కొప్పిశెట్టి వీరబాబు, అద్దూరి భూషణం, అల్లాడ తాతారావు, అల్లడ రాము, సక్కుర అప్పారావు, పిచ్చి పులుసు నాగేశ్వరరావు, మొండి నానాజీ, కొల్లాడి నాగు, లోడా నాని బాబు, లోడా ఏసు, బద్ది అప్పారావు, కొల్నాటి నాగు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అభివృద్ధి మాటల్లోనే...



మునగపాక, మార్చి 6, ప్రభాతవార్త

వైసీపీ అభివృద్ధి అంతా మాటల్లోనే తప్ప చేతల్లో కనిపించడం లేదని మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తోటాడ పంచాయితీలో గల గవర్ల అనకాపల్లి దగ్గర గల కొత్త బ్రిడ్జ్‌కు అప్రోచ్ రోడ్డు నిర్మించాలంటూ తోటాడ గ్రామ శాఖ కార్యదర్శి పొలమరశెట్టి మురళి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావుతో కలిసి స్థానిక టిడిపి నాయ కులు కార్యకర్తలు ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ బ్రిడ్జ నిర్మాణం కొరకు 2012సం. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్డిఎఫ్ నిధులు కింద కోటి 13 లక్ష రూపాయలతో పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి నిర్మించడం జరిగిందని, అప్పటినుండి ఇప్పటివరకు అప్రోచ్ రోడ్ నిర్మాణం జరగలేదన్నారు. అప్పటి శాసనసభ్యులే ఇప్పుడు ఉన్నా ఇప్పటికీ అప్రోచ్ రోడ్ నిర్మాణం అతీ గతీ లేకపోవడం శోచనీయమని అన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో అభివృద్ధి ఏ రీతిన జరుగుతుందో ఈ బ్రిడ్జి గుండా వెళ్లే ప్రజానీకాన్ని అడిగితే తెలుస్తుందని గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో ఏనాడు ఈ బ్రిడ్జి మీద స్థానిక శాసనసభ్యులు గాని స్థానిక నాయకులు గానీ దృష్టి పెట్టకుండా మేము ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకోవటం సిగ్గుచేటని అన్నారు.అలాగే ఈ వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో వేలాది కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి దోచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ నోచుకోలేదని దానికి పెద్ద ఉదాహరణ ఈ గవర్ల అనకాపల్లి బ్రిడ్జియేనని ఈ బ్రిడ్జి గుండా సమీపాన ఉన్న ఎన్టిపిసికి వందలాది వాహనాలతో కూడిన జనాలు నిత్యం ప్రయాణిస్తూ ఉన్న స్థానిక శాసనసభ్యులకు ఏమాత్రం దృష్టి పెట్టకపోవడం ఈ నియోజకవర్గం మీద ఈ వైఎస్సార్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, యలమంచిలి తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, కాండ్రేగుల నాగేంద్ర, పాలిపిని అప్పారావు, జెకె నాయుడు, సబ్బి శ్రీనివాసరావు, కొయ్య రమణ, ఆళ్ల సాంబశివరావు, భీశెట్టి నాగేశ్వర రావు, ఎర్ర రాము, ఇల్లా రాజు, జెర్రీపోతుల నాయుడు, పల్లా సన్యాసిరావు, చదరం భాస్కరరావు, బొడ్డెడ రాము, ఆళ్ల వెంకటేష్, కర్రీ అప్పారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జానకిని అభినందించిన మాజీ ఎంపీ పప్పల

మునగపాక, మార్చి 6 ప్రభాతవార్త



తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన ఆడారి జానకిని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, దానికి జానకి నియామకం నిదర్శనమని అన్నారు. పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో జానకి తనవంతు కృషిని అందిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళల ఓట్లే కీలకం కనుక పార్టీలో కీలకపాత్ర పోషించాలని జానకికి చెప్పారు. జానకి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక పదవిని అప్పగించిన నాయకుల నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు.

## లైంగిక దాడి చేసిన ఉపాధ్యాయుడు శివకోటి దుర్గాప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి




### మునగపాకలో నిరసన చేసిన ప్రజా సంఘాలు

మునగపాక, మార్చి 6, ప్రభాతవార్త

మునగపాక ఎస్సీ కాలనీ విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన ఉపాధ్యాయుడు శివకోటి దుర్గా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని ఐద్వా మహిళా సంఘం, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. బుధవారం మునగపాకలోని బాధిత కుటుంబాన్ని సంఘం ప్రతి నిధులు పి.మాణిక్యం, డి.డి వరలక్ష్మి, ఎస్.ఎఫ్.ఐ నాయకులు రమణ, తరుణ్ తదితరులు పరామర్శించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని,దోషి దుర్గాప్రసాద్‌ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే మహిళ, విద్యార్థులతో పెద్దఎత్తున ఆందోళ చేస్తామని హెచ్చరించారు.

## ప్రజల సంతోషం సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన

### పేద ప్రజల పక్షపాతి- మళ్లీ కావాలి ముఖ్యమంత్రి -దారకొండలో సచివాలయ ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, మార్చి 6 ప్రభాతవార్త



పేదలంతా ఆనందంగా ఉండాలంటే జగన్మో హన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాలకు వ్యత్యాసాన్ని గమనించాలని ఆ ప్రభుత్వం కంటే జగనన్న ప్రభుత్వం మెరు గైన సేవలు అందించిందనుకుంటేనే ఆశీర్వ దించాలని కోరారు. జీకేవీధి మండలం దార కొండ గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి బుధవారం ప్రారంభించారు. గతంలో ఏ పని కావా లన్నా మండల కేంద్రంలోనో జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిందే తప్ప మరొక మార్గం లేదన్నారు. కానీ నేడు వ్యవసాయ పనిముట్లు కావాలన్నా, సర్టిఫికెట్ కావాలన్నా, ఇతర ఏ అవసరాలు తీర్చుకోవాలన్నా మీ గ్రామంలో ఉన్న సచివాలయానికి వెళ్తే చాలు అని ఆమె చెప్పారు. ఇంత గొప్ప వ్యవస్థను తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డికి గిరిజనులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. జీకేవీధి మండలం భౌగోళికంగా చాలా పెద్దది అందులోనూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని ఈ మండలం ఈరోజు అభివృద్ధి దిశగా అడుగులు పడుతుండడం జగన్ సీఎం అయ్యాకే అన్నారు. ఇప్పుడూ మీ గ్రామంలో సచివాల యం, మీ గ్రామంలో స్కూల్, వెల్ నెస్ సెంటర్, ఆర్ బీకే కేంద్రాలను ఈరోజు మనం చూడగలుగు తున్నామన్నారు. ఇదంతా అభివృద్ధిలో మార్పు కాదా? అని ఆమె అన్నారు. సంక్షేమ పథకం అంటే తెలియని వారు కూడా ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానం వల్ల ఆర్థిక అభివృద్ధి దశగా సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొంది అడుగుల వేస్తున్నారు. గతంలో అధికారులు ఎలా ఉంటారో చూడని గిరిజనలు ఈరోజు వాళ్ళ గ్రామంలోనే సచివాలయంలోని అందుబాటులో ఉండే వారి సమస్యలు పరిష్క రించే వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని అంటే ఇంతకన్నా పెద్ద మార్పు ఇంకేం కావాలన్నారు. పేదల మంచి కోరే నాయకుడు ఎప్పుడూ ఉండాలని రెండు నెలల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓటర్లందరూ ఆలోచన చేసి అభివృద్ధికి మారుపేరైన వైకాపా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ బాధ్యతను స్వీకరిస్తేనే పథకాలన్నీ కొనసాగుతాని మనమంతా సంతోషంగా ఉంటామని చెప్పారు.

### ఒక దారకొండ పంచాయితీకే 450 ఆర్వోఎఫ్ఆర్ పట్టాలిచ్చాం..

పోడు వ్యవసాయ మీద జీవనం సాగిస్తున్న గిరిజన రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ఆదివాసీలకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలిచ్చిన విషయం గుర్తు చేస్తూ దారకొండ పంచాయితీ పరిధిలోని 450 ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలివ్వడం జరిగిందని చెప్పారు. టిబిటి నాన్ టిబిటి ద్వారా దారకొండ ఒక పంచాయితీకి రూ.27 కోట్లను ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో అందించిందన్నారు.

### అర్హులకు ఇళ్ల పట్టాలు...

సొంతింటి కల నెరవేర్చడం కోసం అర్హులైన ప్రతి ఒక్కరికీ జగన్మోహన్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేసి మరి ఇంటి పట్టాలను అందిస్తున్నారన్నారు. ఈ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం కూడా రూ.లక్ష 80 వేలు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, స్థానిక ఎంపిటిసి రామన్న, ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివరత్నం, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు దేవుడు, ఆనంద్ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, పిఎసిఎస్ చైర్మన్ కుమార్, సీలేరు ఎంపిటిసి సాంబమూర్తి, గుమ్మిరేవుల సర్పంచ్ కమల, సీలేరు సర్పంచ్ కొర్ర దుర్గో, నాయకులు మోహన్ రావు, అంజి, గోపాల్, సతీష్, స్వర్ణలత, లోవ, చింతపల్లి మండల అధ్యక్షులు మోరి రవి, చింతపల్లి ఎంపిటిసి పద్మ, నాయకులు, కార్యకర్తలు అధికారులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

### మహాశివరాత్రి రోజున భారీ అన్న సమారాధన : ప్రధాన అర్చకులు వెంకన్న

అరకులోయ, మార్చి 6, ప్రభాతవార్త



అరకులోయ పురవీధుల్లో బుధవారం సాయం త్రం శ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు భక్తిశ్రద్ధలతో కన్నుల పండగగా జరిగింది. ఈనెల 8న జరగ నున్న మహాశివరాత్రిని పురస్కరించు కొని, మాఘ మాస బహుళ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. శివాలయం ప్రధాన అర్చకులు వెంకన్న నేతృత్వంలో ఆలయ అర్చకులు మూర్తి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించగా,అరకులోయ భక్తులు ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా మహాశివరాత్రి రోజున శివాలయం వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమంను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాన అర్చకులు వెంకన్న విలేకరులకుతెలిపారు. అలాగే మహాశివరాత్రి సందర్భంగా శివాలయం వద్ద 8వ తేదీ శుక్రవారం ఉదయం 4 గంటల నుండి నాలుగున్నర గంటల వరకు సుప్రభాత సేవ, గణపతి పూజ ఉంటుందని, అలాగే మధ్యాహ్నం 12గంటల వరకు భక్తుల గోత్రనామాలతో ఏక వారాభిషేకాలు, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సహస్ర ఘట్టాభిషేకం, 1008 బిందెలతో స్వామివారికి జలాభిషేకం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాత్రి 9 గంటల నుండి 12గంటల వరకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాత్రి 12గంటల నుండి మరిసటి రోజు రెండు గంటల వరకు విశేష అభిషేకం నిర్వహించబడుతుందని తెలిపారు.

## బీసీల పేరుతో టిడిపి ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుంది

### బీసీలకు నిజంగా న్యాయం చేసింది వైసిపి ప్రభుత్వం -టిడిపికి గట్టి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత బీసీలదే -బీసీలకు ఏం చేశారని గర్జన : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ




చోడవరం, మార్చి 6, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో బీసీలను ఉపయోగించు కుని లబ్ధి పొందాలని తెలుగుదేశం పార్టీ చూస్తుం దని అనే పద్యంలోనే బీసీల పేరుతో తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. మంగళ వారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బీసీల అభ్యున్నతికి ఏం చేశారని వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇచ్చారని ప్రశ్నించారు. బీసీ డిక్లేరేషన్ చెప్పి ఏం చేశారని ప్రశ్నించారు. బీసీలకు స్వయంగా నిర్ణయం తీసుకునే అధికారం కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. గట్టిగా మాట్లాడితే తోక కట్ చేస్తానంటూ బెదిరించిన చంద్రబాబు ఈరోజు బీసీలపై కపట ప్రేమ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. చివరకు ఎస్సీ సామాజిక వర్గాన్ని కూడా కించ పరిచే విధంగా మాట్లాడిన చంద్రబాబు బీసీలు పార్టీని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగిందంటే అది ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జరిగిందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి వారి సంఖ్యామానికి వారి శ్రేయస్సుకు ఎన్నో పథకాలు అమలు చేయడంతో పాటు వారికోసం వారికోసం నిర్ణయాలు తీసుకున్నందుకు బీసీ ఉప ముఖ్యమంత్రి కూడా నియమించిన ఘనత తమ పార్టీకి దక్కింది అన్నారు. అలాగే గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేయని విధంగా బీసీలో 56 ఉప కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారికి అధికారం నుంచి నిధులు ఇచ్చి వారి సంఖ్యామానికి బాటలు వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ఈరోజు బీసీల గురించి మాట్లాడే హక్కు తమకే ఉందని చెప్పారు. అమాయకులైన బీసీలను ఓటు బ్యాంకు రాజకీయంతో మోసం చేద్దా మని చంద్రబాబు చూస్తున్నారని అలాంటి కపట నాటకాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల పేరుతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చంద్రబాబు అన్నా, పన్నుతున్నారన్నారు.. తమ ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి చేపట్టిన కార్యక్రమాలు ఆధారాలతో సహా నిరూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు రాష్ట్రంలో గల 25 పార్లమెంటు స్థానాల్లో పది పార్లమెంట్ స్థానాలు బీసీలకే కేటాయించిన ఘనత కూడా తమ పార్టీకి దక్కిందన్నారు. వాటిలో నాలుగు రాజ్యసభ, ఆరు పార్లమెంటు స్థానాలని చెప్పారు ఇంత పెద్ద మొత్తంలో టిడిపి ఎప్పుడైనా చేసిందా అంటూ ప్రశ్నించారు. ఇంకా బీసీల కోసం తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని అయితే అధికారం కోసం తెలుగుదేశం పార్టీ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందన్నారు. ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాలకు కూడా తమ ప్రభుత్వం న్యాయం చేసిందని అభివృద్ధికి బాటలు వేసిందని ఈ నేపథ్యంలో ప్రజలంతా గమనిం చాలని విజ్ఞప్తి చేశారు. బీసీల కోసం ఏం చేశారనీ బీసీ గర్జన నిర్వహిస్తున్నారు అంటూ ఎమ్మెల్యే దేశం వారిని ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ఎన్ని గర్జనులు పెట్టుకున్న చివరకు తమ పార్టీ విజయం సాధిస్తాదని, మరలా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఇది తధ్యమన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, పార్టీ నాయకులు డి.వెంకట్రావు ఎం,శ్రీకాంత్, చందు రాంబాబు, పుల్లెట్ వెంకటరావు పాల్గొన్నారు.

## చోడవరం ప్రాంత సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్

చోడవరం, మార్చి 6, ప్రభాతవార్త



రేపు అనకాపల్లి జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని చోడవరం ప్రాంత సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ యువత డిమాండ్ చేసింది. నిరుద్యోగులు, చెరకు రైతులు, మహిళలతో చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు ఇతర ముఖ్య నాయకులు కలిసి కలవబోతున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా రాజు మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు సం వత్సరాల 10 నెలల నుండి చోడవరానికి వైసిపి ప్రభుత్వం చేసింది శూన్యమని ఈ జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి నేరుగా తీసుకెళ్తామని అన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నక్కపల్లి, మార్చి 6, ప్రభాతవార్త

నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం నక్కపల్లి తాలూకా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. అనేక మంది దంప తులతో సామూహికంగా సత్యనారాయణ వ్రతాలు చేయించారు. మాఘమాసం ఏకాదశి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. శ్రీపాద ప్రణవ్ రాం, డీవీ రామారావు, పండు శర్మ, తేజ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. గణపతిపూజ, మండపారాధన, అష్ట దిక్పాలకులు ఆవాహనం, కలశ స్థాపన చేసి, స్వామి వారి వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధూప, దీప, నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ప్రసాదాలను పంపిణీ చేశారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఉపమాక దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదా చార్యులు, ఆలయ మాజీ చైర్మన్ పెంకుల రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయండి : ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి..

నక్కపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ నిర్వాసి తులకు భూములకు, చెట్లుకు పూర్తి స్థాయి లో ప్యాకేజీ ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నివాసాలు కోల్పోతున్న వారి కుటుంబంలో పద్దెనిమిది సంవత్సరా లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఇరవై ఐదు లక్షలు, భూ సేకరణ ద్వారా ఉపాధి కోల్పో తున్న రైతులు, కూలీలు, మత్స్యకారులకు, దళితులకు, ఇతర చేతివృత్తిదారులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సభలో డిమాండ్ చేశారు. ఆ కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పదిహేను లక్షలు రూపాయలు ప్యాకేజీ ఇవ్వాలని, మత్స్యకారుల ఉపాధి కొరకు ఫిషింగ్ జెట్టి నిర్మించాలని, చందనాడ దళితుల గుల్ల బట్టీలు డి-ఫారం భూములకు, దోనివాని లక్ష్మీపురం గ్రామంలో పేదలు సాగు చేస్తున్న సర్వేనెంబర్‌లో గల భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బుధవారం దోనివాని లక్ష్మీ పురం గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాయకరావుపేట శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావుకి, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డా.బి.వి.సత్యవతికీ, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులుకి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, దోనివాని లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ గింజాల వెంకటరమణలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేసి నిర్వాశితులను ప్యాకేజీ చెల్లించి ఆదుకుంటామని, హామీ ఇచ్చారని అందువలన రేపు అనకాపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి దృష్టికి ఈ నిర్వాసితుల సమస్యలు తీసుకువెళ్ళాలని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన నాయకులు తప్పనిసరిగా ఈ సమస్యను రేపు అనకాపల్లి వస్తున్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి నిర్వాసితులకు ఆదుకుంటామని తెలిపారు. కాపు కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వీసం రామకృష్ణ, లొడగల చంద్రరావు, కిల్లాడ క్రిష్ణ, సూరకాసుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## మై హోమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం..

యలమంచిలి, మార్చి6, ప్రభాతవార్త




యలమంచిలి మండలం, ములక లాపల్లి గ్రామం నందు గల మై హోమ్ ఇండస్ట్రీస్ సిఎస్ఆర్ నందు భాగంగా యలమంచిలి మండలం పులపర్తి గ్రామం లో గల జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ పులపర్తి, కృష్ణా పురం లక్క వరం గుండ్రుబిల్లి ప్రైమరీ స్కూల్ విద్యార్థినీ విద్యా ర్థులకు సామాజిక బాధ్యతలో భాగంగా ఉచిత వైద్య శిబిరంను బుధవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 266 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక వైద్య నిపుణులచే (హిమోగ్లోబిన్, కళ్ళు, దంతములు, సాధారణ సమస్యలు, గైనిక్ సమస్యలు) మొదలగు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడమైనదని మైహోమ్ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) విహెచ్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మై హోమ్ ఇండస్ట్రీస్ సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఇక్కడ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని పిల్లలు మీ ఆరోగ్య సమస్యలకి డాక్టర్స్ దగ్గర తగిన మందులు తీసుకోవాలని తెలిపారు. పిల్లలు ముఖ్యంగా వారి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తులో ఏదైనా సాధించవచ్చునని, విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ముందుకు వెళ్ళడానికి క్రమశిక్షణతో పాటు లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నత స్థితిలోకి వెళ్ళాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జిఎం (ఆపరేషన్) బి.రామస్వామి సీనియర్ డి.జి.ఎం (పి. అండ్.ఎ) ఎల్.శ్రీని వాసరావు, డిస్పెన్సెరి సీనియర్ ఆఫీసర్ రాజు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైజాగ్ చేరుకున్న ష్నైడర్ ఎలక్ట్రిక్ 'ఇన్నోవేషన్ యాత్ర'

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఆటోమేషన్ యొక్క డిజిటల్ పరివర్తనలో గ్లోబల్ లీడర్ అఇనష్నైడర్ ఎలక్ట్రిక్,భారతదేశలో కంపెనీ కార ్యకలాపాల 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్‌లో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇన్నోవేషన్ యాత్రను ప్రారంభించింది.ఈ యాత్రలో ప్రధామైనది కార్బన్‌న్యూట్రల్ మొబైల్ ఇన్నోవేషన్ హబ్ ఆన్ వీల్స్.ఇందులో ష్నైడర్‌ఎలక్ట్రిక్ యొక్క ఐఒటి అనుసంఆనిత సొలూ ్యషన్‌లు, కనెక్ట్‌చేయబడిన ఉత్పత్తిసమర ్ఖణలు, భారతదేశంలో కంపెనీ పరిణామం, భారతదేశపురోగతికి తోడ్పడటంలో దాని పాత్ర ప్రదర్శిస్తున్నారు. ఇటీవల మొబైల్ ఇన్నోవేషన్‌హబ్ ఉత్తర, మధ్య, పశ్చిమమరియు దక్షిణ భారతదేశంలోని అనేక నగరాలను కవర్‌చేసి వైజాగ్‌కు చేరుకుంది. ఈ యాత్ర వైజాగ్‌లో 200కి పైగా కస్టమర్‌లు,ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, ఆనెల్ భాగస్వాములు మరియు ప్రభావశీలులను అకర్షించింది. ఈ కార్బన్ న్యూట్రల్ యాత్ర 6 నెలల్లో భారతదేశంలోని 60కి పైగా నగరాలకు ప్రయాణిస్తుది. దేశంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ యొక్క 60 ఏళ్ళప్రయాణం ఐఒటి ఎలక్ట్రిసిటీ 4.0 డిజిటలైజేషన్‌లో పురోగతి గురించి పరిజ్ఞానాన్ని అందించడం ద్వారా దేశనిర్మాణానికి మద్దతు ఇవ్వడానికి నిరంతర నిబద్ధతను హైలైట్‌చేసేలక్ష్యం, ఎనర్జీ మేనేజ్‌మెంట్ మరియు నెక్స్ట్‌జెన్ ఆటోమేషన్ స్పేస్‌లో స్థిరత్వం ప్రదర్శిస్తుంది. 20 మిలియన్లకు పైగా పౌరులు, కార్పొరేట్‌లు, పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు,భాగస్వాములు,కస్టమర్‌లు, రైతులు మరిన్నింటితో కనెక్ట్‌కావడం ద్వారా సస్టైనబిలిటి, డిజిటలైజేషన్ సందేశాన్ని వ్యాప్తిచేయడం లక్ష్యం అని జోన్ ప్రెసిడెంట్ గ్రేటర్ ఇండియా ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఎండి, సిఇఒ దీపక్‌శర్మ చెప్పారు.

# నేడు సత్యసుమధుర స్వరాలు సినీ సంగీత విభావరి

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

సత్యసుమధుర స్వరాలు సినీ సంగీత సేవా సంస్థ (ఎస్ఎస్ఎస్‌కల్చరల్) అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7వతేదీ సాయంత్రం 6 గంటల నుంచి విశాఖపట్నం ద్వారకానగర్‌పౌర గ్రంథాలయంలో 'అపురూపమైనదమ్మ ఆడజన్మ'శీర్షికన సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు సంస్థవ్యవస్థాపకుడు, సీనియర్ గాయకుడు పిబి ఖాన్ తెలిపారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించడంతోపాటు పలువురు గాయనీమణులకు సత్కారం చేస్తున్నామని తెలిపారు. సంగీతాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిబి.ఖాన్ తెలిపారు.

# దేశంలోనే అత్యంత పిరికి సిఎం జగన్‌రెడ్డి

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.ప్రణవ్‌గోపాల్

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

దేశంలోనే అత్యంత పిరికి సిఎం జగన్‌రెడ్డి అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు. ధైర్యవంతుడైతే ముందస్తు అరెస్టులు దేనికి? పరదాలు మాటున నక్కి నక్కి రావడం ఎందుకు?, వైజాగ్‌లో జగన్ సభతో గతవారంరోజులుగా చిరువ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఐదేళ్ళతర్వాత మళ్లీఉవతను మోసగించేందుకు జగన్‌రెడ్డి సిద్ధం, ధర్మయుద్ధం చేయడం చేతగాని దద్దమ్మ సిద్ధం అనడం హేయమన్నారు. జగన్మోహనరెడ్డి నిన్ను నమ్మేందుకు యువత సిద్ధంగాలేరని హెచ్చరించారు. జగన్‌కి ఓటు-రాష్ట్రానికి వేటు-యువతకు చేటు అని ఎద్దేవా చేసారు. ఎన్నికల ముందు మారతమే జగన్‌రెడ్డికి మా యువత గుర్తుకు వస్తారా; కేసుల మాఫీ కోసంప్రత్యేక హోదా అడగకుండా యువత భవితను తాకట్టుపెట్టిన జగన్‌రెడ్డిఅని ఆరోపించారు.

# ఫోన్ 2ఎని విడుదల చేసిన సీఎంఎఫ్ బై నథింగ్

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

ఎంతగానో ఎదురుచూస్తున్న కొత్త స్మార్ట్ఫోన్ ఆఫరింగ్ ఫోన్ (2ఏ) న నథింగ్ ఈ రోజు ప్రకటించింది ఫోన్ (2ఏ) రోజూవారీ స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని అందించడానికి అందుబాటులో ఉంది విలక్షణమైన ప్రాసెసర్ సాటిలేని 50ఎంపీ డ్యూయల్ రియర్ కెమేరా, అదనపు ప్రకాశవంతమైన అమోలెడ్ డిస్ప్లే ప్రతి జోక్యంతో వేగవంతమైన సాఫీ అనుభవం అందించే సహజమైన ఓఎస్ . ఈసంవత్సరం తమ పురోగతిని పెంచే సంవత్సరం ఫోన్ మా మొదటి అతిపెద్ద చర్య ఫోన్ ఎంతోమంది వ్యక్తులు అనుభవించేలా చేయబోతోంది ఇది ఎల్లప్పటికీ ఉత్తమమైన ఉత్పత్తిగా మారుతుందని మేము విశ్వసిస్తున్నాం అని కార్ల్ పీ, నథింగ్ సహ స్థాపకులు అన్నారు. మీడియా టెక్, ఫోన్ తో సహ ఇం.జనీరింగ్ చేసిన డైమెన్సిటీ 7200ప్రో ప్రాసెసర్ ని కలిగి ఉండటం వలన రామ్ బూస్టర్ టెక్నాలజీ తో 20జీబి రామ్ ద్వారా మెరుగుపరచబడిన అసమానమైన శక్తి సామర్థ్యాలు అత్యంత వేగాన్ని నిర్ధారిస్తుందని ఆయన తెలిపారు.

# 12న పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్

## పాపులర్ వెహికల్స్

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ లిమిటెడ్ తమ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌కి సంబంధించిన బిడ్ ఆఫర్‌ను మార్చి 11న ప్రారంభించనుంది. మొత్తం ఆఫర్ పరిమాణంలో తాజాగా రూ. 2,500 మిలియన్ల వరకు విలువ చేసే ఈక్విటీ షేర్లను జారీ చేయనుండగా (ఫ్రెష్ ఇష్యూ) ఆఫర్ ఫర్ సేల్ కింద 11, 917,075 ఈక్విటీ షేర్లు ఉండనున్నాయి. ఆఫర్ యొక్క ఇష్యూపరిమాణం ఆఫర్ యొక్క ధర శ్రేణి షేరు ఒక్కింటికి రూ. 280నుంచి 295వరకు ఉంటుంది. కనీసం 50ఈక్విటీ షేర్లు, ఆపైన షేర్ల గణకాల్లో బిడ్లు వేయొచ్చు యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ సోమవారం మార్చి 11గా ఉంటుంది. సబ్‌స్క్రిప్షన్ సంబంధించి బిడ్, ఆఫర్ మంగళవారం మార్చి 12న ప్రారంభమై గురువారం ముగుస్తుంది. ఎంప్లాయీ రిజర్వేషన్ పోర్షన్ ఐపీవో ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ, నిర్దిష్ట అనుబంధ సంస్థలో తీసుకున్న నిర్దిష్ట రూ. 1,920మిలియన్ల రుణాలను రీపేమెంట్, ప్రీపేమెంట్ పూర్తిగానైనా లేదా పాక్షికంగానైనా చెల్లించేందుకు ఉపయోగించనున్నారు.

# సుదర్శన నరసింహ మహాయజ్ఞం

## గోడ పత్రిక ఆవిష్కరించిన రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి

సింహాచలం మార్చి6 ప్రభాతవార్త




శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, దివ్యక్షేత్రంలో ఈ నెల 26వ తేదీ నుండి పవిత్రమైన హవనక్షేత్రం, పాంచారాత్ర పంచకుండాత్మక శ్రీసుదర్శన నారసింహ మహాయజ్ఞం శ్రీ శోభకృత్ నామసంవత్సర పాల్గుణ బహుళ విదియ తేదీ 26.03.2024 నుండి ప్రారంభించి ప్రతిష్ఠాకముగా సదరు హోమమును 5 కుండములతో,పంచాహ్నిక దీక్షతో 50 మంది ఋత్విక్‌లతో అత్యంత వైభవముగా జరిపించి,పాల్గుణ బహుళ సప్తమి తేది 1.4.2024 రోజున మహా పూర్ణాహుతి జరిపించబడును. కావున శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞం నిర్వహించుటకు గాను గోడపత్రికలు ఆహ్వాన శుభ పత్రికలను టిటిక్కట్ను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ వారి చేతుల మీదుగా దేవాదాయశాఖ శ్రీరామ సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్ మూర్తి సిబ్బంది అర్చకులు సమక్షంలో గోడపత్రికలు ఆహ్వాన శుభ పత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు మోటార్‌బైక్‌లు ఢీ : ముగ్గురుని మెరుగైన వైద్యానికి తరలింపు

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జెడ్డంగి 516 ఈ జాతీయ రహదారిలో పెంకెగొప్పు ప్రార్థనామందిరం సమీపంలో బుధవారం సాయంత్రం రెండు మోటార్ బైక్‌లు ఎదురు దీకొట్టడంతో నలుగురికి గాయాలు అయ్యాయి. జెడ్డంగి పోలీస్ సిబ్బంది హుటాహుటిన జెడ్డంగి పిహెచ్‌సీ ప్రవేటు వాహనంలో తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి మండలం కింద్ర గ్రామానికి చెందిన నువ్వా ఆత్మానందకుమార్ (28)సం. చెరుకుంపాలెం పంచాయితీ వెలగలపాలెం గ్రామంలో దినకార్యానికి వచ్చి తిరిగి మోటార్‌బైక్ వెళ్లి తిరిగి జెడ్డంగి మీదుగా కింద్ర కాలనీ వెళ్తున్నాడు, దోనెలపాలెం గ్రామానికి చెందిన దోని ప్రసాద్ (23)సం.లు, కేదారి రాము, మరోకరు మోటార్ బైక్‌పై నర్సీపట్నం సమీప దొంతాడ పండక్కి వెళ్లి తిరిగి మోటార్‌బైక్‌పై వస్తున్నారు. జెడ్డంగి వద్ద రెండు బైక్‌లు ఢీకొనడంతో జెడ్డంగి పిహెచ్‌సికి వీరందరినీతరలించారు. ఈప్రమాదంలో కింద్ర కాలనీకి చెందిన నువ్వా ఆత్మానందకుమార్‌కు పక్కు ఊడిపోయాను. దోనెలపాలెం గ్రామానికి చెందిన దోని ప్రసాద్ చెవి, తల, కాళ్ళు అన్ని భాగాలు తీవ్రగాయాలు అయ్యాయి, ఇదే గ్రామానికి చెందిన కేదారి రాముకు కన్ను భాగం గాయాలు కావడంతో జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున, స్టాఫ్‌నర్స్ నరం నాగలక్ష్మి ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యానికి ఏలేశ్వరం సిహెచ్‌సి రిఫర్ చేసారు. 108 వాహనంలో ముగ్గురుని తరలించారు.



# నాబార్డు రాంకీఫౌండేషన్ 'పశువైద్యశిబిరం'

కొయ్యూరు, మార్చి6, ప్రభాతవార్త



మండలంలోని రేవళ్లలో బుధవారం నాబార్డు-రాంకీఫౌండేషన్ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రాజేష్ గ్రామంలోని, అలాగే చుట్టుపక్కల గ్రామాల్లోని పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇచ్చి, వ్యాక్సినేషన్ చేసారు. ముఖ్యంగా సీజనల్‌వ్యాధులు ఎక్కువగా ఉన్నందున గ్రామంలో నాబార్డు-రాంకీఫౌండేషన్ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించినట్టు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో పెంపుడుకుక్కలు, ఆవులు,దూడలు, మేకలకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాక్సినేషన్ చేసారు. కార్యక్రమంలో రాంకీఫౌండేషన్ ప్రతినిధి పి.హరికృష్ణ, సిబ్బంది, పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోధ్యాయురాలకు యుటిఎఫ్‌చే ఘనసన్మానం

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం మండల విద్యాధికారి.2 సూరయ్యరెడ్డి అద్యక్షతన ఉద్యోగ విరమణ చేసిన ఉపాద్యాయురాలు సొర్లం సత్యవతి, సాంబశివరావు దంపతులనుమండల యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాలను కప్పి జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈసందర్భంగా సన్మాన గ్రహీత సత్యవతి మాట్లాడుతూ తాను 37సం. పాటు ఉపాద్యాయవృత్తిలో విద్యాభోధన చేసానని అన్నారు. 1986 సం.లో ఎస్‌జిటిగా ఉపాద్యాయవృత్తిలో చేరి 59 కొత్తూరుపాడు, అనంతగిరి, రేవటిపాలెం, ఏడుగురాళ్ళపల్లి, రాయపల్లి, చీడిపల్లివారివీధిలో గల పాఠశాలలో ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాద్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ ఆమె వెల్లడించారు. ఈకార్యక్రమంలో యంఇఒ.2 తూము సూరయ్యరెడ్డి, కాంప్లెక్స్‌ల ఉపాద్యాయులు దినకర్, పప్పుల సత్యనారాయణ, యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, గౌరవ అద్యక్షులు మిరియాల సత్యవతి, కోశాధికారి కానెం శ్రీను,అసోసియేట్ అద్యక్షులు పరిశిక సుబ్బారావు, టి.లక్ష్మీప్రసన్న, జిల్లా కౌన్సిలర్ మిరియాల రమేష్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్లు మఠం ఉదయ్, పి.వెంకటలక్ష్మి, 100 మంది ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# పోడుభూములకు పట్టాలు రాక, లిఫ్టులు పనిచేయక ఎండిన పంటలు

## కడుపుమండి కదం తొక్కిన గ్రామస్తులు -గ్రామం నుండి ఐటిడిఏ డిఏకు పాదయాత్ర -చింతూరులో నుండి ఐటిడిఏ వరకు ర్యాలీ -సంఘీభావం తెలిపిన ఆదివాసి సంఘాలు,నాయకులు

చింతూరు డిశంబర్ 06ప్రభాతవార్త



ప్రజలకు కడుపు మండితె ఎలా ఉంటుందో అర్ధం అయ్యేగా ఓ గిరిజన గ్రామ ప్రజలు ఎకమై కదం తోక్కారు.దశాబ్దాలు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాక అభివృద్ధికి ఆమడ దూరంలో నిత్యం నరకం అనుభవిస్తూ,తమకు వ్యవసాయానికి ఎకైక దిక్కు అయిన లిఫ్టులు పాడైపోయి దశాబ్దాలు గడుస్తున్నా పాలకులు,అధికారులు పట్టించుకోకపోవటంతో ఇక లాభం లేదని,తమ గొంతును వినిపించటానికి గ్రామస్తులంతా బుధవారం తమ గ్రామం నుండి చింతూరుకు ఐటిడిఎకు పాదయాత్ర నిర్వహిస్తూ కదిలివచ్చారు.తమ అభివృద్ధి అధికారులకు,పాలకులకు పట్టాదా,తమ పాఠశాలలు, అంగన్‌వాడిలు,అనేక మౌళిక సదుపాయాలు,పోడు భూములకు పట్టాలు మాకు అవసరం లేదా,మా బ్రతుకులు ఇంతేనా అనే నినాదాలతో చింతూరు ర్యాలీ నిర్వహించారు.ఐటిడిఎ కార్యాలయానికి చేరుకోని నిరిహారదీక్షలు చేపట్టాలని భావించిన గ్రామస్తులు ఆసన్నాహాలు చేస్తున్న తరుణంలో స్పందించి పివో కావూరి చైతన్య గ్రామస్తుల సమస్యలు విని వాటిని పర్కిరిస్తామని హామి ఇచ్చారు.పోడు భూములకు పట్టాలు ఎన్నికల తరువాత పరిష్కరించేలా గ్రామస్తులకు పివో హామి ఇచ్చారు.దాంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.ఆదివాసి గ్రామస్తుల ఆందోళనకు ఆదివాసి సంక్షేమ పరిషత్ సమన్వయ కర్త మడివి నెహ్రు,కుంజా శ్రీను,టిడిపి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి,కారం రవి,సోడె ముత్తయ్య పీసం సురేస్ తదితరులు గ్రామస్తులకు సంఘీబావంగా ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమములో ఆగ్రామస్తులు తోడం చంద్రయ్య,తోడం రామయ్య తదితరులు పాల్గోన్నారు.

# 10న ఏజెన్సీ బందును జయప్రదం చేయండి

చింతూరు డిశంబర్ 06ప్రభాతవార్త

ఈనెల 10 ఎజెన్సీ బందును జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు సీసం సురేష్ పిలుపునిచ్చారు.ఏజెన్సీలో ఉద్యోగాలు 100శాతం ఆదివాసి నిరుద్యోగులతో భర్తీ చేయాల్సి ఉండగా ,జివో నెంబరు 3ను సుప్రీం కోర్టు కొట్టివేతను సాకుగా చూపి ఆదివాసి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని,తక్షణం స్పెషల్ డీయస్సీని ప్రకటించి ,జివో నెంబరు 3కు చట్ట బద్దత కల్పించాలని కోరుతూ చేపట్టె బందును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో యంపిటిసి వేక రాజ్‌కుమార్ ,మొట్టుం రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

# బిసి డిక్లరేషన్ పట్ల హర్షం : టిడిపి

చింతూరు డిశంబర్ 06ప్రభాతవార్త

తెలుగుదేశం,జనసేన పార్టీ అధినేతలు ప్రకటించిన బిసి డిక్లరేసన్ పట్ల చింతూరు మండల బిసి సెల్ అధ్యక్షులు ఆకోజు నూకాచారి హర్షం వ్యక్తం చేశారు.బిసి డిక్లరేషన్‌లో 50సం॥దాటిన వారికి రూ॥4వేలు,జనాప్రతిపాదిక కార్పొరేషన్ ఏర్పాటు,కొన్ని వర్గాలకు సభ్యులుగా అవకాశం కల్పింటచటం వంటి అంశాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో పొదిలి రామారావు, సాయిబాబు, కొండబాబు తదితరులు పాల్గోన్నారు.

# సంత మిర్చి కొనుగోళ్ళల్లో దళారుల ఇష్టారాజ్యం

## ఆందోళన చేపట్టిన మిర్చి రైతులు -మార్కెట్‌ను సందర్శించిన పివో

చింతూరు డిశంబర్ 06ప్రభాతవార్త



చింతూరు సంతలోని మిర్చి మార్కెట్‌లో దళారుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది.దాంతో ఆగ్రహించిన మిర్చి రైతులు ఆందోళన చేపట్టారు.విషయం తెల్సుకున్న చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య మిర్చి మార్కెట్‌కు చేరుకోవటంతో దళారులు అక్కడి నుండి పలాయానం చిత్తగించారు.రైతుకు మద్దతు ధర కల్పించటానికి వ్యవసాయశాఖ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో కొనుగోలు జరిగేలా చూడాలని రైతులు పివోని కోరారు.అయితె సంత నిర్వహకులు,రైతులతో మాట్లాడిన పివో తాశీల్దార్ మరియు ఆర్ఐలు ఇటువంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్టు ప్రారంభించిన ఐటిడిఎ పివో ఓఎస్‌డి

## రూ॥3.5లక్షలతో నిర్మించిన జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్

చింతూరు డిశంబర్ 06ప్రభాతవార్త



చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ సహకారంత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్టును నిర్మించారు.నిర్మాణం పూర్తి కావటంతో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,ఓయస్‌డి మహేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా కోర్టును,విద్యార్దుల హర్షద్వానాల మద్య ప్రారంభించారు.జమాల్ ఖాన్ శిలఫలకాన్ని ఆవిష్కరించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు,జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేతకు విద్యార్దిని,విద్యార్దులు,పూలతో స్వాగతం పలికారు,గిరిజన సాంప్రదాయ రీతిలో డొలుకొయ్యలతో ఘన స్వాతం పలికారు.లాంగ్ జంప్‌కోర్టు సైతం ప్రారంభించారు.ఈ సందర్బంగా జమాల్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్దిని విద్యార్దులు ఆటలు ఆడుకుంటూ,మంచిగా చదువుకోని ఉన్నత స్దానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.గతంలో వంటపత్రాలు రూ॥40వేలతో కొనుగోలు చేసి ఇచ్చామని,శిధిల భవనాలను తొలగించి గ్రంధాలయ నిర్మాణాన్ని చేపడుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో యంపిపి అమల,వైస్ యంపిపి చిన్ని ,యంపిడివో రవిబాబు,యంఇవో లక్ష్మినారాయణ,సిఐ గజేంద్రా,సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# 14,481 మందికి సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలు : 41 మంది వ్యాధి అనుమానితులు

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల మూడు పిహెచ్‌సిలు పరిధిలో 14,481 మందికి సికెల్‌సెల్ ఎనీమియా వైద్యపరీక్షలు చేయగా, వారిలో 729 మంది వ్యాధి జాడలు గుర్తించారు. 41 మంది వ్యాధి లక్షణాలు నిర్ధారణ అయ్యాయని వైద్యులు తెలిపారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో 6.630 మంది పరీక్షలు చేసారు. వారిలో 345 మందికి వ్యాధి జాడలు, 24 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యిందని డా.సుష్మ, డా.నాగార్జున తెలిపారు. లాగరాయి పిహెచ్‌సిలో 4,185 మందికి వైద్యపరీక్షలు చేయగా 61 మందికి జాడలు, ముగ్గురికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని డా.కె.ఉషశ్రీ తెలిపారు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో 3666 మంది పరీక్షలు చేయగా వారిలో 323 మంది జాడలు, 14 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యినట్లు డా.యామిని ప్రియ, డా.నాగార్జున తెలిపారు. కాని సికెల్‌సెల్ పూర్తిగా నిర్ధారణకు పాడేరు వైద్యబృందాలు ఎలక్ట్రోఫ్లోరోసిస్ పరీక్షలు, హెచ్‌బి ఎల్‌సి వైద్యపరీక్షలు చేసి అప్పుడు సికెల్‌సెల్ పూర్తిగా ఉన్నట్లు నిర్ధారణ అవుతుందని వైద్యులు అన్నారు. రాజవొమ్మంగి, జెడ్డంగి పిహెచ్‌సిల్లో గ్రామాల్లో సికెల్‌పెల్ వైద్యపరీక్షలు చేయడానికి ఐటిడిఏ పిఓ సూరజ్‌గనోరే ఒక్కో పిహెచ్‌సికి ఎఎన్ఎమ్‌లు, యం.యల్.హెచ్.పిలు కలిపి ఆరుగురుని నియమించారు.

# వైసీపీ పాలనలో బీసీలకు అన్యాయం..

## ఉత్తరాంధ్ర బీసీ మహిళ సంఘ అధ్యక్షురాలు పెదపాటి కళ్యాణి ఆరోపణ

కశింకోట,మార్చి 6, ప్రభాతవార్త




రాష్ట్రంలో నడుస్తున్న వైసీపీ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు పెదపాటి కళ్యాణి ఆరోపించారు.బుధవారం కశింకోటలోని కళ్యాణి స్వగృహంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు.అనంతరం కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల బీసీలకు వైసీపీ హాయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో 34శాతం రిజర్వేషన్లు ఉంటే వైసీపీ ప్రభుత్వంలో 24శాతానికి కుదించారని విమర్శించారు.బీసీలకు పూర్వవైభవం రావాలంటే తెలుగుదేశ ం,జనసేన కూటమిని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వైసీపీ పాలనలో బీసీలకు అందవలసిన సంక్షేమ పథకాలు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేసారు.టీడీపీ,జనసేన నిర్వహించిన బీసీల సభ విజయవంతమయిందని కళ్యాణి హర్షం వ్యక్తం చేసారు.వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని అన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు,జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బీసీల కోసం మేనిపెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షనీయంగా ఉన్నాయన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ,జనసేన కూటమిని బలపరచాలని ఆమె కళ్యాణి విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ వ్యవస్థాపక అధ్యక్షుడు మొల్లి రమణబాబు,ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి పిల్లల శంకర్,ప్రధానకార్యదర్శి క్రిష్ణంనాయుడు,అనకాపల్లి జిల్లా యువజన వాభాగ ప్రధానకార్యదర్శులు సీహెచ్ జగ్గప్పారావు,సిమ్మా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

## అమ్మవారి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు, సారె సమర్పణ -కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,మార్చి6,ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు పట్టణం అతిపురాతన శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా బుధవారంతో ప్రారంభం అయ్యాయి. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామివారి ఆలయంలో ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో తెల్లవారు జామునుంచే ప్రత్యేక పూజలు,అర్చనలు,పంచామృత అభిషేకాలను నిర్వహించారు.అలాగే ఆలయంలో సాయంత్రం మహాహోమం పూజా కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రామం నిర్వహించారు. సాయంత్రం పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,రమాదేవి దంపతులు,ఆధ్యాత్మిక బృంధ పభ్యులు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి అమ్మవారి తరుపున పట్టువస్త్రాలను,సారెను భారీ ఊరేగింపుగా అమ్మవారి ఆలయం నుంచి శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం వరకూ తీసుకువచ్చారు.అనంతరం అమ్మవారి పట్టు వస్త్రాలను శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి అందజేసారు.ఈ కళ్యాణ మహోత్సవాల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు,రమాదేవి కూర్చోని శివపార్వతు కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,కొట్టగుల్లి రమేష్‌నాయుడు,బాలన్న మాస్టార్,సిద్ధినాతి కొండలరావు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,వెంకటరత్నం,కాపు సేవా సంఘం,పద్మశాలీ సేవా సంఘం,జంగంగ సేవా సంఘం సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శివరాత్రి పర్వదినాన జరిగే వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

## కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి -ఆలయ కమిటీ చైర్మన్ చిలకం హరినాథ్‌బాబు

కూనవరం, మార్చి 6, ప్రభాతవార్త





చోళ రాజుల కాలంలో నిర్మించిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కూమారస్వామి గూడెం గ్రామ సమీపాన గుట్టపై ఉంది. పవిత్ర గోదావరి నది తీరాన ఉన్న ఈ ఆలయం అతి ప్రాచీన మైనది. ఈ ఆలయంలో శివరాత్రి పర్వదినాన వల్లి దేవసేనల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఇక్కడ జరిగే తిరునాళ్ళకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడం ఆనవాయితీ. మూడు రోజుల పాటు ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. శివరాత్రి పర్వదినాన ఉదయం నుండి భక్తులతో ఈ ఆలయం పొటెక్కుతుంది. మండలంలోని భక్తులే కాకుండా పక్క జిల్లాల నుండి, ప్రక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఆలయాన్ని సందర్శించి శివరాత్రి అంతా జాగారం చేసి తెల్లవారుజామున 3గంటలకు ఆలయ ప్రాంగణంలో జరిగే వల్లి దేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకిస్తారు. శివరాత్రి తిరునాళ్ళకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయాన్ని రంగులతో అలంకరించడం, చలువ పందిళ్ళను నిర్మించడంతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ కమిటీ చైర్మన్ చిలకం హరినాథ్‌బాబు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శివరాత్రికి జరిగే ఇక్కడ తిరునాళ్ళకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు శివరాత్రి రోజు నుండి మరుసటి రోజు వరకు విస్తృత బందోబస్తు నిర్వహించటం జరుగుతుందని ఎస్సై వెంకట్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ ఆలయం ఎండోమెంట్ వారి ఆధీనంలో ఉందది. శివరాత్రికి మూడు రోజులే ఈ ఆలయంలో దీప నైవేద్యాలు ఉంటాయి. మిగిలిన రోజుల్లో ఈ ఆలయంలో కనీసం నిత్య దీపారాధన ఉండదు. ఈ ఆలయ సమీపంలోనే ధ్వని బండ ఉంది. మండే వేసవిలో సైతం ధ్వని బండలో నీరు ఉంటుందని అంటారు. ఆలయానికి 5 ఎకరాల భూమి ఉండటం వలన సంవత్సరానికి వచ్చే స్వల్పమైన కౌలు డబ్బుతో ఇక్కడ ఏర్పాటు జరుగుతాయి. భక్తుల నుండి హుండీ ద్వారా వచ్చే డబ్బుతోనే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రభుత్వం ఈ ఆలయ అభివృద్ధికి నిధులు ఏర్పాటు చేసి అభివృద్ధి పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కూనవరంలో కూనవరం శబరి, గోదావరి సంగమ సమీపానున్న శివాలయంలో శివరాత్రి రోజున శివ పార్వతుల కళ్యాణం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాటు కూడా పూర్తి అయ్యాయి. ఉదయం నుండి ఈ ఆలయంలోకి అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహిస్తారు.ఈ ఆలయంలో నిత్య పూజలు జరుగుతాయి. శివరాత్రి రోజున ఈ ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై రాత్రి జరిగవ కళ్యాణాన్ని భక్తి శ్రద్దలతో తిలకిస్తారు.

# లోదొడ్డి జగనన్న ఆరోగ్య సురక్షలో 104 మంది రోగులకు వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు ప్రారంబించారు. 104 మంది రోగులకు జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున, చిన్న పిల్లల వైద్యులు జీవన్‌లు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. 58 మంది కంటి సమస్య రోగులకు కంటి వైద్య నిపుణులు నానాజీ పరీక్షలను చేసారు. 10మందికి సుగర్ పరీక్షలు, 30 మంది బిపి పరీక్షలు, నలుగురు గర్భవతులు, ఇద్దరు బాలింతలకు పరీక్షలను చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, డా.నాగార్జున, డా.జీవన్, యంపిహెచ్ఇఒ లోతా లక్ష్మణరావు, యం.యల్.హెచ్‌పిలు భవాని, మురళి, కుమారి, లక్ష్మి, సరస్వతి, హెల్త్‌అసిస్టెంట్లుకంచెం శ్యాముల్, సింగిరెడ్డి పెద్దిరాజు, 104 డిఇఒ మాడా శ్రీనివాస్, ఫైలెట్ శివకనకరాజు, ఎఎన్ఎమ్ పి.వి.వి లక్ష్మి, ఆశవర్కర్లు వెంకటలక్ష్మి, ఏసమ్మ, మల్లేశ్వరి, అక్కయ్యమ్మ, అంగన్వడీవర్కర్లు సత్యవేణి, గంగాభవాని, నాగమణి, లోవకుమారి పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి మండల కేంద్రంలో టిడిపి పార్టీ కార్యాలయం ప్రారంభం

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో గాంధీబొమ్మసెంటర్ దగ్గరలో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సీనియర్ నాయకులు, అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాద్యక్షులు దంతులూరి శివరామ చంద్రరాజు ప్రారంబించారు. ఈసందర్బంగా మండల టిడిపి పార్టీ అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్ధిని గెలిపించాలన్నారు.మండల టిడిపి ప్రదాన కార్యదర్శి ముప్పన కేశవ్ మాట్లాడుతూ శంఖారావం, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతీ బూత్ ఇన్‌చార్జి ప్రతీ ఇంటా వివరించి రిజిష్టర్ చేయాలన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి శంఖారావం, సూపర్‌సిక్స్ క్యాలండర్లు ఇచ్చి పార్టీశ్రేణులు వివరించారు. ఈకార్యక్రమంలో దంతులూరి శివరామచంద్రరాజు, మండల అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, నియోజకవర్గ యూత్ అద్యక్షులు మఠం ఉదయ్ బాస్కర్, మహిళా అద్యోక్ష/రాలు ముప్పన సావిత్రి, యంపిటిసి నల్లా సత్తిబాబు, గణజాల తాతారావు, ప్రశాంత్‌వర్మ, షేక్‌బాజీ, మాతిరెడ్డి సోమినాయుడు, వూర వీరభద్రరావు, మరిసర్ల శ్రీనివాస్, జీరెడ్డి రమణ, నమ్మి అప్పారావు, అడిగర్ల అప్పలనాయుడు, పసగడుగుల తేజ, గంటిమళ్ళ శ్రీను, పెద్దాడ నూకరాజు, నీలాద్రి అబ్బులు, చవల కుమార్‌బాబు, పెదిరెడ్ల సత్తిబాబు, నక్కా రాజు, వరద సత్తిబాబు, సుంకర గణపతి, గొల్లపల్లి అంజి, సాంబ, జనసేన నాయకులు పల్లా అప్పారావు, కొచ్చా లోకేష్, గొల్లపల్లి ప్రసాద్, అప్పన్న, కాయితి రమణ, పాము బాలరాజు పాల్గొన్నారు.

## వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కంబాల జోగులు



### ఆలయంలో సత్కారం..

నక్కపల్లి, మార్చి 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వీవర్స్ కాలనీ సమీపంలో ప్రతిష్టాత్మంగా నిర్మించిన వినాయక ఆలయంలో బుధవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీల ఆధ్వర్యంలో నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలు జోగులను ఘనంగా సత్కరించారు. ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, ఉపమాక ఎంపిటిసి కొల్నాటి బుజ్జి, వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు, అల్లాడ కొండబాబు, మామిడి వరహాలు బాబు, కొప్పిశెట్టి హరిబాబు, కల్లూరి మహేష్, రాజు, కల్లూరి సత్తిబాబు పాల్గొన్నారు.

## గ్రామాల్లోనే ప్రజా పరిపాలన..

### ఇదే జగనన్న మార్కు... పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, ఎంపీ సత్యవతి

నక్కపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



ఒకప్పుడు ఒక పని చేసుకోవాలంటే 20 నుంచి 30 కిలోమీటర్లు వెళ్లి మండల కేంద్రం చుట్టూ తిరిగితే గాని ఆ పని అయ్యేది కాదు కానీ వైఎస్సార్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజా పరిపాలన వ్యవస్థ గ్రామాల్లోకే తీసుకొచ్చారని, ఇదే జగనన్న మార్కని రాజ్యసభ సభ్యులు, స్థానిక శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ లిస్ట్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి సంయుక్తంగా అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో ప్రతిష్ఠాత్మకంగా మండలంలోని ధోనివాని లక్ష్మీపురం గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు భరోసా,



విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను, గునుపూడి గ్రామంలో సచివాలయ భవనం, ఉద్దండ పురం గ్రామంలో రైతు భరోసా, గ్రామీణ వైద్యశాల, చిన్న దొడ్డుగల్లు గ్రామంలో గ్రామ సచివాలయం భవనాలను రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, ఎంపీ డా.భీశెట్టి సత్యవతి, పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శాసనసభ్యులు కంబాల జోగుల చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రామం చూసిన పలు అభివృద్ధి పథకాలతో కలకలాడుతున్నాయని ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తిని ఇటువంటి ముఖ్యమంత్రిని భారతదేశంలో ఏ రాష్ట్రంలో చూడని విధంగా మన రాష్ట్రం అభివృద్ధి చేశారని అన్నారు. రెండో దఫా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అభివృద్ధిని చూసి ఆదరించాలని పిలుపునిచ్చారు. ఏ గ్రామానికి వెళ్ళిన ఆ గ్రామంలో పాఠశాలల మొదలుకొని పరిపాలన వ్యవస్థ అంతా ఒకేచోట చూడగలుగుతున్నామంటే అదే జగనన్న లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసలకాసులమ్మ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, యలమంచిలి తాతబాబు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ జిల్లా కార్యదర్శి లొడగల చంద్రరావు తోపాటు సర్పంచులు కిల్లాడ కృష్ణ, పొడగట్ల వెంకటేశ్వరరావు, అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు), చంద్రరావు గోసల అప్పలనరసమ్మ, ఎంపీటీసీలు తోట మనీ, సత్తిబాబు, బచ్చల, జిల్లా సచివాలయాల జగనన్న కో–ఆర్డినేటర్ సూరకాసుల గోవిందు, కొలుకులూరి సురేష్ వర్మ, గొర్ల నాగప్పలరాజు, అయినంపూడి సురేష్ వర్మ, సుభాని, మదీనా బేగం సిద్ధ బత్తుల నూకతాత, ప్రసాదుల శ్రీను, బొల్లం బాబ్జి, గొర్ల నరసింహమూర్తి లోడగల సత్యనారాయణ, సరణం గోవిందు తదితరులు ఉన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు

### -ఎంఎస్ఎంఈ సదస్సులో స్టీల్ సీఎండీ అతుల్ భట్

గాజువాక, మార్చి 6,ప్రభాతవార్త

దేశ ఆర్థిక వ్యవస్థకి ఎంఎస్ఎంఈ రంగం వెన్నుముకగా నిలుస్తుందని స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ పేర్కొన్నారు. గాజువాక ఆటోనగర్‌లో వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా కేంద్ర మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన, కొనుగోళ్ల స్టాళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ అతుల్ బట్ మాట్లాడుతూ ఏ దేశం ప్రగతి అయినా ఎంఎస్ఎంఈ ప్రగతికి డైరెక్ట్‌గా కనెక్ట్ అయి ఉంటుందని, ఈ రంగం ద్వారా స్పేర్ పార్ట్‌లు మరింత తయారు అయ్యి, యావత్ ఆంధ్ర ప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి ఎంఎస్ఎంఈ సంస్థలనుంచి తయారు చేసే ఉత్పతుల గురించి మున్ముందు ఎదురు చూస్తారని తాను ప్రగాఢంగా నమ్ముతున్నట్లు అతుల్ భట్ తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం యావత్ భారత దేశంలోనే అత్యున్నత చక్కటి ప్లానింగ్‌తో నిర్మించబడిన స్టీల్ కర్మాగారంగా అతుల్ భట్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆడిషినల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, ఐలా కమిషనర్ జయచంద్ర, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, వాసివా అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్, షిప్ యార్డ్ డైరెక్టర్ ఎస్వి రాంబాబు, కెనరా బ్యాంక్ ఏజియం మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 67వ వార్డులో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ

గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త



జీవీఎంసీ 67వ వార్డు అప్పన్న కాలనీ సచివాలయం దగ్గర నవరత్నాల పథకాల్లో భాగంగా పేదలం దరికీ ఇల్లు అనే పథకం ద్వారా ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి సెంటు భూమి రిజిస్ట్రేషన్ కార్యక్రమం బుధవారం చేపట్టి వార్డులో ఉన్నటువంటి పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. వార్డు మొత్తం 1800 మందికి ఇళ్ల పట్టాలు రాగా, అందులో భాగంగా ఈ సచివాల యంలో 200 మందికి వార్డు ఇంచార్జ్ మాజీ డిసిఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చిన్న తల్లి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ డైరెక్టర్ రాజేష్ కుమార్ పార్టీ నాయకులు పల్లా పెంటారావు, త్రినాథ్, బుజ్జి, జయేశ్వరరావు, కామునాయుడు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు..

నక్కపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని గునుపూడి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించేముందు సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు), పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజుల ఆధ్వ ర్యంలో రాజ్యసభ సభ్యులు పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు, ఎంపీ డా.సత్యవతి, నియోజకవర్గపు వైకాపా సమన్వయకర్త శాసనసభ్యులు కంబాల జోగులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, జిల్లా జగనన్న సచివాలయాల కో–ఆర్డినేటర్ సురకాసుల గోవిందు, వైకాపా యువ నాయకుడు అయినంపూడి సురేష్ రాజు తదితరులు ఉన్నారు.



మండలంలోని డిఎల్ పురం గ్రామంలో జరిగిన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజాం శాసనసభ్యులు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులును రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు నాయకత్వంలో ఘనంగా సత్కరిస్తున్న జిల్లా వైకాపా కార్యదర్శి లోడగల చంద్రరావులు దృశ్యం.. ఎంపీ డా.భీశెట్టి సత్యవతి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సీరం నరసింహమూర్తిలు ఉన్నారు. (నక్కపల్లి -ప్రభాతవార్త)

## ప్రైవేట్ విద్యాసంస్థల ఒకటవ తరగతి ప్రవేశాల్లో 25 శాతం సీట్లు ఉచితం

### మండల విద్యాశాఖ అధికారి యల్లపు మీనాక్షి..

యలమంచిలి, మార్చి 6, ప్రభాతవార్త



విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 12/సి ప్రకారం అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లోనూ ఒకటో తరగతి ప్రవేశాల్లో 25% శాతం సీట్లను సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఉచితంగా ప్రభుత్వం కేటాయించిందని యలమంచిలి మండల విద్యాశాఖ అధికారి యల్లపు మీనాక్షి తెలిపారు. రానున్న 2024–25 విద్యాసంవత్సర ఒకటో తరగతి ప్రవేశాల్లో అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ ఒకటో తరగతిలో 25శాతం సీట్లను సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు పూర్తి ఉచితంగా కేటాయించాల్సి ఉంటుందని ఎంఈఓ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒకటో తరగతిలో అవకాశం ఉన్న సుమారు 90,000 ఖాళీలను సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వర్గాల కుటుంబాలు చెందిన పిల్లలకు కేటాయించడం జరుగుతుందన్నారు. వీటి కోసం సంబంధిత సామాజిక, ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు చెందిన తల్లిదండ్రులు మీకు నచ్చిన ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి ప్రవేశం కొరకు విద్యాసంస్థల్లో అవసరం అయితే ఆయా పాఠశాలలో ఆన్లైన్లో దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రవేశానికి దరఖాస్తు సమర్పించడానికి సీఎస్సీ.ఏపి.జివోవి.ఇన్ వెబ్‌సైట్లో సంప్రదించాలని కోరారు. హెల్ప్‌లైన్ సేవలు అవసరమైన వారు ఫోన్ సంఖ్య 04045208001కు మిస్సిడ్ కాల్ ఇవ్వాలని అని, దరఖాస్తులను 25వ తేదీ లోగా ఆన్‌లైన్లో సమర్పించాలన్నారు. నేటి నుండి ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం అయ్యిందన్నారు. ఒకటో తరగతిలో ప్రవేశానికి ఐదు సంవత్సరాలు నిండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తుతో పాటు వాడుకలో ఉన్న ఫోను నెంబరు, విద్యార్థి వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు ఉండాలని చెప్పారు. ఈ సదావకాశాన్ని సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అనకాపల్లి జిల్లాకు సీఎం ఇచ్చిన హామీలు నీటిమూటలే

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలేనని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి అనకాపల్లి సభలో మాట్లాడే అర్హత లేదని, 2019కి ముందు ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాకు అమలు కాని హామీలు ఇచ్చి రైతాంగాన్ని సర్వనాశనం చేశారని, కార్మికులను నట్టేట ముంచారని, అనకాపల్లి జిల్లాకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. చెరుకు రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని, మూతపడిన ఫ్యాక్టరీలను తెరిపించి ఆధునీకరణ చేసి వారి జీవన ప్రమాణాలు పెంచుతామని హామీ ఇచ్చి వారి ఓట్లు దొంగలించి తుంగలో తొక్కారని అన్నారు. ఐదు సంవత్సరాలు గడుస్తున్న జిల్లాలో ఉన్న తాండవ, ఏటికొప్పాక, వివి రమణ తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీలను వైసిపి ప్రభుత్వంలో మూసివేసారని రైతులకు కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా వారిని రోడ్డుకి ఇడ్చారని అన్నారు. చోడవరం షుగర్ ఫ్యాక్టరీకి 100 కోట్లు బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేశారని, ఫ్యాక్టరీలు మూసి వేయడం వల్ల చెరుకు రైతులు 27వేల హెక్టార్ల భూమి గత ఐదు సంవత్సరాల నుండి బీడు భూములుగా మిగిలి పోయాయని అన్నారు. పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి, రైవాడకు నీరు అందిస్తామని నాడు మాయ మాటలు చెప్పి నేటికీ అమలు చేయలేదని అన్నారు. మెట్ట భూము రైతులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని అనకాపల్లి జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, దానికి చంద్రబాబు నాయుడు 108 కోట్లు నిధులు మంజూరు చేశారని, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారని, దాన్ని ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ పులివెందులకు తరలించి, మెట్ట రైతులు నోట్లో మట్టి కొట్టారని అన్నారు. సొంత నియోజకవర్గంలో రైతులు ప్రయోజ నాలు కాపాడలేని కోడిగుడ్డు మంత్రి అమర్నాథ్ అసమర్థత వల్ల అటకెక్కిందని, పరవాడ ఎన్టిపిఎస్ వల్ల బూడిద నుండి పరిష్కారం చూపి బాధిత గ్రామాలు తరలించి పర్యావరణాన్ని కాపాడుతామని చెప్పారని, వాటికి ఎటువంటి పరిష్కారం చూపలేదని అన్నారు. పాయకరావుపేటలో తాగునీరు సమస్య పరిష్కారం కాలేదని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ నెరవేర్చలేదని, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేక,ఆధునీకరణకు చేతులెత్తేసి, ఉన్న స్థలాన్ని 300 కోట్లు విలువైన భూమిని ముఖ్య మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యులు జిల్లా మంత్రి అమర్నాథ్ కుమ్మక్కై అమ్మకానికి పెట్టడంతో కొంతమంది రైతులతో కలిపి కేసు వేయడం జరిగిందని, హైకోర్టు స్టే ఇవ్వటం వల్ల రైతుల ఆస్తులను కాపాడుగలిగామని తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడతామని పదేపదే చెప్పే ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఏరియా జిల్లా ఆస్పత్రిని రూ.68 కోట్లతో 300 పడకల ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేసి కేజీహెచ్ తరహాలో అన్ని విభాగాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పేరే తప్ప నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, రోగులకు సరైన సౌకర్యాలు లేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతాంగం ప్రకృతి పై ఆధారపడడం తప్ప ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలంలో ఒక పంట కాలువ గాని, గ్రోయిన్లు మరమ్మతులు గాని ఒక్కసారి కూడా చేయలేని వైసీపీ ప్రభుత్వానికి ఈ ప్రాంతంలో మాట్లాడే హక్కు ఎక్కడదని నాగ జగదీష్ ప్రశ్నించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తేనే ఓట్లు అడుగుతామని చెప్పిన వారు ఏ మొఖం పెట్టుకొని ఇక్కడ సభలు నిర్వహిస్తున్నారని, అనకాపల్లి ప్రజలను మోసం చేయడానికి ముఖం చల్లక చిన్న గ్రామం పిసినికాడకు పరిమితం అయ్యారని నాగ జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు డా.కేకేవిఏ నారాయణరావు ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పార్టీ నాయకులు పూడి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. వెదురుపర్తి గ్రామంలో రూ.23.94 లక్షల ఖర్చుతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రక్షిత మంచినీటి వాటర్ సప్లై స్కీం కింద రూ.48.07లక్షలు ఖర్చుతో ఏర్పాటుచేసిన ఇంటిం టికి కుళాయిలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. పెదపాడు గ్రామంలో పూడిమడక రోడ్డు నుంచి పెదపాడు మీదుగా వెదురుపర్తి బ్రిడ్జి వరకు రూ.570లక్షల వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. కసింకోట మండలం కొత్తపల్లిలో 25లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా రూ.40 లక్షలతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన ఎం.పి.ఎఫ్.సి గోడౌన్‌ను ప్రారంభించారు. ఇదిలా ఉండగా భీమునిగుమ్మంలోని జీవీఎంసీ ప్రైమరీ స్కూల్‌ను రూ.93 లక్షలతో స్మార్ట్ క్యాంపస్‌గా రూపొందించారు. అలాగే బిఆర్ అంబేద్కర్ ప్రైమరీ స్కూల్‌ను రూ.324 లక్షలతో స్మార్ట్ క్యాంపస్‌గా తీర్చిదిద్దారు. బాలాజీరావుపేటలో జీవీఎంసీ ప్రైమరీ స్కూల్‌ను రూ.346 లక్షల వ్యయంతో ఆధునికరించారు. వీటిని మంత్రి అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు.

## ఎట్టకేలకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



జీవీఎంసీ 84వ వార్డు కోట్ని వీధి, నాయి బ్రాహ్మణ వీధిలో ఎన్నో ఏళ్లగాలో ఓల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొత్త ట్రాన్స్‌ఫర్ వేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చెప్పినప్పటికీ స్పందన రాలేదు. దీంతో మంత్రి గుడివాడ అమర్నాథ్ దృష్టికి సమస్య తీసుకువెళ్లగా వెంటనే స్పందించి అధికారులకు ట్రాన్స్ ఫార్మర్ వేయవలసిందిగా ఆదేశించారు. బుధవారం 84వ వార్డు ఇన్‌చార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో కోట్ని వీధిలో 100 కేవి కొత్త ట్రాన్స్‌ఫారంలో వేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లా డుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను మంత్రి అమర్నాథ్ పరిష్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ఎం.శ్రీనివాసరావు, పివి రాంబాబు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ కాలనీలో సూపర్ సిక్స్ కార్యక్రమం

పీఎం పాలెం, మార్చి 6, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు, రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు, బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ భాగంలో సూపర్ సిక్స్ కార్యక్రమం చేయమని ఆదేశాలు మేరకు భీమిలి నియోజకవర్గం ఇంచార్జి కోరాడ రాజబాబు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు బాధ్యతలను అప్పజెప్పిన సందర్భంగా ఆరో వార్డు గాయత్రీ కాలనీలో విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గుర్నాథ్ ఆధ్వర్యంలో ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ బూత్ ఇంచార్జి కొప్పాక రామకృష్ణ బూత్ ఇంచార్జి కొరగంజి సూరిబాబు ఆరోవార్డు బిసి సెల్ మహిళా జాయింట్ కార్యదర్శి నంబాడ సంతోషి రమేష్, చిన్న, రమణ, కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలుతో ప్రతి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ క్యాలెండర్స్ ఇస్తూనే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరంగా చెప్పి వైఎస్సార్సీపి ప్రభుత్వం ప్రజల్ని ఏ విధంగా మోసం చేసింది అనేది కూడా చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రతి ఓటర్‌ను తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించమని యువత ప్రసారం చేయడం జరిగిందన్నారు.

## సప్పర్ల సచివాలయంలో ప్రత్యేక ఆధార్ కేంద్రం

### ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలో సప్పర్ల సచివాలయంలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జీకే వీది సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి తెలిపారు. ఆధార్ కేంద్రాన్ని ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలిం చారు. సప్పర్ల సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన గాలి కొండ అమ్మవారి దారకొండ పంచాయితీ ప్రజలకు ఆధార్ అప్డేట్ చేసుకోవడా నికి, కొత్త కార్డుల నమోదు చేసుకోవడానికి అణువుగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థుల సైకిల్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ...

ఎటపాక, మార్చి 6, ప్రభాతవార్త



మండల పరిధిలోని గౌరీదేవి పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిల్ షెడ్ నిర్మాణం కోసం సుమారు లక్ష వ్యయంతో షెడ్ నిర్మాణానికి భద్రాచలానికి చెందిన డాక్టర్ మోహన్ రావు యొక్క మేనల్లుడు నల్ల హర్ష వారి తండ్రి జ్ఞాపకార్థంగా నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆకులు వెంకటరామారావు గ్రామస్తులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెంకటేశ్వరరావు జంగాల సాయిబాబు చిలుకూరు శ్రీనివాసరావు దారా సూరిబాబు సంపత్ విజయ్‌బాబు అరుణ్ కుమార్ ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అరకు నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు

### తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కరిసా

### -ముంచంగిపుట్టు మండలంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి, జనసేన అరకు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి సివేరి దొన్నుదొర, టిడిపి మండల అధ్యక్షులు కిల్లో బలరాం ఆధ్వర్యంలో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి సీవేరి దొన్ను దొర సమక్షంలో జోలపుట్టు పంచాయితీ బోంద్రు గూడా గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి చెందిన కార్యకర్తలు సుమారు 100 మంది టిడిపిలో చేరిక

ముంచంగిపుట్టు, మార్చి 6, ప్రభాతవార్త



వైసీపీ పాలనలో అరకు నియోజకవర్గ ప్రజలు త్రాగునీరు పారిశుద్ధ్యం డ్రైనేజీ, వంటి సదుపాయాలు లేక సమస్యలతో సతమతం అవుతున్నారని, కొందరికి రేషన్ కార్డులు సైతం తొలగించి ఇప్పటివరకు వారికి రేషన్ కార్డులు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం గిరిజన ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందని టిడిపి, జనసేన అరకు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి సివేరి దొన్నుదొర దుయ్యబట్టారు. బుధవారం ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ బోంద్రు గూడా కులబీరు, జప్పారు, మాకవరం పంచాయితీ మాకవరం, రాంపుట్టు, దోడిపుట్టు పంచాయితీ చిన్నసిందిపుట్టు, గత్తూరు మండ తలబిరడ, పనసపుట్టు పంచాయితీ కడుతుల, సంఘవలస, లుక్కూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారలో భాగంగా బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని శ్రేణులతో కలిపి నిర్వహించారు. సివేరి దొన్నుదొర మాట్లాడుతూ బుధవారం తాను పర్యటించిన గ్రామాల్లో ప్రజలంతా తమ గ్రామాల్లో తాగునీరు లేదని, డ్రైనేజీ నిర్మాణాల జరగలేదని పక్కా గృహాలు మంజూరు చేయాలని విన్నవించినట్లుగా తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ పక్కా ఇల్లు నిర్మాణం చేసే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. దురదృష్టం ఏమిటంటే కొందరికి రేషన్ కార్డులు కూడా తొలగించిన ఈ వైసీపీ ప్రభుత్వం మళ్లీ వారికి తిరిగి అందించడంలో జాప్యం చేస్తుం దన్నారు. అర్హులై ఉండి ఆ ప్రభుత్వమే రేషన్ కార్డులు, పెన్షన్లు ఇచ్చినప్పుడు మళ్ళీ వారు అనార్హులుగా ఎలా అవుతారో చెప్పాలన్నారు. ప్రభుత్వం కావాలనే పేదలను మోసం చేస్తుందన్నారు. పేదవాడు పథకాలకు అనర్హత సాధించేంత కోట్లు గడించాడా? అని దొన్నుదొర నిలదీశారు. ప్రభుత్వం పేదలకు పథకాలు అందకుండా చేయడం కోసమే ఈ తప్పుడు విధానాలు అమలు చేస్తుందన్నారు. అప్పటివరకు అమ్మ ఒడి, రైతు భరోసా, పెన్షన్లకు అర్హులైన పేదవారు అప్పటికప్పుడే ఎలా అనర్హులవుతారో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు.

### కొండ కుమ్మర్లను ఎస్టి జాబితాలో చేర్చే ప్రక్రియపై ఆలోచన చేస్తాం...

ముంచంగిపుట్టు మండలంలో కొండ కుమ్మర్లు చాలామంది తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని తాత ముత్తాతల కాలం నుంచి గిరిజన ప్రాంతంలోనే జీవనం సాగిస్తున్నామని, తాము కుటుంబాలు నెట్టుకు రావడం కూడా కష్టంగా ఉన్న పేదరికం తమదని వారు చెప్పినట్లుగా దొన్నుదొర పేర్కొన్నారు. కొండ కొమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారి డిమాండ్‌ను తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా పరిశీలన చేస్తున్నందన్నారు. వారి జీవన స్థితిగతులు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. వారు అడిగిన డిమాండ్ లో న్యాయం ఉందని ఇదివరకే ప్రభుత్వాలు వారిని ఎస్టీ జాబితాలో చేర్చు ఉండాలని దొన్నుదొర చెప్పారు. అనంతరం జోలాపుట్టు పంచాయితీ బోంద్రు గూడా గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి చెందిన కార్యకర్తలు గ్రామస్తులు యువకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కిలో బలరాం ఆధ్వర్యంలో అరకు నియోజకవర్గం టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సీవేరి దొన్నుదొర సమక్షంలో సుమారు 100 మంది టిడిపి పార్టీలో వీరందరికీ దొన్ను దొర టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డంగి రామమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి జగత్ రాయ్, ఉపాధ్యక్షులు సామల బాబుజీ, వనభసింగి సర్పంచ్ వండడేబు లక్ష్మణ రావు, రంగబయలు సర్పంచ్ ధనియా, అరకు పార్లమెంట్ కార్యదర్శి కామేశ్వరరావు, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు సన్యాసమ్మ, పద్మపురం ఎంపిటిసి కిల్లో సాయిరాం, మాజీ సర్పంచ్ సోమేల జోలపుట్టు మాజీ సర్పంచ్ వంతాల రామస్వామి, సీనియర్ నాయకులు రొతోన్, నాయకం శంకర్రావు, మాజీ సర్పంచ్ సోమేల ఒనాది, మాజీ ఎంపిటిసి దొన్ను, యూనిట్ ఇంచార్జీ మండి భీమరాజు, చిన్ని, వి.విజయ్ కుమార్, కె.రవీంద్ర రామారావు, కామరాజు, రఘుపతి పడాల్, గణేష్, సుభాష్, నాగేశ్వర రావు, ఉర్థాబ్, శంకర్ రావు, గోపాల్, వంతల విజయ్, గడుతుల విజయ్, గంగా, సొనదొర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రెల్లి కులస్తులకు న్యాయం జరగాలంటే కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

నర్సీపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



చెల్లి కులస్థులకు ఎస్సీలో అన్నింటా అన్యాయం జరుగుతుందని, సమన్యాయం జరగాలంటే రామచంద్ర కమిటీ, ఉషా మెహర కమిటీ సిఫా ర్సులను అమలు చేయాలని రెల్లి హక్కుల రిజర్వే షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. బుధవారం నర్సీ పట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జరిగిన నియోజకవర్గ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ సామాజిక వర్గంలో అన్ని రంగాలలో వెనుకబడిన రెల్లిలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెల్లి కులస్తుల అభివృద్ధి చిన్న చూపు రెల్లిలను గుర్తించడం లేదన్నారు. ఎస్సీలో మాల మాదిగలకే అన్ని అవకాశాలు రెల్లిలకు మాత్రం అన్ని విధాల అన్యాయమే జరుగుతుందన్నారు. ఈ రెండు కమిషన్ సిఫార్సులను అమలు చేసేందుకు బలమైన పోరాటం ఒక్కటే మార్గమన్నారు. రామచంద్ర కమిటీ సిఫార్సును అమలు చేయాలన్నారు. ఉషా మహర్ కమిషన్ సిఫార్సు లను అమలు చేయాలన్నారు. ఈ రెండు కమిషన్లు రెల్లిలు అభివృద్ధి చెందలేదని కమిటీ సిఫార్సులో చెప్పినప్పటికీ అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించలేదన్నారు. ఇప్పటికైనా ఈ కమి షన్ల ద్వారానే రెల్లి కులానికి విద్యా ఉపాధి రిజర్వేషన్లు సంక్షేమం రాజ్యాధికారం రావాలంటే కమిషన్లను అమలు చేసే విధంగా పోరాడి మన రెల్లి హక్కులను సాధించుకోవాలని రెల్లి అంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్ర శ్రీను. నర్సీపట్నం నాయకులు రీష్ కుమార్, బెన్నిసులు, నాతవరం మండలం బంగారి సూరిబాబు, మాకవర పాలెం నాయకులు వడ్డాది దేవుడు, గొలుగొండ నాయకులు బంగారి రాజుబాబు, రోలుగుంట నాయ కులు నరసింహమూర్తి, కోటవురట్ల నాయకులు బంగారు శివ, వై.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఇద్దరికి కాంస్య పతకాలు

నర్సీపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



గోపాలపట్నంలో ఈ నెల 1 నుండి 3వ తేదీ వరకు జరిగిన 3వ సబ్ జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్లో నర్సీపట్నంకు ఇద్దరు క్రీడాకారులు కాంస్య పతకాలు సాధించారు. బాలికల విభాగంలో కె.శరణ్య (45 కేజీల) విభాగం, కె.హర్షిత (64 కేజీల విభాగంలో ఈ పథకాలు సాధించారు. వీరిని నింజాస్ అకాడెమీ చైర్మన్ వెలగా నారాయణ రావు, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ బాక్సర్లను అభినందించారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, ఏపి బాక్సింగ్ సెక్రటరీ లక్ష్మణదేవ్, అనకాపల్లి జిల్లా సెక్రెటరీ శ్రీనివాసరావు మెడల్స్ అందజేశారు. టీమ్ కోచేస్‌గా రెహ్మాన్ కెలో ఇండియా కోచ్, అరుణ ఎన్ఐఎస్ కోచ్గా టీమ్‌ని తీసుకువెళ్లారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మిమ్మల్ని చూసినా చెత్తే... మీ పార్టీని చూసినా చెత్తే...!

విజయనగరం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు చాలా రోజుల తర్వాత వైసీపీ ప్రజా ప్రతినిధుల పైనా, వైసీపీ పాలన పైనా విమర్శనాస్త్రాలు, ఆరోపణలు గుప్పించారు. ఆ యా ప్రజా ప్రతినిధులు, నాయకులు, వ్యక్తుల పేర్లను ప్రస్తావించకుండానే సెటైర్లు వేశారు...బుధవారం తన బంగ్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీని చూసి కాకుండా తనను చూసి ఓటెయ్యాలని స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ అంటున్నారని చెబుతూ... మిమ్మల్ని చూసినా చెత్తే...మీ పార్టీని చూసినా చెత్తే...ఎప్పుడైనా చెత్త..చెత్తేనని వ్యాఖ్యానించారు. రీచ్‌లలో దేవుడిచ్చిన ఇసుకను తీసేసి మళ్ళీ నగర పాలక సంస్థ కాంట్రాక్టర్ల చేత ఇసుక బ్యాగ్‌లను పెట్టిస్తున్నారని ఆరోపిస్తూ ఏంటీ తమాషా అని ప్రశ్నించారు. వారానికో బోర్ వేస్తానని ఆయన చెబుతున్న మాటలు వినీ వినీ తనకు బోర్ కొట్టేసిందని సెటైర్ వేశారు. వీధి దీపాల కోసం ఏర్పాటు చేసిన స్తంభాలకు పార్టీ రంగులు వేయడం అభివృద్ధా అని ప్రశ్నించారు. ఆయన ఎవర్నో తీసుకురావడమే కాకుండా,ఇంట్లో కూర్చోబెట్టుకుని ఆ తర్వాత తమ నెత్తిన ఎక్కించారని, ఈ పరిణామ క్రమంలో సుమారు 450 మంది పిల్లలకు పదహారు నెలల పాటు భోజనం లేకుండా చేశారని అశోక్ గజపతి రాజు ఆరోపించారు. వ్యక్తిత్వం గురించి మాట్లాడుతున్న ఆయన గురించి ఇంతకంటే ఏం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికే అలసిపోయి ఉన్న తనకు ఆయన గురించి ఆలోచించాలంటే బాధగా ఉందని, చెడు గురించి ఆలోచిస్తే బీపీ రావడం తప్పించి ఉపయోగం ఏమీ లేదని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## పార్టీని వీడిన వారిపై నాకు ద్వేషం లేదు : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, మార్చి 6 ప్రభాతవార్త



వైసిపి పార్టీని వీడిని వారిపై నాకు ఎటువంటి ద్వేషం లేదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. కొంతమంది వ్యక్తులు వారి సొంత స్వార్థం కోసం కొంతమంది కార్యకర్తలను మభ్యపెట్టి లేనిపోని ప్రలోభాలకు కుంగదీసిన బలవంతంగా వైసిపి పార్టీకి దూరం చేశారని ఆయన ఆవేదన వ్యక ం చేశారు. నిజమైన వైసిపి కార్యకర్తలు పార్టీ నుంచి ఎప్పుడూ విడిపోరన్నారు. పార్టీలలో వ్యక్తుల మధ్య సమస్యలు ఉంటే పరిష్కారించుకోవాలి తప్పా మనం నమ్ముకున్న పార్టీని ఎప్పుడూ వీడకూడదన్నారు. వైసీపీ పార్టీ ఇచ్చిన భి ఫారాలతోనే మన గెలిచామని పదవులు అనుభవిస్తున్నామని అది మనందరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా పార్టీని వీడిచి వెళ్ళిన వారు మళ్ళీ వైసీపీ పార్టీలో చేరాలని వారికి పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తామని ఆయన ఇజ్ఞప్తి చేశారు. రానున్నది మళ్ళీ వైసీపీ ప్రభుత్వమేనని పార్టీకి సేవలు చేసేవారికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తగిన గుర్తింపు ఇస్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను

దత్తిరాజేరు, మార్చి 6 ప్రభాతవార్త



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కోమటిపల్లి న్యూటన్ స్కూల్ పక్కన ఖాళీ స్థలంలో టీడీపీ, జనసేన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని మీకు ఎళ్లవేళలా ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి మీకు సహకరిస్తానన్నారు. దత్తిరాజేరు మండలాన్ని దత్తతుగా తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే తోటపల్లి కాలువ నుంచి రైతులకు నీరు వచ్చేలా చేస్తానని మండలానికి జూనియర్ కళాశాల అభివృద్ధి చేస్తానని గ్రామాలకు తారురోడ్డు వేస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీకి కష్టపడి పని చేసే కార్యకర్తలకు అండగా ఉంటానని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తీసుకెళ్ళి ప్రతి పేదవారుని ధనవంతులుగా తీర్చాలని చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. ఒక్క అవకాశం ఇవ్వంఇ అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు చప్ప చంద్రశేఖర్, జనసేన నాయకులు మర్రాపు పురోషత్తం, మిడతాన రవికుమార్, ఆదాడ మోహనరావు, కొండపల్లి కొండలరావు, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, బెజవాడ రాజేశ్వరి, బంగారునాయుడు, జగన్నాథం టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన ధరకే మొక్కజొన్న గింజలు కొనుగోలు

పాచిపెంట, మార్చి 6 ప్రభాతవార్త



ప్రభుత్వ కొనుగోలు మద్దతు ధర క్వింటాళ్ళకు 2090 రూపాయలు ఉందని ఇంతకంటే తక్కువకు రైతుల వద్ద నుంచి కొనుగోలు జరగకూడదని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు. మండలంలో బుధవారం పాంచాలి, మాతుమూరు, గురువినాయుడుపేట గ్రామాలలో మొక్కజొన్న కొనుగోళ్లను పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరకంటే తక్కువకు కొనుగోలు ప్రస్తుతం అన్ని చోట్ల ప్రభుత్వ మద్దతు ధర కంటే సుమారు 50 నుంచి 70 రూపాయలు కొనుగోలు జరుగున్నాయని రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు. రైతుభరోసా కేంద్రం సిబ్బంది గ్రామాలలో పర్యవేక్షిస్తూ మొక్కజొన్న కొనుగోళ్ళను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని ఎక్కడ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు జరగకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం రబీ సీజనల్లో సరాసరి దిగుబడి 32 క్వింటాళ్ళ మాత్రమే ఉందని గత సంవత్స రంలో పోలిస్తే కొంచెం దిగుబడులు తక్కువగా వస్తున్నట్లుగా రైతులు తెలిపారు. వేసవి సాగుకు అవసరమైన పెసర, మినుము విత్తనాలు రాయితీపై రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీను, గణేష, దినేష్ పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన వైసీపీ కార్పొరేటర్

విజయనగరం అర్బన్, మార్చి 6 ప్రభాతవార్త



పట్టణంలోని ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ ద్వాదశి సుమతి, జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు ద్వాదశి వేణు, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు నమ్మి ప్రసాద్‌తో పాటు పలు కుటుంబాలు బుధవారం టీడీపీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పోలిట్‌బ్యూరో అశోక్ గజపతిరాజు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు వారికి కండువాలు వేసి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తూ వారి కష్ట సుఖాల్లో వెన్నంటే ఉంటానని అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారంతా కష్టపడి పని చేసి పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు తమవంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు పార్టీలో చేరిన వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఇదే విధానాన్ని కొనసాగించి రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడంతో పాటు స్థానికంగా తెలుగుదేశం, జనసేన అభ్యర్థి అదితిగజపతిరాజును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిళ్ళా విజయ్‌కుమార్, అవనాపు విజయ్, ఐ.వి.పి.రాజు, సువ్వాడ రవిశేఖర్, నగర పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో యువతది కీలకపాత్ర

పార్వతీపురం, మార్చి 6 ప్రభాతవార్త



ప్రజాస్వామ్యం వ్యవస్థలో యువతది కీలకపాత్ర అని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అదికారి కె.వెంకట్ ఉజ్వల్ అన్నారు. ఎం.ఆర్.నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో యూత్ పార్లమెంటును నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వెంకట ఉజ్వల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు యువత అన్నారు. సమాజ సేవకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువ తమ గ్రామాన్ని, తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయుటలో అడుగులు ముందుకు వేయాలని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధం అన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడం ద్వారా నవ సమాజానికి నాంది పలకవచ్చునని చెప్పారు. ఓటును నిజాయితీగా నిక్కచ్చిఆ ఉపయోగించుకోవడం ద్వారా మంచి వ్యక్తులను ఎన్నుకోవచ్చునన్నారు. భావితరాల మనుగడ గుర్తించాలని ఆయన సూచించారు. సంకల్ప జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారి లోచర్ల రమేష్ మాట్లాడుతూ యువత ఉన్నత ఆశయాల దిశగా అడుగులు వేయాలని కోరారు. సంకల్ప బలం ఉంటే సాధ్యం కానిది లేదన్నారు. పట్టుదల, చిత్తశుద్ధి, కృషి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుల బి.రవికుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.విలియం క్యారీ, ఇసిఇ విభాగాధిపతి జి.ఉదయ బాస్కర్, అధ్యాపకులు పి.అనురాధ, అమ్మ యూత్ క్లబ్ అధ్యక్షుడు పి.శ్రీనివాస్, సర్పంచ్ వి.త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన కులాలకు యాభై ఏళ్ళకే నాలుగు వేలు పింఛన్

గరివిడి, మార్చి 6 ప్రభాతవార్త



తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే బిసి కులాలకు యాభై ఏళ్ళకి పింఛన్ అందివ్వనున్నట్లు టీడీపీ అదినేత చంద్రబాబునాయుడు వెల్లడించి బీసీల పక్షపాతిగా నిలిచారని జిల్లా టీడీపీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడు, కోనూరు మాజీ సర్పంచ్ వెంపడాపు రమణ మూర్తి అన్నారు. బీసీల పక్షపాతిగా నిలిచే టీడీపీ అండగా ఉండాలని ఆయన ప్రజానీకానికి విన్నవించారు. బుధవారం ఆయన గరివిడిలో మీడియాతో మాట్లాడుతూ బీసీలకు అందాల్సిన అనేక పథకాలు జగన్మోహన్‌రెడ్డి హయాంలో బీసీలకు అందలేదన్నారు. బీసీలకు దాగా చేసిన వైకాపా పాలన తొందరగా పోవాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేనకు పట్టం కట్టాలని ఆయన ప్రజానీకానికి విన్నవించారు.

## పాంచాలిలో జగనన్న ఆరోగ్య సురక్ష

పాచిపెంట, మార్చి 6 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి పాంచాల్లో స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత వైద్య శిబిరం పాంచాల్లో నిర్వహించిన శిబిరానికి డిప్యూటీ డీఎం అండ్‌హెచ్ఒ డాక్టర్ శివకుమార్ హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు ముక్కు, గొంతు, చెవి వైద్యులు లోక్ నాయక్, గురువునాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేష్‌చంద్రదేవ్‌లు శిబిరానికి హాజరైన రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. పాంచాలి పంచాయతీఓల గల వివిధ గ్రామాల నుంచి సుమారు 537 మంది రోగులకి వైద్య సేవలు అందించారు. అలాగే 29 మందికి కీళ్ళ తనిఖీలు నిర వ్వహించి వారికి అవసరమైన కంటి డ్రాప్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని అదేవిధంగా మండలంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. వైద్య శిబిరంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్య సిబ్బంది ఎఎన్ఎంలు వెంకటలక్ష్మి, ఆశ వర్కర్లు, జీవన్‌పేట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడుబండిని ఓడించడమే మా ధ్యేయం : ఎంపిపి

శృంగవరపుకోట, మార్చి 6 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును ఓడించడమే మా ధ్యేయమని ఎంపిపి సోమేశ్వరరావు సష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే కడుబండి ఆయన అనుచరులు కలిసి వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం ఎస్.కోటలోని వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి పార్టీలో ఉన్నంతవరకు మాకు ఎటువంటి గౌరవం ఇవ్వలేదని నాయకులను, కార్యకర్తలను ఎంతో చులకనగా చూశాడని ఇప్పుడు ఏం మోహం పెట్టుకుని మళ్ళీ వైసిపికి రమ్మంటునానవని ఆయన ఎమ్మెల్యే ప్రశ్నించారు. వైసిపి పార్టీలోకి 2019లో జగన్ మమ్మల్ని ఆహ్వానించారని అపుపడు కడుబండిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేశామని అందుకు కృతజ్ఞతగా మాకు బాగా బుద్ధి చెప్పారని ఆయన ఆరోపించారు. ఇకపై వైస్‌ఎంపిపి సుధారాణిపై లేనిపోని ఆరోపణలు చేసిన సహించేది లేదని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఎమె మ్మెల్యే కడుబండిను చిత్తుగా ఓడిస్తామని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలోని టీడీపీ పార్టీలో కోళ్ళకు గాని గొంపకృష్ణకు గాని ఎవరికి టిక్కెట్ ఇచ్చిన వారిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి ఇందుకూరి సుధారాణి, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమణలు అడ్డు తొలగించాలి

రామభద్రపురం, మార్చి 6 ప్రభాతవార్త



తరుచూ ప్రమాదాలు జరిగేందుకు కారణం రోడ్డు అక్రమణలేనని టీడీపీ రాష్ట్ర కార్యవర్గం కార్యదర్శి చింతల రామకృష్ణ స్థానిక ఎస్.ఐ విజ్ఞానప్రసాద్‌కు తెలిపారు. వ్యాపారులు రోడ్డు పైన అక్రమణలు చేసి ప్రజలకు ఏ విధంఆ ఇబ్బంది కలుగుతుందో పూర్తిగా వివరించారు. గ్రామం మెయిన్‌రోడ్డు నుంచి బైపాస్ రోడ్డు వరకు చూపించి తగు చర్యలు తీసుకోమని చెప్పారు. సాలూరు నుంచి బారీ వాహనాలను గ్రామంలోకి అనుమతించరాదన్నారు. గ్రామంలో ఎటు వంటి ప్రమాదాలు జరగకుండా మాగ్రాస్తులను పూర్తిగా ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యవర్గం కార్యదర్శి చింతల రామకృష్ణ తెలిపారు. ఈయనతో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కోడూరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

గరివిడి, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని కోడూరు గ్రామంలో జనవిజ్ఞాన వేదిక, యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా ప్రతినిధులు సుశీల, పద్మావతి, గ్రామ మహిళా వలంటీర్‌లకు గ్రామ పెద్దలు గేదెల ఆదినారాయణ, శంకరరావు, తదితరులు దుశ్శాలువతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. సమతా కన్వీనర్ ఎం.సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. చైతన్యంతో ముందుకు పురోగమించాలని వారు కోరారు. కార్యక్రమంలో జీవివి ప్రతినిధులు బి.మోహనరావు, గొర్లె రమణ, సత్యారావు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏ సత్యశ్రీనివాస్, గొర్లె పద్మావతి, కోడూరు సర్పంచ్ ప్రతినిధి గేదెల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్త కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

గరివిడి, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని కొండలక్ష్మీపురం గ్రామానికి చెందిన పల్లి స్వామినాయుడు కుటుంబానికి మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు, ధీరా పౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ బుధవారం నిత్యావసర సరుకులు అందించి ఆదుకున్నారు. స్వామినాయుడు గత కన్నేళ్ళుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఆదాయం లేక పస్తులతో జీవితం గడుపుతున్న స్వామినాయుడు కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నంలో భాగంగా సందీప్ రెండు నెలలకు సరిపడే బియ్యం, ఇతర ఆహార పదార్థాలు అందించి ఆదుకున్నారు. సందీప్‌కు స్వామినాయుడు కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## బొబ్బిలిలో జనసేన పార్టీ కార్యాలయం

బొబ్బిలి, మార్చి 6 ప్రభాతవార్త



బొబ్బిలి పట్టణంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి, కార్యదర్శిపెద్దింటి మనోజ్‌కుమార్(బాబి) ఆద్వర్యంలో జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అన్నివిధాల కృషిచేయాలని ముఖ్యఅతిదిగా విచ్చేసిన తెలుగు దేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు అన్నారు. ఇకనుంచి పార్టీలో కార్యకర్తలకు జనసేన తెలుగుదేవంపార్టీలపై విస్తృతస్థాయి ప్రచారంచేసి తెలుగుదేశం అబ్యర్దిని గెలిపించేయందుకు మావంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీఆదాడ మోహనరావు, సుంకరిసాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంరదస్వామి తీర్థం -అలరించిన బాలల నృత్యాలు

లక్కవరపుకోట, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని లింగంపేట గ్రామంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం 30వ తీర్థం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఆలయ దర్మకర్త కొచ్చెర్ల ఈశ్వరరావు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రగామానికి చెందిన విద్యార్థినీలు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి.

## తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

గరుగుబిల్లి, మార్చి 6 ప్రభాతవార్త



ప్రస్తుత వేసవి కాలంలో గ్రామ పంచాయతీలో తాగనీటి ఎద్దడి నివారణకు గాను ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయడులు అనానరు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు సంబందించిన నిర్వహించనున్న క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి, జడ్పీవైస్ చైర్మన్లు మాట్లాడుతూ తొమ్మిది లక్షల విలువతో 25 గ్రామ పంచాయతీలో అమ్లెట్ గ్రామాలో పాటు 29 సెంటర్లులో గ్రామ పంచాతీయలలో పూర్తిస్థాయిలో మంచినీటి బోరు బావులను మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకు సంబందించిన అవసరమైన సామాగ్రిని మండల పరిషత్ మంజూరైన నిధులతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్.డబ్ల్యు.ఎస్ జెఈ గౌరీశంకరరావు, వైఎస్సార కాంగ్రెస్ పార్టీ నాయకులు బోను చంద్రశేఖరరావు, బను అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో వారపు సంత పునఃప్రారంభం

బొబ్బిలి, మార్చి 6 ప్రభాతవార్త



బొబ్బిలిలో పురాతనంనుంచి బుధవారం వారపు సంత జరిగేది.దానిని కరోనా మహమ్మారి కారణంగా నిలుపుదల చేసారు. అదికూడా ప్రైవేటు స్థలంలో వేయడం సంతను మళ్లీ ఇంతవరకు ప్రారంభించలేదు. బొబ్బిలి ఎమ్మెల్యేశంబంగి వెంకటచిన ప్పలనాయుడు చొరవతో నేడు మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డ్ యార్డ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు అద్యక్షతన అగ్రికల్చర్‌మార్కెట్‌యార్డు ఆవరణలో అన్నివసతులతో కూడిన బుదవారం వారపు సంత పునఃప్రారంబించారు. దీనినితో బొబ్బిలి సంత ఇకనుంచి పాత సంతప్రక్కన మార్కెట్‌యార్డులో నిర్వహించబడతాదని ఆయన తెలియజేసారు. ఆలాగే రైతు బజారు కూడా ప్రారంభించడానికి రెండు మూడు రోజుల్లో ప్రారంభించవచ్చు అన్నారు.ఇకనుంచి సంతద్వారా సామాన్యునిక కావలసిన అన్ని అన్నివస్తువులు దొరికేయందుకు విస్తృతమైన ప్రచారం చేయాని అధికార్లును ఆదేశించారు.ఈసంతకు పూర్వవైభవం వచ్చేవిదంగా రీజనల్ మార్కెట్‌యార్డు జాయింట్ డైరెక్టర్ సుధాకర,మార్కెట్ డైరెక్టర్ బి రవికిరణ,అగ్రికలెల్చర్ ఏడి మజ్జిశ్యామ్ సుందర్, తోపాటు వైస్‌చైర్మన్ తెంటుపార్వతి.మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు, వైస్ చెలికాని మురళీకృష్ణా రావు, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు,మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈశ్వరరావు తదిరులు పాల్గొన్నారు.

## రైతుబజారులో పాత సుగర్ కేన్ ఆఫీసు

బొబ్బిలి, మార్చి 6 ప్రభాతవార్త

బొబ్బిలిలో రైతు బజార్‌లో పాత సుగర్ కేన్ ఆఫీసును ఏర్పాటు చెయ్యాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ప్రతిపాధించారు. రీజనల్ వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ జేడి సుధాకర్ ఈ విషయాన్ని తెలియజేసారు. బొబ్బిలిలో రైతు పండించే పంటకు న్యాయ బద్ధమైన ధర కల్పించి రైతులకు వినియోగ దారులకు ఖచ్చిమైన తూకం అందజేయడమే లక్ష్యంగా రైతుబజార్లు పని చేస్తాయన్నారు.50లక్షలతో రైతు బజారు ప్రారంభం చేయవచ్చు అని అన్నారు.30 సెంట్లు ఖాళీ స్థలం ఉంటే రైతుబజార్ పెట్టవచ్చున్నారు. రీజనల్ పరిదిలో 61 కమిటీలు ఉన్నాయన్నారు.దీని టార్గెట్ 163 కోట్ల రూపాయులు కాగా 70 శాతం వసూళ్లయ్యాయన్నారు.విజయనగరం గ్రేడ్‌వన్ సెలక్షన్ ,బొబ్బిలి,రాజాం,నెలిమర్లలో రైతు బజార్లు పెట్టేఅవకాశం ఉందన్నారు.జిల్లా 8కమిటీలు ఉన్నాయన్నారు.12 కోట్లు టార్గెట్ కాగా 8కోట్లరూపాయులు వచ్చేయన్నారు.

## రూ3.71కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

బొబ్బిలి, మార్చి 6 ప్రభాతవార్త



రూ3.71లకోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ స్థానిక టిడ్కో ఇళ్ళు, జగనన్న కాలనీ వద్ద 33/11కెవి సబ్‌స్టేషన్ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పల నాయుడు,రాష్ట్ర టిట్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ ప్రారంభిం చారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా జగనన్న కాలనీ 2580 ఇల్లుకు ,టిడ్కో 1680 ఇల్లుకు ఉన్న విద్యుత్ మల్లమ్మపేట, రామందరోరవలస గ్రామాలకు విద్యుత్ అందజేయబడతాదని అన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులకు అందజేయడంమే లక్ష్యంగా చేసుకొన్నామని అన్నారు. లబ్ధిదారులకు ఉన్నపాలంగా అందజేసి అనంతరం మిగులు పనులు చేయడానికి వప్పిస్తామని అన్నారు. ఈఇల్లు అందజేయడానికి కమీనర్ విజయలక్ష్మికు సమావేశం ఏర్పాటు చేయమని తెలియజేసారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖఅధికార్లు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి జనసేనలోకి చేరికలు

భోగాపురం, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని ముంజేరు గ్రామానికి చెందిన 150 కుటుంబాలు జనసేన, తెలుగు దేశంపార్టీలకు చెందిన ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా వైసిపి ప్రభుత్వ అదిపత్య దోరణి ఈ ప్రాంతంలో లేని అభివృద్ధి, వైసిపి నేతల తీరుపై విసుగు చెంది జనసేనలోకి చేరుతున్నట్లు తెలిపారు. జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి నీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని, బిడ్డల భవిష్యత్ కోసం అందరూ ఒకే తాటిపైకి వచ్చి జగన్నాసురుడిని కలిసికట్టుగా ఎదుర్కొవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:22 AM Page 1



# భారీ ఆఫర్ అందుకున్న ముద్దుగుమ్మ



టాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్స్‌లో మీనాక్షి చౌదరి ఒకరు..రీసెంట్‌గా సూపర్ స్టార్ మహేష్‌బాబు నటించిన 'గుంటూరు కారం'లో కూడ ఆమె అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే.. ఇపుడు ఫైనల్‌గా మీనాక్షిచౌదరి భారీ అందుకుం దనే టాక్ విన్పిస్తోంది.. కోలీవుడ్ బిగ్‌స్టార్ దళపతి విజయ్ సినిమాలో ఆమె నటించే అవకాశం ఉందని అనుకుం టున్నారు. విజయ్ 69వ మూవీ కోసం అభి మానులు వెయిట్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో ఆమె నటిస్తుందో లేదో పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది..

# నీవు నాకు ఎంతో శక్తిని ఇచ్చావు..



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్నేహాల పెళ్లిరోజు బుధవారం.. సాధారణంగానే భార్య స్నేమపై ఎంతో ప్రేమ కురిపించే బన్నీ నేడు అంతకు మించి అన్నట్టు సోషల్ మీడియా ద్వారా పోస్టను షేర్‌చేసి ఆశ్చర్యపరిచారు.. భార్య స్నేహాపై తనకున్న ప్రేమను మరోమారు ఈపోస్ట్ ద్వారా వెల్లడించారు.. స్నేహాతో ఉన్న ఫొటోను షేర్ చేశారాయన.. హ్యాపీ అనివర్సరీ క్యూటీ.. 13 ఏళ్ల పూర్తయ్యింది. నీతో బంధం కారణంగానే నేను ఇంత సంతోషంగా ఉన్నా ను.. నీవు నాకు ఎంతో శక్తిని ఇచ్చావు.. మనం ఇద్దరం ఇలా మరిన్ని వివాహ వార్షికోత్సవాలు జరుపుకోవాలని కోరుకుం టున్నాను.. అంటూ కామెంట్ పెట్టారు.. కెరీర్ పరంగా చూస్తే అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప2 షూటింగ్‌లో ఉన్నారు. ఎంత బిజీగా ఉన్నా కూడా ఈ పత్యేక రోజును స్నేహాతో బన్నీ గడుపుతూ ఉంటారు.

# కన్ఫర్మ్.. 'చరణ్16' లో జాన్వీ




గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు శంకర్‌తో భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్' చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈ సినిమా శంకర్‌కు , చరణ్‌కు 15వ సినిమా.. దీని తర్వాత చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో మరో చిత్రం చేయబోతున్నారు.. ఈసినిమాపై కూడా మేకర్స్ చాలా నమ్మకంతో ఉన్నారు. ఇపుడు ఈచిత్రం నుంచి అధికారిక ప్రకటన వచ్చింది.. చరణ్ 16లో హీరో యిన్‌గా జాన్వీకపూర్‌ను కన్ఫర్మ్ చేశారు. కాగా బుధవారం జాన్వీ పుట్టిన రోజు సందర్భంగా ఈ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నాయి.

# ఎన్టీఆర్ 'దేవర' నుంచి జాన్వీలుక్




యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కు తున్న పాన్‌ఇండియా చిత్రం 'దేవర'.. భారీ అంచనాల మధ్య షూటింగ్ పూర్తిచేసుకుం టోంది. ఈచిత్రంలో ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ నటి జాన్వీకపూర్ హీరో యిన్‌గా నటిస్తోంది... బుధవారం జాన్వీ పుట్టినరోజు సందర్భంగా ఓ పోస్టర్‌ను అభిమానుల కోసం విడుదల చేశారు. ఇది వరకే వచ్చిన ఫస్ట్‌లుక్ జాన్వీ చాలా సింపుల్‌గా కన్పించగా, తాజాగా విడుదలైన పోస్టర్‌లో కొంచెం డిఫరెంట్ ఉంది.. మంచి ఫెస్టివ్ మోడ్‌లో జాన్వీ కన్పిస్తోంది. ఈచిత్రంలో జాన్వీ తంగం అనే అమ్మాయిగా కన్పించనుంది. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తగా నిర్మిస్తున్నాయి.

# థ్రిల్లింగ్ రైడ్‌తో శర్వానంద్ తదుపరి చిత్రం



యంగ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ బర్త్‌డే సందర్భంగా సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.. దీంతోపాటు ఆయన చేస్తున్న , చేయనున్న సినిమాలపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ ఇస్తున్నారు. ఈచిత్రాల్లో తన 35వ చిత్రం మొదల 'మనమే' అంటూ అనైన్స్ చేశారు.. 36వ చిత్రం మంచి



అడ్వెంచర్ రైడ్‌గా అనౌన్స్‌చేశారు. యువ దర్శకుడు అభిలాష్‌రెడ్డి కంకర ఈచిత్రాన్ని తెరకెక్కించనున్నారు.. ఈమేరకుమేకర్స్ ఓ సాలిడ్ పోస్టర్‌తో ఈచిత్రాన్ని రివీల్ చేశారు. ఒక అడ్వెంచర్ బైక్‌తో డర్ట్ ట్రాక్‌పై దూసుకెళ్తున్న శర్వానంద్ పిక్‌తో థ్రిల్ రైడ్‌ను అందించారు.. మరి శర్వా కూడ ఈ చిత్రం పట్ల మంచి ఎగ్జయిటింగ్‌గా ఉన్నారని తెలుస్తోంది.. ఈచిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది.

# అల్లరి నరేష్ 'ఆ ఒక్కటీ అడక్కు' సాంగ్

హీరో అల్లరి నరేష్ తాజా చిత్రం ఆ ఒక్కటీ అడక్కు... మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహనిర్మాత.. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశారు.. బుధవారం లీడ్ పెయిర్ అల్లర నరేష్, ఫరియా అబ్దుల్లాపై చిత్రీకరించిన ఫస్ట్‌సింగిల్ ఓహ్ మేడమ్... ను సంగీత



దర్శకుడు థమన్ విడుదల చేశారు.. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయటంలో స్పెషలిస్ట్ అయిన గోపీసుందర్ మంచి మెలోడీ అందించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఈ జోడీ తెరపై ఫ్రెష్‌గా కన్పించింది.. ఈచిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# సైంధవ్ : టీవీ ప్రీమియర్‌కు సన్నాహాలు

టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం సైంధవ్.. శైలేష్ కొలను తెరకెక్కించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభిమానం చూరగొంది.. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో రిలీజై హిట్ అందుకుంది.. బాక్సాఫీసు వద్ద మంచి



వసూళ్లను కూడా రాబట్టుకుంది.. ఇపుడు ఈసినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి రెడీ అయ్యింది.. ప్రముఖ టివి ఛానల్ ఈటీవి ఈ సినిమా శాటిలైట్ హక్కులను సొంతం చేసుకుంది. ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు సైంధవ్ ప్రసారం కానుంది.. రుహాని శర్మ, శ్రద్ధాదాస్, ఆండ్రియా జెరేమియా, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు.




# ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్



కోలీవుడ్ విడుదలైన డిఫరెంట్‌చిత్రాల్లో రజనీకాంత్'లాల్ సలాం' ఒకటి.. ఈచిత్రంలో యంగ్ హీరో విష్ణు విశాల్, నటుడు శ్రీకాంత్ నటించారు. సూపర్‌స్టార్ రజనీకాంత్ ముఖ్యఅతిథిగా సినిమా అంతా అలరించారు. ఈచిత్రం తెలుగు, తమిళ్‌లో విడుదలైంది. ఇపుడు ఈచిత్రాన్ని దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని టాక్.. దీని ప్రకారం ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 9న వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. ఈచిత్రానికి రజనీకాంత్‌కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. లైకాప్రొడక్షన్స్ నిర్మించింది.

# ఓటిటి స్ట్రీమింగ్‌కు 'భ్రమయుగం' రెడీ

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి హీరోగా నటించిన తాజా చిత్రం భ్రమయుగం... థియేటర్లలోకి వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది.. ఈచిత్రానికి రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించారు.. అభిమానులకు ఈచిత్రం మంచి ట్రీట్ ఇచ్చింది.. మలయాళంలో మంచి హిట్‌గా నిలిచింది.. ఇపు డు ఓటిటి రిలీజ్‌కు సిద్ధమైంది.. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులను సోనీలివ్ సొంతం చేసుకుంది.. ఇపుడు అధికారికంగా ఈ చిత్రం ఓటిటి రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు.. మార్చి 15న మలయాళం సహా, తెలుగు, తమిళ భాషల్లో రానున్నట్టు కన్ఫర్మ్‌చేశారు.. క్రిస్టో జూనియర్ సంగీతం అందించారు.. వైనాట్ స్టూడియోస్, నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ ఎల్ఎల్‌పి సంయుక్తంగా నిర్మించాయి.



# 'కల్కి 2898 ఎడి' స్పెషల్ ట్రీట్!

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్‌వరల్డ్ మూవీ 'కల్కి 2898 ఎడి' ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం షైట్ ఇపుడు చివరి దశకు చేరుకుంది.. ఈనెలలోనే సినిమా ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయబోతున్నారు. తాజా అప్‌డేట్ ప్రకారం మహాశివరాత్రి కానుకగా ప్రమోషన్స్ స్టార్ట్ కానున్నాయని తెలిసింది.. కమల్ హాసన్, అమితాబ్‌బచ్చన్, దీపికాపదుకొనే, దిశా పటానీ తదితర స్టార్లు ఇందులో నటిస్తున్న ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు వైజయంతీమూవీస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.



# శర్వానంద్ మూవీ టైటిల్ 'మనమే'

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ తన 35వ చిత్రాన్ని టాలెంటెడ్ దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో చేస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో శర్వానంద్ పూర్తిగా కత్త లుక్‌లో అలరించనున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత..



కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఏడిద రాజా ఈచిత్రానికి అసోసియేట్ నిర్మాత.. ఈచిత్రానికి మనమే అనే ఆహ్లాదకరమైన టైటిల్‌ను లాక్ చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ ఆకుట్టుకుంది.. లండన్ నేపథ్యంలో ఈచిత్రం సాగుతుందని తెలిసింది.

# 'బుల్లెట్' ప్రీరిలీజ్ ఈవెంట్

శ్రీ బండి సదానంద్, మెమరీ మేకర్స్ సోమిశెట్టి హరికృష్ణ సమర్పణలో తుమ్మూరు కోట ఫిలిం సర్క్యూట్ బ్యానర్‌పై నిర్మించినచిత్రం బుల్లెట్... చౌడప్ప దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో హీరో రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్, మనీషా దేవ్, జీవ, విజయ రంగరాజు, సంధ్యశ్రీ, నర్సింగ్‌యాదవ్, జబర్దస్‌నత అప్పారావు ప్రధాన పాత్రలు పోషించారు. మార్చి 8న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వ



హించింది. ముఖ్యఅతిథులుగా మెగా ప్రొడ్యూసర్ ఏఎం రత్నం, దర్శకుడు వి.సముద్ర తదితరులు పాల్గొన్నారు. ఏఎం రత్నం మాట్లాడుతూ, ఈసినిమా టైటిల్‌కు తగ్గట్టే ఆరడుగుల బుల్లెట్‌ను ఇందులో హీరోగా సెలక్ట్ చేశారని, ప్రతిసినిమాకు ప్రీరిలీజ్ చాలా ఇంపార్టెంట్ అన్నారు. ఈసినిమా విజయం సాధించి అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. దర్శకుడు వి. సముద్ర మాట్లాడుతూ, ఈచిత్రం పెద్ద విజయంసాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచక్ర ఎండి హరినాథ్, హీరో రవివర్మ, చిత్ర దర్శకుడు చౌడప్ప, బండి సదానంద్, సహనిర్మాత గోపాల్ తదితరులు మాట్లాడారు.

# ధర్మానా...ఏమిటీ అధర్మం..?.

శ్రీకాకుళం, మార్చి 6 ప్రభాతవార్త ప్రతినిధి




బీసీల కోసం నిర్వహించిన జయహో బీసీ సభ గురించి మంత్రి ధర్మాన చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని టీడీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కూన రవికుమార్ విమర్శించారు. ఒక బీసీ అయి ఉండి ఇలా మాట్లాడడం అధర్మంగా ఉందని ఆయన మంత్రి ధర్మానను ఉద్దేశించి అన్నారు. జయహో బీసీ సభ గురించి బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ధర్మాన చేసిన వ్యాఖ్యలపై రవి కుమార్ తీవ్రంగా స్పందించారు. ఈమేరకు పార్టీ కార్యాలయంలో ఇదే రోజు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పైనా, వైసీపీ పాలన పైనా, మంత్రి ధర్మాన పైనా విమర్శలు, ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర జనాభాలో సగం బలగం, సగం బలంగా ఉన్న బీసీలను అణగదొక్కుతున్న జగన్ ప్రభుత్వాన్ని చావు దెబ్బ కొట్టే సమయం ఆసన్నమైందన్నారు. బీసీలంటే బ్యాక్ వార్డ్ క్లాస్ కాదూ..బ్యాక్ బోన్ అంటున్న జగన్ నిజానికి బీసీల బ్యాక్ బోన్ విరిచేస్తున్నారని ఆరోపించారు. ఒక బీసీ అయి ఉండి కూడా మంత్రి ధర్మాన కేవలం పదవి కోసం ఆత్మ వంచన చేసుకుని మాట్లాడడం ధర్మం కాదని వ్యాఖ్యానించారు. పూర్వాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ మజ్జి తులసీదాస్‌ని రాజ్యసభకు పంపించిందని చెబుతూ అంతకు ముందే తెలుగుదేశం పార్టీ కిమిడి కళా వెంకట్రావును రాజ్యసభకు నామినేట్ చేసిందని గుర్తు చేశారు. కళా వెంకట్రావు బీసీ కాదా...ఆయన్ని రాజ్యసభకి పంపించింది చంద్రబాబు కాదా, ఇవన్నీ వాస్తవం అని తెలిసి కూడా ఇలా మాట్లాడడం అధర్మం కాదా అని రవి కుమార్ మంత్రి ధర్మానను ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు వైసీపీ గురించి, జగన్ గురించి అదో రకంగా మాట్లాడిన మంత్రి ధర్మాన ఇప్పుడు తానే వైసీపీలో ఉన్నారు కాబట్టి జగన్ గురించి ఇంకో రకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీల అభ్యున్నతి కోసం కేటాయించిన 75 వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించడం వాస్తవం కాదా అని ప్రశ్నిస్తూ...వైసీపీ ప్రభుత్వం బీసీ విద్యార్థులను చదువుకి దూరం చేసిందని ఆరోపించారు. 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి బీసీలకు ఏం ఉద్ధరించారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు నిజంగా మేలంటూ జరిగితే పార్ధసారధి, గుమ్మనూరు జయరామ్ లాంటి నాయకులు వైసీపీ నుంచి ఎందుకు బయటకు వస్తారని, వాళ్ళు బీసీ నాయకులు కాదా అని రవికుమార్ ఈ సందర్భంగా మంత్రి ధర్మానను ప్రశ్నించారు. దమ్మూ, ధైర్యం ఉంటే తానడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా ధర్మానను సవాల్ చేశారు.

# జగనన్నకు తోడుగా దాసన్నకు మద్దతుగా మత్స్యకార యువత

నరసన్నపేట, మార్చి 6 ప్రభాతవార్త



పోలాకి మండలం మత్స్యకార గ్రామాలైన గుప్పిడిపేట, గుల్లవానిపేట పర్యటించినప్పుడు ఆయా గ్రామాల యువకులు క్రికెట్ ఆడేందుకు క్రీడామైదానం అభివృద్ధి చేయాల్సిందిగా కోరారు. స్వతహాగా క్రికెట్ ఆటపై మక్కువ ఉన్నయువ నాయకులుడాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య క్రికెట్ మైదానం అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అక్కడికక్కడే యువకులకు మాటిచ్చారు. గుప్పెడుపేటకు, అలాగే గుల్లవానిపేటకు క్రికెట్ గ్రౌండ్ బాగు చేయడానికి ముందుకు వచ్చి వీలైతే ఏదో ప్రభుత్వ నిధులతోనో, లేదంటే తన సొంత డబ్బులు పెట్టి అయినా సరే క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. యువ నాయకులు ఇచ్చిన హామీకి ఆ రెండు గ్రామాల మత్స్యకార యువత ఫిదా అయిపోయారు. తామంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అలాగే దాస్ అన్నకు అండగా నిలుస్తామని మత్స్యకార యువత మాట ఇచ్చారు. ఈ విధంగా యువ నాయకులు యువతను ఆకట్టుకుంటున్నారు. ఆయనతో పాటుగా ఎంపీపీ ముద్దాడ బైరాగినాయుడు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చింతాడ ఉమ, స్థానిక నాయకులు ఎర్రయ్య, పైడమ్మ, వారధి మోహనరావు, పైడి తాత, మత్స్యకార యూత్ సభ్యులు ఉన్నారు.

# నిరుపేదలకు ఉజ్వల గ్యాస్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ

కంచిలి, మార్చి 6 ప్రభాతవార్త



నిరుపేదలకు ఉజ్వల గ్యాస్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు అన్నారు. బుధవారం కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామంలో 13 మంది మహిళ లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు వంట వండేటప్పుడు ఉపకరించేందుకు అప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో సదుద్దేశ్యంతో మహిళలకు గ్యాస్ ఉచితంగా అందజేయాలనే ఉద్దేశ్యంతో ఈ గ్యాస్‌పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ గ్యాస్ వాడకం వలన మహిళలకు ఎంతో సౌకర్యం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అప్పలరాజు, సంజీవరావు, విద్యాసాగర్, సురేష్, శంకరరావు, భుజంగరావు పాల్గొన్నారు.

# అంధకారంలో కంచిలి పంచాయతీ

## దొంగల భయంతో భయపడుతున్న ప్రజలు... పట్టించుకోని అధికారులు

కంచిలి, మార్చి 6 ప్రభాతవార్త

కంచిలి పంచాయతీలో గత కొన్ని నెలలుగా వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ఇటీవల చుట్టుప్రక్కల ప్రాంతాల్లో దొంగల భయం జోరుగా పెరగడంతో ఒక పక్క భయపడుతుంటే మరోపక్క వీధిలైట్లు లేకపోవడం వల్ల అర్ధరాత్రి సమయంలో ఎవరు వస్తున్నారో ఏమిటో తెలియడం లేదు. వీధిలైట్లు ఏర్పాటు చేయమని సంబంధిత శాఖ అధికారులకు ఎన్నో సార్లు చెబుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు బహిరంగ ప్రకటన చేస్తున్నారు. ముఖ్యంగా కంచిలి రైల్వేస్టేషన్ వద్ద వీధిలైట్లు లేకపోవడంతో ప్రయాణీకులు, పాదచారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బల్యాపుట్టుగ కాలనీ, మెయిన్‌రోడ్డు, మఠం కంచిలి, రైల్వేస్టేషన్ వద్ద వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పంచాయతీలో నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంచిలి మెయిన్ రోడ్డుతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఆహారం

కంచిలి, మార్చి 6 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంతో మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని లభిస్తుందని మండల మహిళా సమాఖ్య ఏపీఎం పి.ఉమాదేవి చెప్పారు. బుధవారం రైతు సాధికార సంస్థ పేదరిక నిర్మూలన సంస్థ శ్రీనిధి సంస్థలు మధ్య ఒప్పందపత్రం చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం సంఘ సభ్యులు 60శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉంటారు కనుక 35% వ్యవసాయ కూలీలుగా పని చేస్తుంటారు. వీరందరి ద్వారా ప్రకృతి వ్యవసాయం సులభతరంగా అవుతుందని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమిని బాగు చేయడం మరియు వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించడం సులభతరంగా మారుతుందన్నారు. ఈ సమావేశంనకు వీఓ అధ్యక్షులు, మండల మహిళా సమైఖ్య అధ్యక్షులు మరియు ఆర్వోఎస్ సిబబంది టి.శివానందం, కామరాజు హాజరయ్యారు.

# మందరాడ ఉన్నత పాఠశాలలో స్కౌట్ యూనిట్ ప్రారంభం

సంతకవిటి, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలో మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్త స్కౌట్ యూనిట్‌ను స్కౌట్ మాస్టర్ గడే అప్పలనాయుడు ప్రారంభించారు. బాల బాలికలలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించి వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించబడింది ఈ స్కౌట్ యూనిట్. పిల్లల్లో సహనం, స్నేహశీలత, ఉత్సాహం, పట్టుదల పెంపొందించడానికి వివిధ రకాల సేవా కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈత వంతెన నిర్మాణం, రోడ్ల నిర్మాణం, వివిధ రకాల ప్రథమ చికిత్స విధానాలు నేర్పడం జరుగుతంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రకృతి వైపరీత్యాలలో పోలీసులకు సహాయంగా వీరు ఉపయోగపడతారు. అందుకే వీరిని బాల భటులు అంటారు. స్కౌట్ యొక్క నినాదం సదా సమాజసేవలో ఉంటాము. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉరిటి రవిశంకర్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొబ్బరి, జీడి బోర్డులను ఏర్పాటు చేయాలి : సీపీఐ డిమాండ్

కంచిలి, మార్చి 6 ప్రభాతవార్త




కంచిలి మండలం దాకారపల్లి గ్రామంలో నాయీబ్రాహ్మణ సేవ సంఘం కార్యాలయంలో కంచిలి, సోంపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాటాలడుతూ కొబ్బరి, జీడి పంట శ్రీకాకుళం జిల్లాలో విస్తారంగా రైతులు పండిస్తున్నారు. జీడికి 80 కేజీల బస్తాకు 16వేలు రూపాయలు మద్ధతు ధర ప్రకటించాలని, రైతుల చేతికి పంట వచ్చిన సమయంలో విదేశాల నుంచి జీడి దిగుమతిని ఆపాలని ఆర్‌బికె కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అలాగే కంచిలిలో కొబ్బరి ఆధారిత, పీచు పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం జీడి, కొబ్బరి బోర్డులను నెలకొల్పాలని, వంశధార సాగునీటిని ఇచ్చాపురంనకు తరలించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలను అమలు చేయాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ నిధులను కేటాయించి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జిల్లా మహిళ సమాఖ్య కార్యదర్శి పి.అరెలమ్మ, సిపిఐ నాయకులు లోకనాథం, గస్య దీనబందు, తదితరులు పాల్గొన్నారు.

# సరైన సాంకేతిక సాధనాలను ఎంచుకోవడానికి వెస్టన్ డిజిటల్ గైడ్

గార, మార్చి 6 ప్రభాతవార్త

ఇటీవల అధ్యయనాలు భారతదేశంలో కంటెంట్ సృష్టికర్తల సంఖ్యలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తున్నాయి. 2022లో 80 మిలియన్ల క్రియేటర్‌ల నుంచి 2023 నాటికి 100 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేసింది. అధిక కంటెంట్‌తో సామాజికంగా ముంచెత్తుతోంది. నేడు మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తనకంటూ ఒక సముచిత స్థానాన్ని కనుగొనడం చాలా సవాలుగా మారింది. కంటెంట్ సృష్టికర్తలు నిరంతరం ప్రత్యేకమైన మరియు తాజా కంటెంట్‌ని సృష్టించాలి మరియు ఫలితంగా వారు తమ సృజనాత్మక ప్రయాణాలను ప్రారంభించినప్పుడు తరచుగా భారీ మొత్తంలో డేటాను నిర్వహిస్తారు. సరైన సాకంఏతిక సాధనాల ఎంపిక వారి ప్రయత్నాలకు మద్ధతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుంది మరియు ఈ చిట్కాలు మరియు ఉపాయాలు పీసీ పనితీరును అప్‌గ్రేడ్ చేయడానికి తెలివైన మార్గాలను అందిస్తాయి.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ఆముదాలవలస, మార్చి 6 ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివితే పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చని జెడ్పీటీసీ బెండి గోవిందరావు, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశంనకు పాఠశాల హెచ్‌ఎం ఎం.పోలినాయుడు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆముదాలవలస ఎంపీపీ ప్రతినిధి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణతో మలిగినప్పుడే విద్యలో రాణిస్తారని, పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మొదటి, రెండవ స్థానం సాధించిన విద్యార్థులకు, ఈ ఏడాది 3వ తరగతి నుంచి పదో తరగతి వరకు వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి మొదటి రెండవ స్థానం సాధించిన విద్యార్థులకు పాఠశాల స్వర్ణోత్సవ కమిటీ పక్షాన నగదు బహుమతులను ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు స్వర్ణోత్సవ కమిటీ వారు ప్లాంకుతో సహా పరీక్ష కిట్టును అందజేయడం జరిగింది. గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించిన విద్యార్థులకు ఆమదాలవలస జెడ్పీటీసీ బెండి గోవిందరావు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మొదట పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్ ఆహ్వానం పలకగా పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పేడాడ కృష్ణారావు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వపు హెచ్‌ఎం ఎస్.కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ముద్దపు కుటుంబానికి మాజీ మంత్రి కృష్ణదాస్ పరామర్శ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు ముద్దపు కృష్ణారావు, రమణమూర్తిలను మాజీ ఉపముఖ్యమంత్రి జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల వారి మాతృమూర్తి ముద్దపు రాములమ్మ మరణించిన విషయం తెల్సిందే. ఈ మేరకు కృష్ణదాస్‌తో పాటు వైస్ ఎంపీపీ ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, నౌపడ సర్పంచ్ పిలక రవికుమార్‌రెడ్డి, మేఘవరం సర్పంచ్ పరపటి శ్రీనివాస్, దండుగోపాలపురం సర్పంచ్ మార్పు నాగభూషణం, పీస పాపారావు, లోళ్ల శ్రీనివాసరావు, పంగ రామయ్య తదితరులు పరామర్శించారు.

# మూలపేటలో ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

సంతబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం మూలపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నౌపడ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి మెజీషియన్ బృందంచే చక్కని రూపకంతో అందరిని ఆకట్టుకనేలా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్థిక విషయాలు, బీమా, రుణసదుపాయాలు, నగదు రహిత లావాదేవీలపై అవగాహన, ఆర్థిక మోసాలపై జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎస్.మధుసూదనరావు, పీల్డ్ ఆఫీసర్ డి.దశరథ, క్యాష్ ఆఫీసర్ డి.బాలరాజు, ప్రధానోపాధ్యాయులు షాహు రామారావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. అనంతరం నౌపడ గ్రామంలోని పాత పోలీస్‌స్టేషన్ వీధిలో డ్వాక్రా సంఘాలకు అవగాహన పరిచారు. బ్యాంకు సిబ్బందితో పాటు డ్వాక్రా ప్రతినిధులు కె.భాస్కర్‌రెడ్డి, మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు అమృత ఆహార పథకం పంపిణీ

ఆముదాలవలస, మార్చి 6 ప్రభాతవార్త



ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి మెట్టెక్కివలస అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద బుధవారం శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో అమృత ఆహారం పేరుతో స్వామి వారి అన్నప్రసాదం పంపిణీ చేపట్టారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీస్త్రీలకు, చికిత్స కోసం వచ్చే వారికి సుమారు 50 మందికి ఈ అమృత ఆహారం అందించినట్లు తెలిపారు. కొండవలస సమీరా, రాకేష్ పట్నాయక్ ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. సేవా సమితి సభ్యులను డాక్టర్ సాయికిరణ్ అభినందించారు.

# కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

కొత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త






ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కొత్తూరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఎ.అహమ్మద్ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అహమ్మద్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆసక్తి గల టీం సభ్యులు తక్షణమే ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలని కోరారు. టోర్నీ ప్రారంభం నేటి నుంచి ఉంటుందని తెలిపారు. టోర్నీలో గెలుపొందిన విన్నర్స్ రన్నర్స్‌కు బహుమతి ప్రధానం చేయనున్నట్లు ఎస్సై అహమ్మద్ తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



# రొమదలలో మంచినీటి కొళాయిలను ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మార్చి 6 ప్రభాతవార్త

పాతపట్నం మండలం రొమదల గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంచినీటి కొళాయిలను ప్రారంభించారు. జలజీవన్ మిషన్ పనుల్లో భాగంగా ఇంటింటా త్రాగునీటి కొళాయిలను ప్రారంభించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎంతో వేగవంతంగా పనులు పూర్తి చేయించిన కాంట్రాక్టర్ తేజేశ్వరరావుకు మరియు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎజిపి గేదెల సూర్యం, సర్పంచ్ మిర్యాబెల్లి అప్పలనాయుడు, ఎంపిటిసి నడిమింటి అర్జున్‌తో పాటు వైసీపీ నాయకులు దోల సంజీవరావు, డకర చిన్నారావు, సవిరిగాన శ్రీనివాసరావు, సవర ఆనంద్, గోకవలస రాము, మజ్జి వరదరాజు, టంకాల సుధాకర్, పడాల తిరుపతిరావు, సవ్వాన మురళీ, రాంభక్త రాము, ఆర్‌డబ్ల్యుఎస్‌డిఈ మధుసూదనరావు, జెఈ కళ్యాణ్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిషేదిత, పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

పాతపట్నం, మార్చి 6 ప్రభాతవార్త




పాతపట్నం మండలం పెద్దలోగిడి సచివాలయంలో పంచాయతీ సర్పంచ్ డి.చిన్నారావు అధ్యక్షతన పెద్ద లోగిడి పంచాయతీలో బాల్య వివాహాల నిషేదిత మరియు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటుకు బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మండల కోఆర్డినేటర్ జి.జగన్నాథం హాజరయ్యారు. జగన్నాథం మాట్లాడుతూ బాల్య వివాహాల వల్లకలిగే అనర్థాలను, నష్టాలను వివరించి చెప్పారు. బాల్య వివాహాల వల్ల బాలికల యొక్క హక్కులు కోల్పోతున్నారు. ఉన్నత చదువులకు దూరమవుతుంది. చిన్న వయస్సులో గర్భం దాల్చడం వల్ల శరీరం సహకరించక తల్లి బిడ్డకు ప్రమాదం జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. చిన్నవయస్సులోనే వృద్ధాప్యంలోకి చేరుతున్నారు. అందుకే మాతా శిశు మరణాలు సంభవిస్తున్నాయి. మన ఇంటి అమ్మాయికి పెండ్లి చేస్తామని తల్లిదండ్రులు అనుకుంటే అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహానికి అర్హులు అన్న విషయం బాలిక తల్లిదండ్రులు తప్పనిసరిగా తెలుసుకోవాలి. అ ందుకోసమే ప్రభుత్వం కొత్త జీఓను తెచ్చింది. ఈ చట్టం ప్రాప్తికి అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి తీరాలని ప్రభుత్వం నిర్దేశించింది. అందుకే బాల్య వివాహాలు అరికట్టాలంటే వివాహానికి ముందే అమ్మాయి వయస్సు సరిపోతుందా? లేదా? అన్నది తల్లిదండ్రులే ముందుగా తెలుసుకోవాలని మాట్లాడారు. సర్పంచ్ చైర్మన్‌గా, మహిళ పోలీస్ కన్వీనర్‌గా, సెక్రటరీ, విఆర్ఓ, పాఠశాల హెచ్‌ఎం, మహిళా సంఘ సభ్యురాలు, మహిళా వార్డు మెంబర్, ఆరోగ్య కార్యకర్త, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, యూత్ మహిళ సభ్యురాలు, అంగన్వాడీ కార్యకర్తలు సభ్యులుగా 11 మందితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటుకు నిర్ణయం చేయడం జరిగింది.

# అంట్లవరంలో ఆక్రమణకు గురైన స్మశాన వాటిక


## రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

సంతబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త





మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని అంట్లవరం గ్రామంలో స్మశానవాటికకు ఇద్దరు రైతులు ఆక్రమించుకున్నారు. కొంత కాలంగా ఆక్రమణకు గురైన ఈ స్మశాన వాటికలో వరి పండించుకుని దర్జాగా అనుభవిస్తుండగా తాజాగా ఆ స్థలంలో గ్రావెల్ వేసి కబ్జాదారుడు అమ్ముకోవడానికి స్కెచ్ వేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు గ్రామానికి చెందిన కొంతమంది రెవెన్యూ అధికారులకు బుధవారం ఈ ఆక్రమణలపై ఫిర్యాదు చేశారు. ఈ ఆక్రమణలకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అంట్లవరం రెవెన్యూ గ్రూపులో సర్వే నెంబరు 116/6లో 99సెంట్లు స్థలం స్మశానవాటికగా నమోదైంది. అయితే ఇదే గ్రామానికి చెందిన శిమ్మ మల్లేష్, మరో రైతు మల్లేష్‌లు ఈ స్థలంపై కన్నేశారు. గతంలో ఈ స్థలంను ఆక్రమించుకుని దర్జాగా వరి పంట పండించి అనుభవిస్తుండేవారు.




కాగా ఇటీవల ఈ ప్రాంతం భూముల ధరలకు రెక్కలు రావడంతో అమ్ముకోవడానికి మాస్టర్ ప్లాన్ వేశారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ సథ్లంలో రెండు రోజులుగా టిప్పర్లు సాయంతో గ్రావెల్ పోయించి చదును చేయించి పనికి పూనుకున్నారు. ఇదేమిటని గ్రామస్తులు అడిగితే కూరగాయలు మొక్కలు పెంచడానికి అని సమాధానం ఇస్తున్నారు. దీనిపై గ్రామస్తులు స్మశానవాటిక స్థలం ఆక్రమణలు తొలగించండని డెప్యూటీ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్‌ఐ, సర్వేయర్‌లను పంపించి పరిశీలన చేయించి స్మశాన వాటిక బౌండ్రి గుర్తించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇదిలా ఉండగా ఈ ఆక్రమణలను ఇదే రహదారి వెంబడి ఆర్‌హెచ్‌పురం వెళ్తున్న ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి పేడాడ తిలక్ స్వయంగా పరిశీలించి రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బీసీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నాం

## మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి

నరసన్నపేట/సారవకోట, మార్చి 6 ప్రభాతవార్త




మంగళగిరిలో జరిగిన జయహో బీసీ సభలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధి నేత పవన్‌కళ్యాణ్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను తాము స్వాగతిస్తున్నామని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నుంచి బీసీలకు అండగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, తమ అధినేత పేర్కొన్న విధంగా బీసీల డిఎన్‌ఏలోనే తెలుగుదేశం పార్టీ ఉందన్న మాట అక్షరసత్యం అని అందుకు తమ తమ పదవులు, తమలాంటి నాయక శ్రేణుల ఉన్నతే ప్రధాన తార్కాణమై నిలి ఉందన్నారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా బీసీ నేతలను ఎందరినో ప్రోత్సహించిన పార్టీ తమదని అన్నారు. బీసీ సబ్‌ప్లాన్ కోసం ఏటా నిధులు కేటాయింపు చేస్తామని చెప్పడం, లక్షన్నర కోట్ల రూపాయలతో నిధులను కేటాయించి వారి ఉన్నతికి శ్రీకారం దిద్దుతామని చెప్పడం హర్షనీయమని అన్నారు. బీసీలకు యాభై ఏళ్లకే నెలకు నాలుగు వేల రూపాయల పింఛను ఇస్తామని చెప్పడం, అలానే వారి కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకుని వస్తామని ప్రకటించడం చంద్రబాబు విజన్‌కు తార్కాణమని అన్నారు.

# వాలంటీర్ సంగీత సేవలు మరువలేనివి

సోంపేట, మార్చి 6 ప్రభాతవార్త



సిరిమామిడి పంచాయతీ పరిధిలో క్లస్టర్ 5 తోటవూరులో నివశిస్తున్న తోట జానకమ్మ అనారోగ్యం రీత్యా శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మమిళా వాలంటీర్ భర్తు సంగీత రిమ్స్ ఆసుపత్రికి సొంత ఖర్చులతో వెళ్లి జానకమ్మకి ప్రభుత్వ పెన్షన్ అందజేసింది. చికిత్స పొందుతున్న జానకమ్మ సంగీతకి ధన్యవాదములు తెలిపారు. సంగీత సేవలు మరువలేనివని సర్పంచ్ బైపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ సరోజిని కొనియాడారు. సంగీత చేస్తున్న సేవలు పట్ల తోటవూరు మహిళలు సంగీతకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవలను అందిస్తున్న సంగీతకి పలువురు కొనియాడారు.

సోంపేట 1:

## ముగ్గురు పేసర్లతో ధర్మశాల టెస్ట్‌కు
# టీమిండియా రెడీ!



**ధర్మశాల:** ఇంగ్లండ్ భారత్ జట్లమద్య జరగనున్న చివరి టెస్టుమ్యాచ్‌కోసం భారత జట్టు సిద్ధం అయింది. కర్ణాటక బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ టెస్టుజట్టు లోకి ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. తొలి టెస్టుతర్వాత కెఎల్‌రాహుల్ స్థానంలో రజత్‌పటిదార్‌ను జట్టులోకి తీసుకున్నారు. వరుసగా మూడు టెస్టుల్లో ఛాన్స్ వచ్చినా పాటిదార్ ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడిని తప్పించి పడిక్కల్‌ను జట్టులోకి తీసుకుంటారన్న ప్రచారం జరుగుతోంది. చివరిటెస్టులో పడిక్కల్ ఆడితే ఈసిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన ఐదో భారతక్రికెట్ అవుతాడు. ఇప్పటికే రజత్ పాటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్ ఆకాశ్‌దీప్ ఈ సిరీస్‌ద్వారా టీమిండియాలో అడుగుపెట్టారు. నాలుగో టెస్టులో బుమ్రాకు విశ్రాంతి కల్పించడంతో బెంగాల్‌పేసర్ ఙు చివరి టెస్టులో పక్కనపెట్టే అవకాశం ఉంద. ఇముగ్గురుపేసర్లతో ఆడాలనిచూస్తే మాత్రంక ఉల్దీప్ యాదవ్‌స్థానంలో బుమ్రా బరిలోకి వస్తాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న యశస్విజైస్వాల్ నాలుగు టెస్టుల్లో 93.57 సగటుతో 655 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్ చివరి టెస్టులోనూ ఓపెనర్లుగా బరిలోకి దిగడం ఖాయమే. హైదరాబాద్ టెస్టులో విఫలం అయినా విశాఖ టెస్టులో శతకంతో ఫామ్‌లోకి వచ్చిన శుభ్‌మన్‌గిల్ నాలుగో టెస్టు చివరివరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించాడు. ఈసిరీస్‌లో 48.85సగటుతో 342 పరుగులు చేసిన గిల్ చివరిటెస్టులోనూ మూడోస్థానంలో రావచ్చు. నాలుగోప్లేస్‌లో మాత్రం దేవ్‌దత్ పడిక్కల్ ఆడవచ్చని చెపుతున్నారు. రంజీట్రోఫీలో కర్ణాటక తరపున ఆరు ఇన్నింగ్స్‌లో 556 పరుగులుచేసాడు. ఐదో స్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ బరిలోకి దిగుతాడు. ప్రస్తుత సిరీస్‌లో 217 పరుగులుచేయడంతోపాటు 17 వికెట్లుతీసిన రవీంద్రజడేజా ఆరోప్లేస్‌లో వస్తాడు. 8వ ప్లేస్‌లో రవిచంద్రన్ అశ్విన్, 9వ స్థానంలో కుల్దీప్‌యాదవ్ లేదా ఆకాశ్‌దీప్ పదో స్థానంలో మహ్మద్‌షిరాజ్, పదకొడో ప్లేస్‌లో బుమ్రాలు బరిలోకి వస్తారు. పేస్‌కు అనుకూలించే ధర్మసాల పిచ్‌పై బుమ్రా, సిరాజ్‌ల బౌలింగ్ ఇపుడు కీలకం.



## జలపాతాల్లో ఇంగ్లిష్ క్రికెటర్ల జలకాలు!

**ధర్మశాల:** ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌కోసం భారత్‌లో ఉన్న ఇంగ్లండ్‌క్రికెట్ జట్టు చివరి టెస్టుమ్యాచ్‌కోసం ధర్మశాల చేరుకుంది. మ్యాచ్‌కుముందు లభించిన విరామ సమయాన్ని ఇంగ్లండ్‌క్రికెటర్లు వినియోగించుకుంటున్నారు. ప్రకృతి ఒడిలోసేద తీరుతూ విరామసమయం ఆస్వాదిస్తున్నారు. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ సహచర క్రికెటర్లతోకలిసి స్థానిక జలపాతంలో రీఫ్రెష్ అయ్యాడు. ఇక్కడి వాతావరణం వారికి బాగాకనెక్ట్ అయింది. హిమాచల్‌ప్రదేశ్ శీతల రాజధాని అయిన ధర్మశాల ఇంగ్లండ్ వాతావరణానికి చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతంప్రకృతి సౌందర్యానికి పెట్టిందిపేరు. ఇక్కడ జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు, భూతల స్వర్గాన్ని తలపిస్తాయి. అందుకే ఈప్రాంతానికి చేరినవెంటనే ఇంగ్లీష్‌క్రికెటర్లు జలపాతంలో జలకాలాడుతూ సేదతీరారు. ధర్మశాలపరిసరాల్లోని జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు భూతల స్వర్గాన్ని తలపిస్తుంటాయి. అందుకేనేమో ఇంగ్లీషు క్రికెటర్లకు ఈప్రాంతం బాగా నచ్చేసింది.

## అక్షయ్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన క్రికెట్ దిగ్గజం సచిన్!

**ముంబయి:** లోకల్ ట్యాలెంట్‌ను వెలికితీసే లక్ష్యంతో ఆవిర్భవించిన ఇండియన్‌స్ట్రీట్ ప్రీమియర్ టి10 లీగ్ తొలిరోజు క్రికెట్, సినీరంగ దిగ్గజాల సమక్షంలో ప్రారంభం అయింది. లాంఛనంగాప్రారంభించేందుకు అక్షయ్‌కుమార్ వేసిన బౌలింగ్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సిక్సర్ బాదేశాడు. తొలిరోజు టోర్నీకి సచిన్‌తోపాటు తమిళనటుడు సూర్య, అక్షయ్‌కుమార్, టాలీవుడ్ యువ నటుడు రామ్‌చరణ్‌లు పాల్గొన్నారు. టోర్నీ ప్రారంభానికి ముందు వీరందరితో ట్రిపుల్ ఆర్ సినిమాలోని నాటునాటు పాటకు స్టెప్పులు వేసారు. సచిన్ సారథ్యంలోని టీమ్ మాస్టర్స్ ఎలివెన్ జట్టు అక్షయ్‌కుమార్ నేతృత్వంలోని టీమ్ ఖిలాడీతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో సచిన్ అమిర్‌హుసేన్ అనే దివ్యాంగ క్రికెటర్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అక్షయ్‌కుమార్‌వేసిన తొలి ఓవర్‌లోనే సచిన్ భారీ సిక్సర్ బాదాడు.











Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.